దేవిదేవతలు

హనుమ

బాలానంద జై వీర హనుమాన్

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవింద్
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120004195

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

SaiReal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

బాలానంద

జై వీరహనుమాన్

రచన:

శ్రీ ధూళిపాళ రామమూర్తి

నవరత్న బుక్ సెంటర్

ఏలూరు రోడ్, * విజయవాడ - 520002

విషయసూచిక

1. తులసీదాస్-హనుమాన్ చాలీసా
2. తులసీదాసు విద్యాభ్యాసము
3. తులసీదాసు వివాహము
4. తులసీదాసు రాత్రి ప్రయాణము
5. తులసీదాసు భార్య మందలించుట
6. తులసీదాసు విరాగము-గంగాతీరవాసము
7. తులసీదాసు-బ్రహ్మరాక్షసుడు
8. బ్రహ్మరాక్షసుని చరిత్రము
9. నారదదర్శనము తారక మంత్ర యోగము
10. ఆంజనేయస్వామి-తారక మంత్రోపదేశము
11. తులసీదాసునకు శ్రీరామ దర్శనము
12. తులసీదాసు దంపతులు-రామచరిత మానస

13. తులసీదాసు గురుభక్తి

14. గురు గుణ స్తవము

15 తులసీదాసకృత హనుమాన్ గుణవర్ణనము

16. హనుమాన్ చాలీసా పారాయణ ఫలము

17. ప్రార్థనా శ్లోకములు

18. హనుమాన్ చాలీసా ప్రారంభము

19. మంగళ హారతి

శ్రీ మహా గణాధిపతియే నమః

జై వీర హనుమాన్

[శ్రీ తులసీదాసు - హనుమాన్ చాలీసా]

శ్రీహరి దయావిశేషముచే భారతదేశము కర్మభూమిగా పేరొందినది. ఇచట మహానుభావులు, విజ్ఞానవేత్తలు, భక్తులు, మహామునులు, త్యాగధనులు పెక్కుమంది జన్మించి వారి పవిత్ర పాదరజములతో యీ భారత భూమిని యింకను యెక్కువ వన్నెకు తీసికొని వచ్చినది. గంగా, యమునా, సరస్వతులు వాటి సంగమప్రదేశము నర్మదా, తపతీ, గోదావరి, కృష్ణ, కావేరి మొదలగు మహానదులిందు ప్రవహించుచున్నవి. ఇందుకు మహాధన్యులు భక్తాగ్రేసరులు పెక్కుమంది జీవితములన్నియు దైవపరముగా త్యాగములు చేయుచు, నారాయణుని దర్శనమందుచు నడచినవే! ఇందు మహావనములు, పర్వతములు, పుణ్యాశ్రమముల వికాసముగా తత్త్వబోధలకు, భక్తిపారవశ్యమునకు తోడుపడు చున్నవి. ఇందుత్తర భారతములో ప్రపంచ ఖ్యాతినందిన గంగానది ప్రవహించు చున్నది. ఈ గంగానది గంగోత్రి వద్ద పుట్టినది. హిమాలయ పర్వతారణ్యములలో పది పదిహేనుమైళ్ళ దూరము దట్టమగు నౌషధులతో నిండిన ప్రదేశములో ప్రవహించుచు గంగోత్రివద్ద బయటకు వచ్చినది.

అక్కడనుండి హిమాలయ పర్వతమునుండి నురకలమీద దాటులు దాటుచు క్రమముగా సమప్రదేశముగా చెప్పబడు "హరిద్వార"మను మహా క్షేత్రము నకువచ్చి యచటనుండి తన ప్రవాహము సమతలములో సొపుగా నడచునట్లు సాగుచున్నది. క్రమముగా ప్రయాగ క్షేత్రముదాటి కాశీక్షేత్రము మీదుగా కొన్ని మహాక్షేత్రములు పునీతము చేయుచు సముద్రంలో గలియుచున్నది. ఇట్లు సమతలమున ప్రవహించి. గంగానదీ తీరము పొడుగునా గ్రామములు, పట్టణంలు,

మహాక్షేత్రములు గలవు. పూర్వకాలంనుండి పుణ్యాత్ములకు వాసయోగ్యమగు బ్రాహ్మణాగ్రహారంబులుండెను.

అట్టి గ్రామములో వేదములు, శాస్త్రములు చదివి యతిథి యభ్యాగతుల నాదరించు వారలుగా బ్రాహ్మణుల కుటుంబములుండెను. అట్టి కుటుంబములున్న గ్రామంగా పేరొందిన యొకగ్రామం గంగ తీర ప్రాంతంలలో నుండినది. ఆ గ్రామంలో నొకబ్రాహ్మణ కుటుంబంవారు కాపురముండిరి. ఆ కుటుంబనకు యజమానిగా ధర్మవేత్తయగు పుణ్యాత్ముడు సంచరించుచుండెను. ఆయనకు పూర్వ పుణ్యవశమున పర్కాని కుమారుడు శుభలగ్నమందు జన్మించెను. ఆ కుమారుని చూచి కుటుంబంలోని వారందరూ పరమానందముందిరి. పుట్టిన తరువాత పురిటి శుద్ధిరోజున పురిటి స్నానం తల్లికి పిల్లవానికి చేయించిరి. తరువాత విద్యావంతులగు గ్రామవాసులగు బ్రాహ్మణులను పిలిపించి తన కుమారునకు జన్మోత్సవం గావించిరి. నామకరణం సమయంలో నా పిల్లవానికి "తులసి"యను నామముంచిరి. ఆ పిల్లవానిని తల్లిదండ్రులు ప్రేమగా గారాబంగా పెంచసాగిరి. ఆ బాలుడు తనయల్లు పరమశ్రోత్రియుల గృహముగుటచే మంచి యభ్యాసములు గల్గి బాలుని తీర్చిదిద్దుచుండెను తల్లి మహాభక్తురాలు. తన కుమారుడు పెరిగి పెద్ద వాడైన గొప్పవానిగా తయారు కావలయునను కోరికతో నుండెడిది. వానిచేత రామభజన చేయించుచు రామ! రామ! యనిపించుచు నాడించుచుండెడిది.

తీరిక వేళలందు కూర్చుండ నేర్చిన తరువాత భజనలు చేయించుచు పొంగుచు కాలము జరుపుచుండెడిది. తన కుమారుని ఎవరు ఏమిచేయుదురోయని వేయికళ్ళతో చూచుచుండెడిది. బాలుడైదేండ్లవాడైన తరువాత తండ్రి తులసి కక్షరభ్యాసము గావించెను. ఓనమాలు దిద్దించి శుభముహూర్తమునందు పాఠశాలకు పంపించెను. ఆ రోజులలో బడిపంతుళ్ళందరు విద్యావంతులే! వారు శ్రద్ధగా శిష్యులను తీర్చిదిద్దగల సామర్థ్యము గలవారు. తమవద్ద విద్య నేర్చినవారందరూ గొప్పవారై యుండి కీర్తి సంపాదించుకోవలయునను కోరికతోడనే వారు సొమ్ము ప్రధానం గాకుండా విద్యాదానం ప్రధానంగా గణించుకొనుచు విద్య నేర్పు చుండువారు.

అట్టి గురువువద్ద తులసి చదువునకు ప్రారంభించెను. పూవు పుట్టగనే సువాసన గన్పిస్తున్నట్లు పిల్లవాడు గురువు దిద్దించిన యక్షరములు చక్కగాదిద్ది వాటినినప్పగించెడివాడు అతడు క్రమముగా పుస్తకము పట్టెను. వానిచే బాల రామాయణము, శబ్దమంజరి, యితర ప్రార్థనా శ్లోకములు చదివించసాగెను.

తులసీదాసు విద్యాభ్యాసము

తులసి బుద్ధిబలముతో వాటినప్పగించువాడాయెను ఆ చురుకుతనము, బుద్ధిబలమును గురువు మెచ్చుకొని తనవద్ద కూర్చుండబెట్టుకుని శ్రద్ధగా పాఠములు చదివిస్తూ బోధిస్తుండెను. వాటిలోని యర్థములు గొప్పగా వివరించసాగెను. బాలుడవనయన వయస్సు వాడైన తరువాత తండ్రి తన కుమారుని కుపనయనము గావించెను. ఉపనయనానంతరము బాలునిచే త్రికాల సంధ్యావందనము గావింప జేస్తూ విఘ్నేశ్వరపూజ పుణ్యాహవాచనము చెప్పసాగెను తదుపరి పూజా మంత్రములు, అభిషేక మంత్రములు, హారతి, మంత్ర పుష్పములు వరుసగా తండ్రి నేర్పసాగెను! బడిలో తులసీదాసునకు గురువు శబ్దమంజరితోపాటు మహాకవి కాళిదాసు రఘువంశములో పాఠములు ప్రారంభించెను. పూర్వపుణ్య ఫలముచే కాళిదాసుగారి రచనలలోని రహస్యాలు, కవితా మాధుర్యము తాను రుచి చూస్తూ గురువువద్ద తనకు తట్టని వివరములు గ్రహించసాగెను.

కవితా ప్రయోజనాలు, రచనలలోని మాధుర్యం క్రమముగా విమర్శించి బుద్ధిబలం పెరుగగా శ్లోకములందలి భావములు తెలియ చదువుచుండెను. గురువు వద్ద ముందు శ్లోకము చదివి, పదములు విడదీయును. తరువాత సమన్వయముగా పదములమరించును. భావం, దానికర్థం చెప్పించుకొనుచు, శబ్దాలు విడదీసి యేవి యే లింగమో యే శబ్దమో యందులో నేవి విభక్తియో చెప్పును. సమాసములు చెప్పును. మొత్తమంతయు సన్వయించును, తనకు తెలిసినట్లు చందస్సులోనే వృత్తమో, యే గణముతో నా వృత్తమగునో దాని లక్షణము చెప్పి మరల పూర్తిగా శ్లోకమును చదువును, ఇట్లు చక్కగా విద్యను నేర్చుకొనసాగెను.

తన బుద్ధిబలంతో గురువు చెప్పిన శ్లోకములు పఠించుచు ముందురోజు పాఠములు గూడ చదివి సిద్ధపడుతుండును. తోటి విద్యార్థులు వాని చదువున కబ్బుర మందుచుండిరి. గురువు తులసిని చూచి మితిమీరి పొంగుతూ వారందరి కన్న పెద్ద గ్రంథముల విషయాలు చెప్పుకొని పోవుచుండ జాగ్రత్తగా వాటి నాకళిస్తుండెను.

ఇట్లు మహాకవుల గ్రంథములు, పంచ కావ్యములు నైషధము అలంకార శాస్త్రం తనంతట తాను తనతండ్రి వద్దనున్నవి తీరికసమయంలో చదువుకొను చుండువాడు. అందలి విశేషములు తనకు తెలిసినవి గ్రహిస్తూ తెలియనివి గుర్తు పెట్టుకుని సందేహములు తీర్చుకొంటూ యందలి విశేషములు గమనిస్తుండెను. ఇట్లు సంస్కృతంలోని గ్రంథములు చదువుతూ సంస్కృత భాష యందున్న గొప్పతనం రుచి తలచుకొని పరమానంద మందుతుండును. ఇట్లు మహానుభావుడైన తులసీదాసు ధారాళంగా దేశభాషలు మాట్లాడుతూ చదువుతుండెను తండ్రివద్ద మంత్రములు నేర్చుకొంటుండెను. అతడు నిత్యము స్నానముచేసి సంధ్యాదులు తీర్చుకొనిగాయత్రి మహామంత్రమును జపించును పిమ్మట యిష్టదేవతా స్తవములగు శ్లోకములు చదువుకొంటూ గురువుగారి వద్దకు మహాగ్రంథముగొని మధ్యాహ్నము విశ్రాంతి పొందిన యనంతరము పాఠం చదువును.

ఇట్లు కొన్నాళ్ళు జరిగిన తరువాత తులసీదాసునకు రామకథయన్న రాముడన్న భక్తి ప్రబలసాగెను. రామాయణము వాల్మీకి రచించెను. ఆయన రామకథలో నెంత గొప్పభక్తి చూపించెనో యదియంతయు చదువుకొని రుచి చూడదలచెను. మరునాటి నుండి రామాయణము కొద్దిగా మంచి పట్టులున్న భాగములు తనకు నచ్చినవి తీసి చదువుకొంటుండెను. పూజ్యమగు రామాయణం పారాయణ గ్రంథంగా నెరిగి దానిని శుచిగానొక్కొక్క శ్లోకమే స్తోత్రాదులైన తరువాత చదువుతూ వాల్మీకి మహామునికి జోహారులిస్తుండును. క్రమంగా షోడశ వర్షప్రాయుడైన తరువాత రామాయణము రచనను గ్రహించ మొదలిడెను. రామాయణం ఇరువది నాల్గువేల శ్లోకములు.

గాయత్రీ మంత్రం యిరువది నాల్గక్షరములుగలది. ఆ మహామంత్రంలోని బీజములు యిరువది నాల్గు శ్లోకములతో గాయత్రీ రామాయణం వ్రాసెను ఆ రామ కథను ముందు క్లుప్తంగా బాలరామాయణం రచించెను. ఆ పిదప గాయత్రీ రామాయణంలో యొక్కొక్క బీజాక్షరంతో మొదలుపెట్టి వేయి శ్లోకములు వ్రాసెను.

అట్లు ఇరువదినాల్గు బీజాక్షరములకు ఇరువదినాల్గువేల శ్లోకములతో రామాయణం మహాగ్రంథంగా వాల్మీకి రచించినాడు. దాని విషయం నేనాలోచించెదనని మంత్రాక్షరముల మహిమ గొప్ప గ్రంథంలోని యర్థం, యందులో కథలు సవివరముగా ప్రతిదినం కొంచెముకొంచెముగా చదువుచు పొంగిపోవుచుండెను. అందలి రాముడు నాయకుడు, సీత నాయకురాలు, సోదరులు, సుగ్రీవుడు మొదలగు స్నేహితులు ఆంజనేయులవంటి మాతలు యిటు వంటి వన్నియు ప్రత్యేకంగా చర్యసాగిస్తుండెను ఇంటివద్ద తన కుటుంబంవారు మహాభక్తులు, వేదవిద్యలు నేర్చిన వారు, ఆచారములు నడుపువారు యితరులు సొమ్ము కాశపడని వారుగా మసలు చుండుటచే మన తులసీదాసు కూడా మంచి కట్టుబాటునకు లొంగిన జీవితంను సాగిస్తుండెను. అట్లాతడు విద్యాబుద్ధులుగల్గి తిరుగుతూ మంచి పండితుడను పేరొందెను.

అతని విషయం క్రమముగా పల్లెలోనేగాక చుట్టుప్రక్కల యూళ్ళలోగూడ నాతని పేరు ప్రాకినది. తులసి యెంత గొప్పవాడైనాడు. నిన్న మొన్నటి దాకా యేదో సామాన్యముగా తిరుగువాడు, ఎవరితోడను మాట్లాడువాడుకాడు, ఇంతగొప్ప తెలివి యెట్లబ్బినదో చిత్రముగదా! యనుకొనుచు యూరిలోని వారు సమయము ననుసరించి "యేదీ బాబూ? కొంచెంసేపు గ్రంథంలో నీకు నచ్చినవి విన్పింపవా? విందుమ"ని కోరుచుండెడివారు. ఆ మహాభక్తుడు వారికి సంతోషం కల్గజేయదలచి రామాయణంలోని భాగములు తనకు తోచినది విన్పింపజేయుచుండువాడు. ఇట్లు తీరిక వేళల యూరివారికి రామకథ విన్పించ సాగెను. సాయం సమయమునకు ప్రతిదినమాతని యింటికి జనము ప్రోగుపడసాగిరి.

"మన తులసీ రామకథ చదువుతున్నాడు రండని" యొకరికొకరు చెప్పుకొనుచు జనులుచేరి మంచి కాలక్షేపము జరుగుతున్నదని సంతోషించు చుండిరి.

ఈ విషయము సమీపగ్రామముల వారు విని వారు కూడ ప్రతిదిన మా సమయము నకు గుంపులుగా రాసాగిరి. ఇట్లు ప్రజలవలన మంచి పేరొంది తులసీ గొప్పవాడ నియు, బుద్ధిమంతుడు, విద్యావంతుడనియు చెప్పుకొనసాగిరి.

తులసీదాసు వివాహము

ఆ ప్రాంతమంతయు మన కథానాయకుని కీర్తి ప్రాకినది అతనికి వివాహ వయసు వచ్చినది. తమ పుత్రుడొక యింటివాడైన చూచి సంతోషించ దలచిరి. తులసి తల్లిదండ్రులు పిల్లవాడు పెద్దవాడైన కొలది తల్లిదండ్రులు ముసలితనముతో నుండువారగుదురు గదా! అందుచేత తమ వంశం ప్రఖ్యాతిని గడించిన కుమారు నకు సంతానం గల్గిన సంతోషింతుమని యెప్పుడు వివాహము చేయుదుమా? యని యెదురు తెన్నులు చూడసాగిరి. పూర్వము రోజులలో సంబంధ బాంధవ్యములు చుట్టుప్రక్క గ్రామములలో తమకు సమీపంగా నుండునట్లు, రాకపోకలకు వీలగు నట్లు చూచుకొనుచుండిరి. పూర్వం వారికి పెండ్లి యనగ చాలు మంచికుటుంబము లోని కన్యక తమ యింటికివచ్చి యింటిపేరు నిలుపునది గావలయుననియు, పెద్దలకు సేవచేస్తూ, యింటికి వచ్చిన చుట్టములకు, యితరులకు ప్రేమగా యింత భోజనాదులు పెట్టుగుణం గలదియునై యుండిన చాలుననుకొనువారు.

కట్నంలు కానుకలు కోరేవారుగాదు, కుటుంబమర్యాదలు పాటించు బంక, పిల్లనిచ్చువారు" తమ పిల్లకు కడుపు నిండా తిండిపెట్టగలవారు పది మంది బలము గలవారు, యేకధాటిగా నియమములు పాటించి శ్రోత్రియులై యుండువారు, వేదాది విద్యలు నేర్చినవారు నున్నచాలు. సిరి, సంపదలు యెట్లున్నను పట్టించుకొనక వారింటిలో మనపిల్లలను పడవేయవలయునని యోచించువారుగా నుండిరి. అందుచే రాకపోకలకు వీలుగా మంచి కుటుంబం వారు వచ్చి తమ పిల్లనిత్తుమన్న చేసికొందుమని తులసి తల్లిదండ్రులాలోచించు చుండిరి.

ఆ రోజులలో "పిల్లనిత్తుమన్న చాలును" యెగిరి గంతువేసి సమ్మతించు టాచారము ఇంటికివచ్చి కన్యక నిత్తుమన్నవారిని కాదన్న కీడని భయంతోను, మర్యాద భంగమను వెనుకాటతో వంకలు పెట్టకుండా సమ్మతించువారు. అందుచే నుభయపక్షంవారికి వివాహములన్న సులభంగా శక్తిననుసరించి చేయుచుండువారు.

పూర్వపద్ధతిలోనే మన కథానాయకుని కుటుంబమువారుండుటచే వివాహము శాస్త్రీయంగా ఐదురోజులగ్నిహోత్రంలతో చేయవలయును ఆ విధంగా చేయించగలవారి కుమార్తెను తన కుమారునకు చేయ నిశ్చయించిరి ఇట్లు యోచించు సమయంలో సమీపగ్రామంలో నొక పూర్వాచారములు పాటించు కుటుంబం వేదవిదులగు వారితో నిండినదియు సంప్రదాయంనకు లోటురానిదియు, గౌరవ ప్రపత్తులతో సాగుచుండిన వారుత్తమ గుణసంపన్నులు గల వారునగు వారింట నొకకన్యకకు వివాహ వయస్సు వచ్చియున్నది. పూర్వం వివాహములు యెనిమిదేండ్లు వయస్సురాగానే వివాహములు చేయుచుండు పెద్దల పద్ధతిలో వారు కూడా తమ కుమార్తెకు యెనిమిదేండ్లు రాగానే పెండ్లి చేయదలచిరి, అందులకై వారు వరునికై వెదకసాగిరి చాలాచోట్లు పూర్వమువారు తిరిగి తిరిగి తమకు. నచ్చిన తరువాతగాని పెండ్లి కుమారుని యింటిలోని కడుగిడే వారుకారు.

ఇట్లు తిరుగుచు పొరుగూరి సంబంధం సమీపములోనున్నదియు బుద్ధిమంతుడగు వరుడు గలదియు. విద్యావంతుల కుటుంబమైనదియు నలుగురు గలదియునగు తులసీదాసు కుటుంబమువైపువారు దృష్టిమరలించిరి. ఒకనాడు శుభసమయం వార వర్జ్యములు పరిశీలించి కన్యాదాత తనవారితో తులసీదాసు యింటికి వచ్చిరి. ఇట్లు వచ్చినవారిని చూచి వారిపని తమకు తెలియకపోయినను కాళ్ళు కడుగుకొనుటకు నీళ్ళు యిచ్చిరి. దాహము కావలయునా? యని యడిగి దాహమిచ్చి యొకచోట నింటిలో నరుగుమీదచాపపై కూర్చుండజేసి సంతోషముగా ప్రక్కగా యజమాని నిలచెను. ఆయనను వారు కూర్చుండజేసిరి.

పిమ్మట వచ్చినవారిలో మంచి మాటకారి కన్యాదాతకు కావలసినవాడు చిరునవ్వుతో నిట్లు మొదలుపెట్టును. అయ్యా! మేము మీ యింటికి యిందరము వచ్చిన విషయము చెప్పుచున్నాను వినండి. ఈయన మా బావగారు వారివద్ద నొక కన్యక వివాహంనకు తగిన యీడులోనున్నది. మీ విషయం నేనుకూడా బావ గారితో చెప్పినాను.

మీ వద్ద బుద్ధిమంతుడగు వరుడున్నాడనియు, మనకు వారికి సంబంధం కుదురుననియు, సంప్రదాయము గలవారనియు చెప్పినాను, మీ కుర్రవాడు తులసి పేరు యిదివరకే చుట్టుప్రక్కల గ్రామాలలో ప్రాకినది. అందుచేత మీ కుటుంబము మర్యాదకు, వరుని గుణములకు, విద్యాబుద్ధులకు మేము సంతోషించి మా మేన కోడలను మీ యింటికోడలుగా చేయదలచి వచ్చినాం. మీరు దయయుంచి మా మనవిని సంతోషపూర్వకంగా నంగీకరించ గోరుచున్నామని మొదలిడెను. తులసిదాసు తల్లి తలుపుచాటునుండి యిదియంతయు పరమానందంగా వినుచుండెను. తనకు మంచి కుటుంబంలోని పిల్ల కోడలుగావచ్చి యిల్లు తీర్చిదిద్దు తుందని యురకలు వేయుచుండెను. మన కథానాయకుని తండ్రి యంతయు విని లోన సంతోషించి వచ్చినవారి విషయం పూర్వము తను వినియుండుటచే మనస్సులో సందేహమందక యుత్సాహముతో నిట్లనెను.

అయ్యా! మీరు నా యింటికి శుభంనకు వచ్చినప్పుడు నేను కాదందునా? ఇదివరకుకూడా మా పెద్దలు నిట్లనుకొనువారు కన్యాదానం సాల గ్రామదానం, సరస్వతీదానం యుభయులకు నుత్తమలోకములు గల్గించునదిగా నున్నవి. అందుచే నింటికి పిల్ల నిత్తుమని వచ్చిన వారిని కాదనగూడదు. నే నాటంకం పెట్టను తప్పకుండా సమ్మతింతును. ఈ రోజు మనకందరకు శుభదినంగా భావించెదను. ఇంట్లో యీ విషయం చెవినివేయుదుననీ లోనికిపోయి భార్యకు యీ విషయం వివరించెను. ఆమె కూడా సమ్మతించెను. వరునితో మాట్లాడవలసిన పని యాకాలంనో లేదు. పెద్దలు సమ్మతియే ప్రధానం వరుడంగీకరించును. పెద్దలకెదురు చెప్పడు.

తులసీదాసు విన్నాడు. తటస్థంగా నున్నాడు పెద్దలయందు మర్యాద పాటించినాడుగదా! ఇప్పుడు యజమాని మాకు సర్వసమ్మతం మీరు మంచిరోజు నిశ్చయించి మమ్మురమ్మన్న పిల్లను చూతుము నిశ్చయ తాంబూలం పుచ్చుకొని వివాహముహూర్తం నిశ్చయించుకొందమని చెప్పి, వారిని సగౌరవంగా సాగనంపెను.

కొలదిదినములకు కన్యాదాత యింటిపద్దనుండి శుభవార్తమానమందెను. వారు నిశ్చయించిన శుభసమయంగల రోజున తులసీదాసు తండ్రి తన ముఖ్య బంధువులకు కబురుచేసి వారితో తాను బయలుదేరి యాగ్రామం చేరిరి. కన్యాదాత, వారి బంధువులు వీరిరాకకై యెదురు చూచుచుండిరి. వారి రాకకు పరమానందమంది; యెదురుగాబోయి గొనివచ్చి పాదప్రక్షాళమునకు నీరిచ్చి యొకచోట గౌరవప్రదంగా కూర్చుండజేసిరి. తరువాత దాహతీర్థములు తీర్చుకొనిరి. కన్యకను యలంకరించి వారిముందు కూర్చుండబెట్టిరి. వారాకన్యకను శుభలక్షణములు గల చిన్నదానిని చూచివారిలో వారలు యిట్లనుకొనిరి పిల్లచక్కగానున్నది. ఈడు జోడు బాగున్నది. అమ్మాయికూడా చదువుకొనుచున్నది. ఇంటిపనులు చక్కగా చేయుచున్నది. బుద్ధిమంతురాలు మనం సంశయం వదిలి "తథాస్తు" యందామనుకొన్నారు.

వెంటనే యాడు పెండ్లివారితో తమ సమ్మతిని వెల్లడించిరి. వారు పరమానందమందారు. వెంటనే నిశ్చయ తాంబూలములు పుచ్చుకొన్నారు. మగ పెళ్ళివారి సంబంధీకులతో సహా కన్యాదాత యింటివద్ద చక్కగా నారగించినారు. కొంచెంసేపు విశ్రాంతిగొన్న తరువాత పెద్దలగువారిని పిలిపించి, యొక శుభ ముహూర్తం నిశ్చయపరచిరి. వారుభయులా ముహూర్తమునకు సమ్మతించగా లగ్నపత్రిక లందుకొనిరి. ఇరువైపులవారు పెండ్లి ప్రయత్నములలో నుండిరి. శుభముహూర్తమునకు సర్వసన్నాహములు సలుపుకొనుచు బంధువులతో యిల్లు నిండుగా పరమానందముగా శోభించసాగెను. పెండ్లికుమారునిగా తులసీదాసును

చేసిరి. క్రొత్త బట్టలుకట్టి పల్లకినెక్కించిరి. అందరూ బండ్లమీద ప్రయాణమై పెండ్లికి వెళ్ళిరి.

సుముహూర్తమునకు మంగళస్నానములు చేయించి, పీటలమీద కూర్చుండ బెట్టిరి. పురోహితులు వివాహమంత్రములు చదవగా పేరంటాండ్రు చూచి దంపతులను దీవించగా పసుపుబట్టలతో వారు వివాహమైన తరువాత పెద్దలకు నమస్కారములు గావించి దీవనలంది ఐదురోజులు యగ్నిహోత్రములతో వివాహము తంతు నడిచినది.

తరువాత మగపెళ్ళివారు పెండ్లికూతురితో, ఆమెవైపు చుట్టాలనువెంట బెట్టుకుని మనుగుడుపులు సాగించిరి. ఆడపెండ్లివారు మనుగుడుపుల తదనంతరం పెండ్లి కూతురును, వరుని, వరునికి కావలసిన ముఖ్య బంధువులను మనుగుడుపులకు గొనిపోయిరి. ఇట్లు చక్కగా తులసీదాసు వివాహము జరిగినది. భార్య యీడేరు వరకు పండుగలకు నత్తగారింటికి వెళ్ళుచూ, తన గ్రామములో నున్న భూమిని వ్యవసాయం చేసికొనుచు తన వారితో సంతోషంగా కాలము జరుపుకొనుచుండెను. రామాయణ పారాయణం వేదహితవి సదాచారము నడుపుచు విద్యావ్యాసంగం వ్యవసాయంతో కాలం సంతోషంగా జరుపుకొనుచుండెను. కొన్నాళ్ళకు తులసీదాసు భార్య యీడేరినది. పెద్దలు శుభముహూర్తం చూచి దంపతులను కలిపిరి. ఇట్లు వారు దాంపత్య సుఖమనుభవించుచు కాలము జరుపుచుండిరి.

భార్య విద్యావంతురాలైనది. పుట్టినింటివారు చదువును చక్కగా నేర్పిరి మంచి విజ్ఞానంతో, పతియందనురాగముతో, యింటిపనులు చక్కబెట్టుకొను నేర్పుతో పెద్దలయందు గౌరవము, సేవాభావంతో సంచరించుచుండుటతో నాతడు పరమానందముండెను. విడదీయరాని ప్రేమ బంధముతో వారు మసలుచుండిరి. ఇట్లు కొన్నాళ్లు సాగినది. ఒక పండుగ సమయం వచ్చినది. తులసీదాసు భార్య పుట్టినింటి వారు పండుగ సమయమునకు ముందుగావచ్చి గొనిపోవుచు వారతనిని పండుగ రోజులకు రమ్మని యహ్వానించిరి. అతడు సమ్మతించెను. ఇక్కడ వ్యవసాయపు

తొందరలు హెచ్చుచుండెను. తగినట్లు వ్యవసాయపు పనులు చేయకున్న పంట కాలం గదా! పొదగును.

అందుచే భార్యతో వెళ్ళలేదు. వ్యవసాయం చూచుకొనుచు పంటను రాశి చేయువరకు ప్రొద్దుపోయినను యచటనిలిచి కుప్పల నూర్పించుచుండెను. పండుగ రోజునకు యెల్లన ముందుగా నత్తవారింటికి వెళ్ళవలయునని యను కొన్నాడు కాని సాగలేదు. బుద్ధి భార్యపై మళ్ళినది.

తులసీదాసు రాత్రి ప్రయాణము

తాను భార్యను కలుసుకోదలచెను. రాత్రి ప్రొద్దుపోవువరకు పనికాలేదు గదా! తరువాత నింటికిపోయి భుజించినాడు. మరల పొలంలో పని యున్నదని యింట్లో చెప్పినవాడై పొలమునకుపోయి పని పురమాయించి యత్తవారింటికి ప్రయాణమయ్యెను. రాత్రి చీకటివేళ నొంటరివాడు యితర మాలోచించకుండా కాలిదారిని నడచిపోవుచుండెను. అట్లు కొలదిమైళ్ళ దూరంలోనున్న తన యత్త వారింటికి నడిరేయి కన్ను పొడుచుకొన్న కానరాని దారిలోపడి పోవుచుండెను. ఇట్లాతడు పోయిపోయి యత్తవారియూరు జేరుసరికి నడిరేయైనది. ఆ రోజులలో వీధులలోగాని గ్రామములయందుగాని సందెదీపముల వెలిగించి సాయంత్రమే పండుకొందురు. చిమ్మచీకటి నిర్మానుష్యమైన గ్రామంలో ప్రవేశించెను అందరు తలుపులు బిగించి నిద్రలోనుండెను.

తులసీదాసు తన యత్తవారింటికిపోయి వీధితలుపులు తట్టెను. తరువాత కేకలువేసెను ఎవరూ సమాధానం చెప్పలేదు, పలకలేదు. ఏమి చేయుదునాయని యోచింపసాగెను. వీధిలో యెంతసేపు నిలబడగలడు? చివరకు నటునిటు పరికించి చూచెను. ఆ ఇంటికిచుట్టు ప్రహరీగోడగలదు. గోడనంటి రకరకములగు వృక్షము లున్నవి. అవియన్నియు గుబురుగా నుండుటచే తన కానరాలుగ నుండుటకు గోడమీద నల్లగా త్రాడువలె వ్రేలాడుతుండెను. తనకు యింటిలోనికి పోవుటకు మార్గాంతరములేదు. ఇంక తాను యా వ్రేలాడుచుండు త్రాడువంటిదాని సాయం పొందదలంచెను.

వెంటనే యా త్రాడునుబోలిన దానిని పట్టుకుని ప్రహారీగోడ తెగ బ్రాక సాగెను. అతడు బలవంతంగా దాని యూతగా గోడను దాటులోపల పటపట యా పదార్థము తెగిపోయినది. చివరకాతడు దూకిపోయెను. ఇంటిలోని గది గుమ్మము ముందు నిలబడి తన భార్యను పిలిచెను.

నిద్రలోనుండి భార్య కొంతసేపటికిగాని పలుకలేదు. తరువాత భర్త కంఠము గ్రహించి తొందరగా తలుపులు తీసెను. తీసిన తరువాత తొందరగా చూచినది. శరీరశ్రమతో చెమటబట్టిన యొడలితో నున్న భర్తను చూచి తెల్లబోయి యిట్లన్నది. మీరు యింతగా నాయాసపడి యెట్లు వచ్చినారు? మా తలుపులన్నియు మూసివేయబడినవిగదా! ఎవరు వీధిగుమ్మం తలుపు తెరచినారు? ఇంతయర్థరాత్రి వేళవరకు ఎందులకాగినారు? త్వరితముగా యింతరాత్రి వరకుండకుండా రాలేక పోయినారా? ఇటువంటి కటిక చీకటి, నరసంచారములేని సమయం యే విషజంతు వైనా దారికడ్డుపడిన యెంత ప్రమాదం మీరింత సాహసం ఎందులకు చేసినారు? ఎంతప్రమాదం తప్పిపోయినది. నా పసుపు తాడు గట్టిసినాన బయటపడ్డారు. చాలుచాలునని యని వీధితలుపు యెవరు తెరచినారు? మీరెభాగున యింటిలోని కడుగిడినారని నిలదీసి యడిగినది.

ఆమె మాటలకాతడు తెల్లబోయినాడు. తన భార్యనుచూచి "నేను ప్రహారీ గోడను నీవు వేసిన త్రాడు పట్టుకొని దూకివచ్చినాను. నా భార్యయందలి ప్రేమ నన్ను యింతగా సాహసం చేయజేసినదన్నాడు. ఆ మాటలువిని నేనేమిటి? త్రాడు వేయుటయేమిటి? ఇంతవింత. నేనసలు త్రాడువేయలేదు. అదియేదియో చూచెదను" యని లోనికిపోయి పడపలాంతరును చేతబట్టుకొని దీపముతో తన భర్తను చూచెను. ఆతని బట్టలన్నియు రక్తమయములైనవి. ఇది చూచి చాలా గాబరాపడి పోయి "యీ రక్తమెక్కడిది! ఏ దెబ్బ తగిలింది? మీరు చెప్పుటలేదు" యని శరీర మంతయు తడిమిచూచెను. శరీరముమీద యేమీ దెబ్బలు అగుపించలేదు. మీరు దేని సాయముతో గోడదాటినారన్నది.

అది విని యిదివరలో చెప్పిన సమాధానం చెప్ప భర్తతో నా యిల్లాలు ప్రహారీగోడ దగ్గరకు చేతిలాంతరుతో వెలుగు చూస్తూ ముందుకుచూచినది. గోడ వార రెండు మొండెములుగల నల్లత్రాచుపాము శరీరము కన్పించినది. ఒక

ముక్కుగా గోడనంటియున్నది, అది తలభాగం. ఇది అంతయు తులసీదాసుభార్య చూచినది.

తులసీదాసును భార్య మందలించుట

తన భర్తవైపు తిరిగినది, ఈ రక్తము మహాసర్పమునకు సంబంధించినదిగా తెలియుచున్నది. ఈ రాత్రివేళ ప్రహరీగోడమీదనున్న నల్లత్రాచుపామును త్రాడుగా భావించినారా? నేను మీకై వేసినానని యూహించినారా? ఎంత ప్రమాదము దాటినది. ఈ పాటికి నేను వైదవ్యము భారం వహించు యోగము పరమేశ్వరుడు తప్పించినాడు ఇది నా భాగ్యం. ఆ రాత్రివేళ త్రాచుపామో? త్రాడో! యేదియోగూడ తెలియలేదా? అబ్బా! ఎంతటి యజ్ఞానం పొందినారు? మీరు విజ్ఞానులనియు, విద్యావంతులని యనుకొన్నాను, కాని యింతటి కామాంధకారములో నున్నారనుకోలేదు. ఎంతదారుణం? ఎంత సాహసం! చాల గొప్పపని చేసినారు. నాకు శరీరములో వణుకుపుట్టుతున్నది. ఈ మహా కృష్ణసర్పం ఎంత సౌమ్యమయినది. మీకు తన శరీరం నర్పించి నన్నుద్ధరించినది.

ఇది చాలు మావాండ్రు విన్నచో కన్నచో నన్నెంతగా నిందింతురు? ఎంత చులకనగా చూతురు? నీ పెనిమిటి చదువంతయు నిమిషములో తేలిపోయి నదనరా? నేను లోకువగానా? యింక మనము కిక్కురుమనకుండా లోనికి పోవుదము ఈ బట్టలు వదిలివేయుడు దొడ్డిలోనున్న భాండములో ముంచి రక్తపుమరకలు పోగొట్టెదను వాటినిగోడకార వేయుదును మరునాడు వారడిగినచో చీకటిలో బురదలో పడినారు. బట్టలు తడిపినానని మావాళ్ళతో చెప్పెదను యనిలోనికి చెయ్యిపుచ్చుకొని గొనిపోయి బట్టలు విప్పించి తనవద్దనున్న భర్తవస్త్రములు తనతోగొని వచ్చినవి కట్టబెట్టినది. అతడు వదిలిన బట్టలు భాండము లోని జలములో మసిమి యూరగట్టెను.

తరువాత తనభర్తను గదిలోనికిగొనిపోయి శయ్యపై కూర్చుండ బెట్టి మృదువుగా మధురముగా నాతని మనస్సునొవ్వకుండా యిట్లు ప్రేమతో మాట్లాడ సాగెను. ఏమండీ! త్రాచుపామును త్రాడుగా భ్రమించి మీరు ఎట్లుండగలరు?

సాహసము యెల్లవేళల పనికివచ్చునా? అర్థరాత్రివేళ ప్రయాణము లెవరు చేయుదురు?

జారులు, చోరులు ఈ నిశా సమయంలో తిరుగువారు గాని గృహస్థులు తిరుగుదురా? ఒకజాము ప్రొద్దుపోయిన తరువాత చీకటిలో ప్రయాణము ప్రమాదము గొనిరాదా? చాలు! చాలు, ఎప్పుడు యిటువంటి దారుణ ప్రయాణము చేయకుడు నాయందు మీకు మమకార మున్నచో సాయంత్రమునకు రాలేకపోయినారా? ఇది యెంత ప్రాణ భయము? మృత్యువులో కోరి కోరి చెలగాటము లాడుదురా? అబ్బా! మగవారైన మాత్రమునకు మరణ భీతి యుండదా? మరణము స్త్రీ పురుషులకు సమానమే! ఆడుది యబల యని భయస్థురాలని యనుకొనకుడు. అందరికి జీవితము మీద గల తీపి సమానము గదా? ఏమనుకొని యిట్లు వచ్చినారు? నా వారు విన్న నా బ్రతుకు నవ్వులపాలు గాదా? ప్రమాదము వచ్చిన నా బ్రతుకు గంగపాలు గాదా? మీ సాహసము నాకొంప తీయలేదనెను.

అది విన్నాడు తులసీదాసు తిరిగి యిట్లన్నాడు జల్లాలా! నేను యింత యర్థరాత్రియే భయములేకుండా యొకే నిదానముమీద యెట్లు రాగనిగినా నను కున్నావు. ఇది యంతయు నీవు నాకు భార్యగా నుండి నన్ను మనస్సు రంజిల్లునట్లు చూపిన యనురాగమే యింతకు కారణము నా భార్యను చూడకుండా యుండలేక పోయితిని. రాత్రి కాదు పగలుకాదు నీతో నుండిన జీవితమునకు విలువలేదు. నేను నిన్ను విడచి యుండలేకపోయితిని. నిన్ను చూడగా బుద్ధి మెరుపువలె మెదలినది దానితో పొలములోని పనులు పూర్తిగావించుకొని యింత నిశలోగాని ప్రయాణించ వీలుపడలేదు నీవు నన్ను మనసార ప్రేమతో చూచిన యనురాగ బంధము నా హృదయమునకు లంకె వేసినది.

ఆ లంకెలో పడపోయినాను. దానిని తప్పింపతరముకాలేదు. ఏ వనిత తన భర్త హృదయములో నిర్మలమగు స్థాన మాక్రమించుకొని యుండునో యామె ధన్యురాలు, పూజ్యురాలుగా చెప్పదగును నీకు నేనటువంటి పూజ్య

స్థానం నా హృదయంలో గల్పించి యుంచినాను. ఇదినా యాంతరంగిక విషయ మన్నాడు.

ఇట్లు భార్యాభర్తలు తమ తమ హృదయములలోని విషయములు వెల్ల డించుకొనుచు మాట్లాడసాగిరి.

తరువాత తులసీదాసు భార్య భర్తనుచూచి యిట్లుపదేశము చేయ నారంభించినది. "ఏమండీ! మీరు నన్ను మీ హృదయమున స్థానమిచ్చి గౌరవించు టచే నేను ధన్యురాలయినాను. మీ మనస్సు నాయందు లగ్నమగుటచే మనదాంపత్య జీవితము గౌరవనీయమైనదని చెప్పగలను? అయినా నేను యింకొక యడుగు ముందునకు వేయుచున్నాను. భార్య యెవరు! భర్త యెవరు? దానికి గురించి మనం చర్చించుట మన ధర్మం భార్య యొక శరీరధారి! భర్తయొక శరీరధారి! ఇద్దరు యెంతకాలం కలిసి యుందురు, జీర్ణించినది శరీరము, ఈ వయస్సు ఈ కామ సుఖము లెంతకాలం సాగును. శరీర బింతము గల్గినంతసేపు సాగును. వయస్సు జారుట కారంభించిన తరువాత మన యిద్దరి మమకారం శరీరకారణముల తోను, యింద్రియ బలం తగ్గిన కారణముతోను సన్నగిల్లిపోవదా?

మన కండ్లముందు యెందరు ముసలితనంతో బాధపడుచున్నారు, ఎందరు రోగములతో తీసికొని బాధపడుచున్నారు? ఎందరు మరణం చెందుచున్నారు? ఎవరు యిచట శాశ్వతంగా నున్నవారు తేరుగదా! అనగా మన మోహము, మన సంసారములు శరీర బలం ననుసరించిగాని మరొక గతిగా నడచుటలేదు. అటు వంటి శరీరములు మనం ధరించినాము? ఈ శరీరములతో నున్న కాలం మాత్రమే మన యనుబంధములు, యనురాగమును ఇందులోనుండి యీ జీవులు దాటిన యెవరికి వారే యమునాతీరేకదా! ఎక్కడినుండియో వచ్చినాము ఎక్కడికో ఈ శరీరములు వదలిపోవుదుము.

ఇది శాశ్వతము గాదు గడ! మనకు శాశ్వతమేమి? ఈ శరీరములతో చేసిన సత్కర్మలయొక్క ఫలితమే ఈ శరీరము ధరించినందులకు ఫలితము గదా! అందుచే మన మనోనైర్మల్యంగా నుండి ఈ మోహ విషయం శరీరకమయిన దానిని వదలివేయుట మంచిదిగాదా! ఎక్కువ మీకు నేను చెప్పదగినదాననా?

అయినను నేను నా హృదయం విప్పి మీతో చెప్పుచున్నాను. నేను భార్యా శరీరముతో నున్న జీవిని. నేను యీ శరీరంలో నున్నంతసేపు భార్యనే! ఈ శరీరంనుండి నేను యనబడు జీవి దాటిపోయినప్పుడు యీ శరీర మెవరు? యది కదలునా! మెదలునా? అట్టి కదలికలేని శరీరం నాశించి ప్రాణములపై యాశవదలి ఇంతపని చేయుదురా? యీ శరీరం రక్తమాంసాలతో నిండినది. మల, మూత్రాది దుర్గంధమునకు మూలమయినదని మీ రెరుగరా? అట్టి పరమ నీచమగు యీ శరీరంను మీరు కామ సుఖముం కపేక్షింపక యిహపర సుఖములందుట మన మిద్దరి కలసి కృషిచేసి సత్యమగు తేజమును చూచు మార్గం వెదుకుకొనుట మంచిది కాదా? ప్రపంచంలో శాశ్వతములుగాని యీ శరీర సుఖములు మితమగు కాలమును మాత్రమే యనుభవించి విడిపోదుము. అట్లు యనుకూలమగు పరిస్థితు లలో మనమిద్దరం యున్నత భావములతో యుత్తమ గతులందుటకు యత్నించుట మంచిదికాదా?

ఎంత కాలమున్నను యీ సంసారంనకు తుదిలేదు, సుఖంలేదు, స్థిరం గాదు, అందులకై మీరు నాయందున్న మమకారం యటుంచి యట్టి మమకారం మనలను సృజించి భగవానుడుగా రామచంద్రునిపై యుంచినచో సమస్తం సుఖవంతమై యిహలోకంలో కీర్తివంతమై పరమందు శాశ్వత స్థానమై తరింపు జేయగలదు రామనామం. మహా మహిమగలగిగదా? దానిని స్మరించిన పాపములు పటాపంచలగునుగదా! రామ కటాక్షమందిన వారు యెందరు మహామహులై దివ్య స్థానములు ప్రవేశించినారు. వారివలె మన దంపతుల కీర్తి స్థిరము కావలయును.

తులసీదాసు మహానుభావుడు. రామభక్తాగ్రేసరుడను కీర్తి మీరు సంపా దించుకొనుడు. మీ భార్యనయిన నాకు మీతో నుత్తమలోక వాసము గల్పించుడు నా యందుండు వెర్రి భ్రమలు తొలగించుకొనుడు. నేటి మన మిరువురము స్నేహితులమై యుండదగును."

తులసీదాసు విరాగము - గంగాతీర వాసము

మీరు మరియొక విధంగా భావించవలదు. ఇంతవరకు సంసార సుఖం లనుభవించినాము. యీనాటి యీ సందర్భముతో మనం చీకటుల నుండి వెలుగు త్రోవలోనికి పోయి ప్రయాణింతుముగాక! మన ప్రయాణంలో శ్రీ రామచంద్ర దర్శనం గల్గుటయు స్వామి ప్రసాదంతో దివ్యలోక నివాసమునకు యోగ్యమగు సత్కర్మ లీ జీవితములందు కాలముచేసి పరమ పదమందుదుముగాక! యెందుల కింత మీకు సంశయము? నేను మిమ్ములను వదలియుండను. మీతో నుండెదను. మన మిద్దర మా జీవితాంతం స్నేహితులమే! వట్టి స్నేహితులము కాము. ప్రాణము నకు ప్రాణమెత్తయిన జీవితములు సాగించవలయును. శ్రీరామప్రభుని దయ సంపాదించవలయును. ఇది మన జన్మ సాఫల్యమునకు పెద్దత్రోవగా నెరుగుడు లెండు. తెల్లవారిని తరువాత మీరు చేయవలసిన పనిని యిప్పుడే నిర్ణయించెదను వినుడు.

మీరు యింటి మొగము పట్టుట మానుడు. యీ శరీరమునకు తగిన సత్కర్మ కలాపములో మునిగితేలుడు. మీరు గంగా తీరమునకు పొండు. అచట నొక పర్ణశాల నిర్మించుకొనుడు. గంగా స్నానం గావిస్తూ శ్రీరాముని జపిస్తూ కూర్చుండుడు. రామ దర్శన మగుదాక మీరు యింటి మొగం పట్టనని శపథం చేయుడు. మీరు దీక్ష పూనినచో కార్యసాధనం చేయగలరు. రాముడు తప్పక దర్శనమీయగలడు. మనవాంఛ తీరును. అంతవరకు నా మాటగాని మన యిల్లు, సంసారముగాని తలపునకు రానీయకుడు నేను కూడ మీరు వచ్చువరకు రామునకై భరతుడు దీక్ష పూనినట్లు దీక్ష పూని కార్యము నడుపుదును.

ఇల్లు దిద్దుకొనుచు బ్రహ్మచర్య దీక్షలోనుండి శ్రీరాముని స్మరిస్తూనే నుందును. ఇంతి ప్రశంస మీ కక్కరలేదు. ఇప్పుడే నాయందు ప్రమాణం చేసి దీక్ష బూనుడు నన్ను మీరానంద పరచదలచినారు, పుజ్య స్థానం కల్పించి మీ హృదయం నుంచుకొన్నారు గాన దానిని స్థిరపరచి యీ రూపంలో నుంచుకొనుడని యుపదేశించెను.

ఆ యుపదేశంను తులసీదాసు వినెను. పరమానందమందెను. ఇల్లాలి మాటకు తిరుగులేదని నిశ్చయించుకొనెను. భార్యతో సమాధానంగా నిట్లు చెప్పెను.

ఇల్లాలా! మన జన్మలు తరించగల యుపదేశం చేసిన నీ మాటలు విశ్వ సించెదను. నేను చదువుకొన్న చదువునకు ప్రయోజనం సాధించెదను. నిన్ను నాలో గురువుగా భావించెదను. స్నేహ ధర్మం పాటించమన్నావు గాన పూజ్య ధర్మంగా నిన్ను హృదయమున నిల్పి శ్రీరామ కటాక్షంనకు ప్రయత్నం గావించెను. రామ దర్శనం కాకుండా నేను నీ యానతి ప్రకారం యిల్లుకాని, సంసారంకాని, భార్య విషయమని కాని చింతించను. నేను రేపే బయలుదేరి పావన గంగా తీరమున నాశ్రమం నిర్మించుకొని యందు శ్రీరాముని యందుంచిన మనస్సులో యితరము పాటించకుండా తదేక ధ్యానంతో నుండి నీ ప్రమాణంగా దీక్షబూని శ్రీరాముని దర్శింతును.

నేను మాట తిరగనని ప్రమాణం చేసినాడు. యా రాత్రి వారట్లు నియమం నిద్దరు పాటించి పరమాహ్లాదంగా కాలం జరిపిరి. తెల్లవారిన తరువాత యింటినుండి తిన్నగా తులసీదాసు భార్య సంతోషంతో నెదురురాగా బయలుదేరి గంగాతీరమునకు ప్రయాణమయ్యెను. పరమ ప్రీతిగా హృదయమునకు కెరటు ములు కొట్టునట్లు సంతోషం పుల్లింతలు కొట్టుచుండెను. ఎందులకో యెరుగని హృదయానందంతో గంగాతీరమునకు తులసీదాసు వచ్చి యచట పరిశుభ్రమగు

ప్రశాంత స్థలం చూచుకొన్నాడు. దానిని పరిశుభ్ర పరచినాడు తనతో తెచ్చు కొన్న కమండలముతో గంగాజలం గొని తెచ్చినాడు.

ఆ ప్రదేశమంతయు శుభ్రపరచుకొన్నాడు. పిమ్మట సమీపారణ్యం నుండి కొన్ని కర్రలు తెచ్చుకొని పాతి యా పైన చిన్న కర్ర లడ్డంగా తీగలతో బిగించి యొక శాల నిర్మించుకొన్నాడు. అంతవరకు యెండ తగుల కుండా పైన బట్టవైచి యుంచినాడు. మెల్లగా నా యడవిలో పడిపోయిన యాకులను పెద్ద వాటిని పైన పరచినాడు.

ఇట్లు క్రమంగా నాశ్రమం నిర్మించుకొని యందుండ సాగెను. ఆ యాశ్రమంలో పూవుల మొక్కలు, తులసి మొక్కలు పూజా ద్రవ్యములుగా నుంచుకొనుటకు వేసి పెంచసాగెను. అతడు నిత్యము గంగాస్నానం గావించు కొని స్నాన సంధ్యాదులు తీర్చుకొని రామనామము జపింపసాగెను. రానురాను రామనామ జపము వృద్ధిచేయుచు తరువాత తీర్థ జలం తన యాశ్రమంనకు నంటి యున్న యొక పెద్ద రావిచెట్టు మొదలున పోయుచుండెను. అతడు ప్రతిదినము యిట్లు తీర్థ జలం పోయుచు కొన్ని సంవత్సరములట్లు సాగించుచుండెను. నానాటికి తులసీదాసు హృదయపక్వం గాజొచ్చెను. ఇట్లు యోగ నిష్ఠలో నాతడు సంవత్సరములకొలది యుండి తపోశక్తి పెంచసాగెను. లక్ష్యం చక్కగా కుదిరినది. తదేక ధ్యానంతో రామనామం జపించు చుండెను.

ఇంతవర కాయనకుపదేశించిన వారు లేరు. గురువుగా నెవరు నిలబడ లేదు. రామనామం జపిస్తూండుట తప్ప మంత్రజపం అంగన్యాసాదులతో చేయుట యెరుగడు. పరమ భక్తితో నిర్మల హృదయంతో నాతడుండెను భార్యా విషయ మిట్లాలోచించెను. నేనెంత సుకృతం గత జన్మములో చేసినాను నాకుఇటు వంటి భార్య దొరికినది. భార్య యనగా భోగమునకు తగిన వస్తువుగా లోక సామాన్యము భావింతురు. భార్య యన్న నేమో నాకు నేటికి తెలియ వచ్చినది. నా హృదయ పీఠంలో గురుస్థాన మాక్రమించి నన్ను యిటువంటి మహా బలంగలదైన తేజమును దర్శింప జేసినది. నా కుటుంబ భారం తాను మోయుచున్నది నన్ను స్వేచ్ఛగా రామసేవలో [illegible]

ఇటువంటివారు యుండికి దీపములు. ఇప్పుడిప్పుడు నా భార్యయొక్క యుపదేశంలోని బలం రామనామం జపించుటలో పెనవేసికొని పోయినది. నా జన్మకు సఫలిత యీ దివ్యోపదేశంగదా! యని భార్యను తలచుకొని చేసిన మహోప కారమును స్మరిస్తూ కాలం జరుపుకొనుచుండెను.

తులసీదాసు బ్రహ్మరాక్షసుడు

ఆశ్రమం నిర్మించుకొని నిత్యం గంగా స్నానం చేయుచు ప్రతినిమేషం రామనామం జపిస్తూ జపానంతరం తీర్థజలం శేషించినది యశ్వత్థ వృక్షం మూలంలో పోస్తూండగా "రామనామ" జప తీర్థంలోని మహిమ యెక్కువగా తెలియుటాతని కంటబడకలేదు కాని దాని మహిమ మా యశ్వత్థవృక్ష మూలం నుండి పెద్ద కొమ్మలకు పలపలకు నాపలకు పట్టినది. దాని బలం వృక్షమునకు పట్టినది. అది పట్టుటయెట్లో తెలియకపోయినను దాని మహిమ విచిత్రముగా బయటపడినది. ఆ వృక్షముమీద చిరకాలంనుండి యనగా కొన్ని పందల సంవత్సరముల కాలంగా నొక బ్రహ్మరాక్షసుడు దానిమీద నివాసంగా నుండసాగెను. ఇంత కాలంనుండి యది తులసీదాసు చేయు రామతీర్థ జలం ప్రభావంతో పూర్వజన్మ జ్ఞానం కలిగినది. ఆ శరీరం వదలుకాలం వచ్చినది. అట్లుండగా యొకనాడు ఇట్లు జరిగినది.

ఆనాడు మధ్యాహ్న సమయంలో తులసీదాసు జపం పూర్తిగావించి శేష మున్న తీర్థ మా రావిచెట్టు మొదటపోసెను. ఇట్లు పోసినవెంటనే యా రావిచెట్టు నుండి వింత రూపంతో బ్రహ్మరాక్షసుడు క్రిందకు దూకివచ్చి తులసీదాసు కాళ్ళు పట్టుకొని సాష్టాంగముపడ యుట్లనెను. "మహాత్మా! నా పూర్వజన్మ ఫలితం మీ రూపంగా నాకు దర్శనమిచ్చినది. నేను ధన్యుడనైనాను. నా పాపిష్టి జన్మ ఈ రోజుతో తీరిపోయినది. నేను దివ్యమగు జన్మలోనికి పోవుచున్నాను. నాకై విమా నం వచ్చును. నే నందుండి దివ్యలోక వాసమునకు నీ ధర్మమున పొందగల్గు చున్నా"నని మ్రొక్కిన యాతని చూచి తులసీదాసు తెల్లబోయి యిట్లనెను.

"ఇదేమి వింత? నీ వెవ్వడవు? ఈ చెట్టుపై యెన్నాళ్ళనుండి యున్నావు. నీ వెందులకిట్లున్నావు? నీ చరిత్ర యేమి? నాకు సవి విరంగా చెప్పుము. నావల్ల నీకే యుపకారం జరిగినది? వినగా వినగా నీ చరిత్రము వింతగా తోచుచున్నది. వినిపింపు" మనగా నాతడిట్లు ప్రారంభించెను.

బ్రహ్మరాక్షసుని చరిత్రము

"అయ్యా! నేను నా చరిత్రము విన్పింతును వినుము. నేను ద్రవిడ దేశంలో జన్మించిన వాడను. నా తలిదండ్రులు మంచి ప్రఖ్యాతిగలవారు. నా తండ్రులు నాల్గు తరములనుండి వేదం నేర్చి పెక్కుమంది శిష్యులకు పాఠములు చెప్పి వారి నందరను వేద పండితులుగా చేయుచుండిరి. మేము శిష్టాచారంతో కుటుంబం నడుపుకొనువారము, మాకు దురాన్నము దుర్దానంలు లేవు. ప్రతి దినం నగ్నికార్యంలు తీర్చుచు సర్వకాలములందు యిష్టులు చేయుచు పెద్దలు సంపాదించి పెట్టిన మాన్యములమీద వచ్చు నాదాయంతో నతిథి యభ్యాగతుల నాదరిస్తూ యన్నదానం చేయుచు గొప్ప కీర్తి గాంచినది మా కుటుంబం. మేము యిట్లుండగా నేను పుట్టిన తరువాత నాకు నుపనయన వయస్సు రాగా నుపనయనం నా తలిదండ్రులు గావించిరి. ఉపనయనా నంతర నన్ను వేద పాఠమున కొరక గురువువద్ద ప్రవేశపెట్టిరి. నేను నా గురునివద్ద భక్తి వినయంతో వేదం పల్లెవేయసాగితిని. ఇట్లు చాలకాలం వేదవిద్య నభ్యసిస్తూండు కాలములో నాకు నొక సహాధ్యాయుడు కలిసెను. అతడు నాతో కొంతకాలం చక్కగా నడిచెను. మే మిద్దరం కొన్నాళ్ళు వేదంను వల్లెవేసిన తరువాత బుద్ధిమారినది.

దేశాటనం చేయవలయు ననియు కాశీక్షేత్రం దర్శింపవలయునని వాంఛ బయలుదేరి యిద్దరం గురువుగారివద్ద శలవుపొంది ప్రయాణమైనాము. వేదం చదివిన వారముగాన మా విద్యను ప్రదర్శిస్తూ సాదత గౌరవం లందుచు కాలక్షేపం చేసినాము. అట్లు మహారాష్ట్రం, ఘూర్జరదేశం సంచారంగావించి కొంత ధనం సంపాదించుకొన్నాం. ఎవరి ధనం వారు దాచుకొని తిరుగుచు కాశీక్షేత్రం ప్రవేశించినాము.

గంగాస్నానం చేసి విశ్వేశ్వర, వినాయక, అన్నపూర్ణాది దేవతలను, దర్శించి యొక తీర్థ పుత్రునియింట బసచేసినాం ఆయనతో నుండి తీర్థవాసులకు సాయపడుచు వారివలన ధనం కోరకుండా వారీయగా పుచ్చుకొనుచు యచట స్థిరముగా నున్నాము.

మే మట్లుండగా యా తీర్థవాసుని పుత్రిక యొకతె యున్నది. ఆమె మాతో చనువరితంగా నుండసాగెను. కొన్నాళ్ళకు నా స్నేహితుడు యా కుమారితో సంబంధ మేర్పరచుకొనెను. వారిద్దరు రహస్య విధంగా సంచరించు చుండగా నేను దానిని సహించలేకపోయినాను. ఈ విషయంను నా స్నేహితుని పిలిచి "నీవు గురునితో తుల్యమగు వారింట గురుద్రోహ కార్యం చేయరాదు. నీ ప్రవర్తన నచ్చలేదు. పరకాంతను యందులో గురుతుల్యుడగు మహాసీయుడు మనకాశ్రయమిచ్చిన యా పుణ్యాత్ముని యింట నుండి గురుద్రోహం చేయుట తగినపని. నీవు జాగ్రత్తగా మసలుకొమ్మ"ని నేను యనేక విధాల నిందించితిని. దానితో వానికి నాయందు కోపము పెరిగినది. నన్ను చంపివేయుటకు తన బాధ నివారించుకొనుటకు మనస్సులో సంకల్పించుకొన్నాడు కాబోలు నేనే మెరుగను దీర్ఘ కోపం చాల ప్రమాదంగదా!

అట్లు వాని మనస్సులో మెదలుచుండు దుర్బుద్ధి నేను గమనించలేదు మే మిద్దరం తిరుగుచున్న కాలంతో నన్ను మట్టుపెట్ట దలపు వారిద్దరిలోను ప్రవేశించినది కాబోలు, ఒక పర్వసమయం సాయంత్రంవేళ స్నానాదులు చేయదగిన గ్రహణకాలం. చీకటితో ధనార్జనమునకు తిరుగుచు గంగలో నిలబడి మంత్రములు చదువుచుండగా నన్ను యితరులెవరు గమనించని రీతిలో గంగ లోనికి నెట్టివేసెను. బలవన్మరణం గంగలో జరిగినను నాకుండిన వయస్సు కాలం. శరీరం జరుగని హేతువుచే బలవన్మరణ ప్రారబ్ధముతో నేను చనిపోయి ఈ బ్రహ్మరాక్షసుని రూపమంది వేదము చదువుచు తిరుగసాగితిని. నేను వచ్చు వారిని పోవువారిని బెదిరిస్తూండు కాలమున నొక మహామునిని బెదరించితిని.

ఆయన నా విషయం గ్రహించి గతజన్మ విషయము గుర్తించి జాలిపడి

యిట్లనెను: నీవు గంగా తీరాన పవిత్రమగు నశ్వత్థ వృక్షంపై నిల్చి యుండుము. కొన్నాళ్ళ కొక మహనీయునివలన ఈ శరీరము వదలి దివ్య శరీర మందెదవు యని యాజ్ఞాపించి పోయెను. నీ వాయన కుపకారంగా సహాయపడుము. వేద పఠనంతో దివ్యజ్ఞానం గలిగియుండుమని ననూరార్చెను.

నాటినుండి నేను యీ పిప్పల వృక్షంపై వేదం చదువుకొనుచు మౌనంగా నిందే యున్నాను. నేను శరీరం వదలగల కాలం నీ ధర్మమున వచ్చి నది. నేను ఇంక యీ పాడు శరీరం వదలెదను. నాకు దివ్యశరీరం పొందగల సమయామాసన్నమైనది. నా దోషములు వేదపారాయణంతోను, నీవు రామనామ జపతీర్ధ శేషం నా నిలయమగు యీ మహావృక్ష మూలమున పోయుటచే నేను పునీతుడనుగా నైనాను, నాకు నీవలన మహోపకారమైనది. ఈ శరీరం వదలుటకు దివ్య దేహము దాల్చుటకు నీ పుణ్యమే మూల కారణమైనది. నేను నీవు చేసిన యుపకారము మరువజాలను. నీ వలన యీపాడు శరీరం బాధ, శాంతి పొందినది. అంతవరకు మంటలు వికృతరూపం నన్నావహించి యున్నవి. ఒక మహానుభావుని దయవలన దివ్యదృష్టితో మీ రాకయు, మీ వలన నేను యీ శరీరం వదలుటయు, దివ్య దృష్టితో ముందు రాగల శరీరంను గ్రహించగల్గితిని.

ఇప్పుడు యిన్నాళ్ళ నుండి నీవు చేయు రామనామ జపం సఫలత గాంచి నది. కాని గురుని యుపదేశంతో తారక మంత్రం గ్రహించిన గాని శుద్ధి యేర్పడదు. నాకు యిటువంటి మహోపకారము గావించిన నీకు సమర్ధుడగు గురువును చూపించెను, ఆయన నారద మహాముని, ఆ మహాముని నారయణు నకు ప్రియ భక్తుడు, ఆయన ఎరుగనిది లేదు. నీకు మహోపకారమా మహాను భావుడు చేయుననగా విని "ఓ పుణ్యాత్మా! నాకు నారద మహాముని దర్శన భాగ్యం కల్గింతువా? నేను మానవుడను, ఆయన దేవముని, ఇది యెట్లుసాగును? సందర్భం కుదరలేదన్నాడు." అదివిని యా బ్రహ్మరాక్షసరూపు డిట్లన్నాడు.

నారద మునీంద్రుడు త్రిలోక సంచారి. ఏ లోకంలో తిరిగిన యాలోక వాసుని రూపము ధరించును. వీణాగానము గావించును, ఎక్కడకో వెళ్ళవలసిన పనిలేదు ఈ దారిని బ్రాహ్మణ రూపముతో రేపు పోవును, ఆయన వెంటబడుము నీకు శుభమగునని చెప్పెను. తన శరీరమతడు చూస్తూండగా వదలి దివ్య దేహంతో విమానమెక్కి పోయెను.

నారద దర్శనము-తారక మంత్రియోగము

ఇట్లు చెప్పిన యా బ్రాహ్మణజీవి దివ్య శరీరంతో పోయిన తరువాత తులసీదాసు యిట్లాలోచించెను. నా జన్మకు ఫలితంగా యీ సంఘటన సమకూరి నది. నా భార్య రూపంతో కేవలం రామప్రభువు తన యనుగ్రహం నాయందు నిల్పి యిట్లు గంగాతీర వాసం రామనామ జపం. నా జపసిద్ధికి తగినట్లు నారద మహామునీంద్ర దర్శనం, యిన్ని యెట్లు సమకూర్చినాడో! యెంతటి యాశ్చర్య విషయము. నాకు మహోత్తరమగు సాయం చేయుటకు యీ పిప్పలివృక్ష ప్రాంతమునందు పర్ణశాలయు, నాశ్రమము కట్టుకొను యోగం వచ్చినది కాబోలు, ముందేమి జరుగునో శ్రీరామ ప్రభుని దయగా భావించ తగునని యా రాత్రి తనకు రేపు జరుగు సన్నివేశమును గురించి తదేక ధ్యానంగా నుండెను. తెల్లవారు జాముననే లేచి నిత్యకృత్యంలు తీర్చుకొని గంగా స్నానమాచరించి శుచిర్భూతుడై యుండెను.

ఇట్లాతడు దారి కనిపెట్టుకొని యెవరు తిరుగజాలని యరణ్య మార్గంను బట్టి వచ్చుచున్న యొక వ్యక్తిని, వీణ భుజంపై పెట్టుకొని వెళ్ళుచు విసురుగా నడుగులు వేయు యొక బ్రాహ్మణుని తిలకించెను. అట్లు చూచి యాతడు విసురుగా తన ప్రక్కనుండి పోవటంగమనించి యాయన వెంటనంటి మహావేగంతో తాను కూడా పోవుచుండెను కొంత దూరం పోయిన తరువాత వెనుదిరిగి చూచి తనను వెంబడించు తులసీదాసును చూచి కసరి "నీ వెవడవు? ఎందుకు నన్ను

వెంబడించుచున్నావు? పో! వెనుకకు పో! రావల"దని విసురుగా తీవ్రంగా చీద రించెను తులసీదాసు నారద మహామునిని చూచి కాళ్ళు పట్టుకొని యిట్లన దొడగెను.

"మహానుభావా! నీవు దేవమునివి. నేను యే శరణ్యము లేని సామాన్య జీవిని. నిన్నాశ్రయించి రామతారక మంత్రోపదేశమంద దలచితిని. నా పున్నెం కొలది మీ దివ్యదర్శనము లభించినది. ఇది నా పూర్వ జన్మ ఫలం మిమ్ము నాకుప దేశం చెయు వరకు వదలను. నన్ను తరింపజేయుడని" ప్రార్థించెను.

నారదుడు యెంతయో కసరెను చీదరించెను. తొలగ దోసెను. ఎన్ని చేసినను తన్ను వదలని తులసీదాసుపై ప్రేమ కలిగినది. తన కాళ్ళు పట్టుకొని వదలకుండా యున్న తులసీదాసుపై ననురాగము కలిగి యిట్లనెను. నీ వెవరి వాడవు? నన్ను యెందులకు వెంబడించినావు? నీ యుద్దేశమేమిటి? ఏమి వాంఛించి తివి?" యని ప్రశ్నించెను.

తులసీదాసు చేతులు జోడించి "నేను సామాన్యమానవుడను. శ్రీరామ చంద్ర దర్శనం కోరి యిక్కడ రామనామం జపించుచున్నాను. నాకు తారక మంత్రం ఉపదేశించగ మిమ్ము ప్రార్థించుటకు వేచియున్నాను. నాయందు దయ యుంచి రామ తారక మహామంత్రం విధి విధానంగా మీరుపదేశింప సాష్టాంగ పడుచున్నా"ననెను. "నేను యెవరినని యడుగుచున్నావు- సామాన్య బ్రాహ్మణు డను. నీ కుపదేశం చేయ సమర్థుడనా? ఎందులకి వెర్రి యాశని" యన్నాడు.

స్వామి! మిమ్ము నేనెరుగను. చూడజాలను. నా పుణ్యంకొలది యీ రావిచెట్టుపై నుండిన బ్రహ్మరాక్షసి మిమ్ము గురించి చెప్పినది. నా వలన తాను తరించినాననియు, నన్ను తరింపజేయుటకు నారదమునీంద్రుడు రేపు ఈ దారిని వీణ పుచ్చుకొని వెళ్ళుననియు, నీ వాయన పాదములు పట్టుకొని తారక మంత్రోపదేశం పొందుమని సలహాచెప్పి విమానమెక్కి వెళ్ళిపోయెను. నిన్నటి

నుండి తమ రాకకై యెదురుచూస్తున్నాను. నా జన్మ తరించినది. దయయుంచి నన్ను కృతార్థుని చేయుమని వేడుకొనెను. తులసీదాసు పుణ్యం గొప్పది శ్రీరామ చంద్రస్వామి యనుగ్రహం పొందగల పుణ్యం చేసిపెట్టుకొన్నాడు. నారదమునికి దయ గలిగినది. అతని ప్రార్థన అంగీకరించినాడు, అట్లంగీకరించి సమాధానంగా నిట్లన్నాడు.

"భక్తాగ్రేసరా నీవు కోరిన కోరిక తగినదే! నన్ను రామతారకమడిగినావు నీయందు నాకు ప్రేమ దైవబలంచే గలుగుతున్నది. నేను నీకు రామతారక మంత్ర ముపదేశింప తగిన సామర్థ్యం గలవాడను కాను. నీకు కావలసిన తారకమంత్రోప దేశకర్తను తెలియజేయుదును. నీ వాయన నాశ్రయింపుడు. నీకు తప్పక కార్య జయం శ్రీరామ దర్శనమగు"ననెను.

అది విని తులసీదాసు నారదమునీంద్రునితో నిట్లనెను. స్వామీ! నా కోరిక తీర్చక దాటించుటకు యిట్లు మాట్లాడుచున్నారా? నేను మీవాడను నాయందు దయయుంచి నన్ను త్రోసిపుచ్చకుడనెను. నారదుడు నవ్వి యిట్లనెను. నాకు నీయందు ప్రేమ కుదిరినది. నీవు యింకొక విధముగా నెంచకుము. నేను మహా మహుడు నాకన్నా శ్రీరామ భక్తాగ్రేసరుడు నిరంతరము రామ తారక మంత్ర నిష్ఠలోనున్న జగత్ప్రశస్తుని నీకు గురువుగా చేయదలచినాను. నీ యోగము గురించి యోచించియే నీ కొరకై యీ దారిని ఈ వేషముతో వచ్చినాను. లేకున్న నాకు యిచ్చుటకు రాబనిలేదు. నీయందు పుత్ర ప్రేమతో నేను భావించి చెప్పుచున్నాను వినుము. ఆ మహానుభావుడెట్లు నీకు దొరకునో వివరింతును వినుము. నీవు భవిష్యత్తులో గొప్పవాడగుదువు. శ్రీరామ దర్శనం కలుగును. నీ గురువు నీకు శ్రీరాముని గొనివచ్చి చూపును. వినుమన్నాడు.

పిదప యిట్లారంభించెను. ఇచట కనతి దూరములోనేగదా కాశీపట్టణ మున్నది. ఆ పట్టణములోని వారందరూ భక్తిపరులే! వారి జన్మ విశేషముతో కాశీవాసులైనారు అట్టి కాశీపట్టణములో తూర్పుభాగమున గంగా తీరమునందొక

బ్రాహ్మణ గృహం గలదు. అతడు సదాచార సంపన్నుడు. మహా భక్తుడుగా నుండును. ఎందరు వచ్చినను లేదనకుండా నన్నదాన మా పట్టణంలో చేయు ప్రముఖులలో నొకడు. వారింట నిత్యం భక్తజనులు రామనామ సంకీర్తనములు గావించుచుందురు. అట్టి బ్రాహ్మణ గృహంలో సాయం సమయంలో శ్రీరామబ్రా మాయణము పురాణ కాలక్షేపం జరుగుచుండును. కొన్ని వందలమంది భక్తులు వచ్చి శ్రీరామ చరిత్రమాలకించుచుందురు.

వారిలో మనకు కావలసిన ముఖ్యుని వివరింతును. వినుము. పురాణం ప్రారంభం కాకుండా ముందుగావచ్చి యీశాన్యమూల కూర్చుండు ముసలి బ్రాహ్మణుని గుర్తుపెట్టుకొనుము. ఆ బ్రాహ్మణుడు పురాణం ప్రారంభించినది మొదలు చివరవరకు తలవంచి కన్నీళ్ళు గార్చుచు చివర పురాణమునకు స్వస్తి చెప్పిన తరువాత లేచి బయలుదేరును. ఆతడు ముసలివాడైన వేగములో నంత వాడు లేడు లేచి చీకటిపడు సమయంలో విసవిస నడుస్తూ నీ యాశ్రమమునకు కొలది దూరములోనున్న కాలిబాటనుపట్టి చీకటిలో పోవుచుండును. నీవు చేయ వలసినది యిప్పుడు చెప్పుచున్నాను. ఆయన బయలుదేరగానే నీవాయనను వెంబ డించుము నీ యాశ్రమముగుండా పోవుచుండును. నీ యాశ్రమము దాటువరకు వెనువెంటగా నా మహాత్మునితో నడువుము తరువాత దట్టమగు నడవిలో బడి పోవుచుండగా వెంటాడుము. ఆయన కొంతకు తిరిగిచూచును. నిన్ను చూడగానే "నీవెవడవు? నాతో యీ చిమ్మచీకటిలో నెందులకు వచ్చెదవు? పో పో"మ్మని కసరును. గద్దించును. హూంకరించును. నీవు భయపడకుము రెండుకాళ్ళు పట్టుకొని చుట్టివేయుము. నిన్ను యెందులకు నా కాళ్ళకడ్డుపడెదవని యప్పుడు ప్రశ్నించును. నాకు శ్రీరామతారక మహామంత్రము నుపదేశించుడు. అంతవరకు వదలనని గట్టిగా పట్టుకొనుము.

అది వినిన తరువాత నేనుపదేశించుట యెట్లు? నేను సామాన్యుడను బ్రాహ్మణుడనని యనును. అప్పుడు యిట్లు చెప్పుము. మీరు నన్ననుగ్రహింపుడు. నాకు గురువుగా మీరుండవలయును. మిమ్ము నేను వదలను. మీరు సామాన్య

బ్రాహ్మణులుగారు. దేవకోటిలోనివారు. భూలోకంలో జనులను నుద్ధరించుటకు సామాన్య వేషములు ధరించి తిరుగుచుందురు. మీరుకూడా దేవతా పురుషులుగాని సామాన్య వృద్ధ బ్రాహ్మణులుగారు మీ విషయం నేను వినియే మిమ్మాశ్రయించు చున్నాను. మీరఖండ రామతారక మంత్ర పరాయణులు నా గురుదేవులు మారుతీ పుత్రులుగా నెరిగితి ననుము. ఆయన గద్దించి "నీకు నా విషయము నెవరు చెప్పినారని" ప్రశ్నించును, నీ విట్లు చెప్పుము.

స్వామీ! మీ విషయము నేను తెలియ సమర్థుడనుగాను. సమర్థులైన నారద మహామునీంద్రులు చెప్పి మిమ్మాశ్రయించమన్నారనుము. ఆయన వెంటనే "మెక్కుచున్నాడు నారదుడనును. ఈ శరీరము నాకెందుకని చితి పేర్చుకొని శరీరము వదలినాడనుము. లేకున్న మనలిద్దరను తోకకుచుట్టి త్రిప్పికొట్టును సుమా! ఇది మార్గము నీకు వాయునందనుడు సంతత రామతారక జపదీక్షితుడు గురువుగా చేయుదును భయపడకుము. ఆయన చాలా దయశాలి. తన పేరు చెప్పుకొన్నవారికి మితిలేని బలము, ధైర్యము, శౌర్యజయము, రామచంద్ర దర్శన భాగ్యము, రోగరహిత జీవితము తప్పక కల్పించును. ముందు నీ హృదయం పరీక్షించుటకు హూంకరించును. నేను పంపించానన్న నీ కడ్డు చెప్పడు. లేకున్న నీవు రామనామను గ్రహింపగలవను కొనడు నిన్ను పంపినానన్న నిన్ను శోధించిగాని పంపినని మెచ్చును. నీకు మహాయోగము పట్టనున్నది. లేకున్న నేనగుపించను. నీకు గురువును కుదర్చను. మున్ను రామాయణ గ్రంథకర్త వాల్మీకిని ప్రోత్సహించినది నేనే. ఈనాడు నిన్ను రెండవ వాల్మీకిగా చేయదలచి యా బ్రహ్మ రాక్షసునిచే చెప్పించినది నేనే. నీవు రామకథామృతము భక్తి తన్మయత్వముతో విచిత్ర గతులతో వ్రాసి చిరకీర్తి పొందగలవు. ఇది నా యాశీర్వాదమని దీవించి నారదుడు వీణాగానం చేయుచు శ్రీహరి స్మరించుచూ పోయెను.

తులసీదాసు యిది యంతయు తలచుకొని చెప్పరాని సంతోషం, భయం, గగురుపాటుతో పోవసాగెను నేనేడ? నారద మునీంద్రుడేడ? మానవ

మాత్రుడాయనను దర్శింపగలడా? ఆయన దయ సంపాదింపగలడా? నేను నిజంగా సంపాదించినానా? నారప్రయత్నంగా నీ యాశ్రమజీవితము నారద వృత్తాంతం, మహాముని సందర్శనం యెన్నో జన్మల పుణ్యఫలము ఈ జన్మలో చేసినదికాదు. నేను మహాముని నాశ్రయించగా నాకు తగిన గురుడని వాయు నందనుని విషయం వివరించెను. అది యంతకన్న కష్టసాధ్య విషయంగాదా?

నేను మానవలోకంలో వున్నను దేవలోక వాసులలో ననుబంధము ఎంత ఘనమో! నేను వర్ణింపగలనా? శ్రీరామ సేవా దురంధరుడు హనుమంత మహా శయుని గురువు పొందగల యోగ్యత నారదమహాముని పలికినగదా ప్రాప్తించ నున్నది నేను ధన్యుడను. నా కార్యకోర్కె తీరగలదని యట్లే నిష్టగా తన యాశ్రమమున వుండెను

ఆంజనేయస్వామి తారక మంత్రోపదేశము

మనస్సులో పరిమితానందం నందుచుండెను. ఒకప్రక్క భయం కూడ వేధించుచుండెను. నేను మహావీరుడగు నాంజనేయస్వామిని కలుసుకొనగలనా? నా కార్యసాధనముగునా? నేనందులకు తగినవాడనా? అట్టి మహాగురుని పాదమంటి రామతారక మంత్రముపదేశమందగలనా? ఇది కలలోని మాటగా నెరగవలయును. కానీ మహామునీంద్రుడు నాకు యోగము లేకున్న యింతగా వివరంగా చెప్పునా? తప్పక సంసార విమోచనమందగలను. శ్రీరామచంద్రస్వామి దర్శనం నా గురు దేవుడు చేయించే తీరును. సందియములేదని తదేక ధ్యానంతో ఉన్నాడు. ముందు తానాచరించవలసిన విధానమును యోచించుచుండెను. మరునాడు తులసీదాసు వేకువనే లేచి గంగా స్నానంచేసి శ్రీరామ నామం జపం గావిస్తూ సాయం సమయం వరకట్లే యుండెను.

సాయం సమయంనకు కొంచెం ముందుగా బయలుదేరి కాశీనగరము లోనికి ప్రవేశించెను. నారద మహామునీంద్రుడు చెప్పిన గుర్తులననుసరించి తిన్నగా గంగా తీరమునవున్న బ్రాహ్మణ గృహమునకు పోయి దూరంగా నిలబడి నిదానించు

చుండెను. ఇంతలో పురాణ శ్రవణమునకు శ్రోతలు వచ్చి చేరుచుండిరి. ముందుగా మునీంద్రుడుచెప్పిన మహాశ్రోత వృద్ధ బ్రాహ్మణుడువచ్చి యీశాన్య దిశలో మూలగా కూర్చుండెను. స్త్రీ పురుషాదులు రామనామ సంకీర్తనలు చేయుచుండిరి. పిదప పురాణమారంభించిరి, తులసీదాసు కూడా వినువారితో నొక ప్రక్కగా తాను కూర్చుండెను, రామాయణం వినుచుండెను. పురాణం సమస్తమైన తరువాత నందరు లేచిపోయిరి.

తానెవరికై చూస్తున్నాడో యా మహామహుడు వృద్ధబ్రాహ్మణ రూప దారి లేచి విసవిస నడుస్తూ పోవుచుండెను. తులసీదాసు వాని ప్రయాణం నడక నిశితముగా చూస్తూ దూరదూరంగా వుండి తన యాశ్రమము వరకు వచ్చి యందు ప్రవేశించెను తాను నారదమునీంద్రులవారి బోధనంతయు జ్ఞప్తికి తెచ్చుకొను చుండెను.

ఇట్లు కొన్నాళ్ళు సాయం సమయమునకు తన స్థానమునుండి బయలుదేరి పురాణం జరుగు గృహమునకు పోయి వినుచుండు వారి మధ్యలో కూర్చుండి శ్రీరామచరితామృతమును చెవుల పండువుగా వినుచుండెను. ఇట్లాతడు భయం, సంతోషంతో నెట్లా మహాబలుని దర్శనం చేయుదునా? మహా మంత్రములు పొందుదునా? యని తహతహలాడుచుండెను. చివర కొకనాడు సాహసముగా గురుదేవుని కలుసుకొనవలయును మహామంత్ర ముపదేశ మందవలయునన్న నిశ్చయమును వహించెను. ఆనాడు మునుపటికన్నా హెచ్చుగా రామనామ జపం గావించెను. సాయం సమయం కావచ్చినది. కాశీనగరమునకు ప్రయాణమయ్యెను. గంగ గట్టునయున్న చరిత్రాత్మక గృహమునకు జేరెను, అందరికన్నా ముందుగా వచ్చి కూర్చున్న మారు రూపమువానిని గురుదేవుని పరికించి చూచెను.

ఇదివరలోవలెనే ప్రవేశించి కూర్చుండెను. పురాణం జరుగుచుండెను. ఈ మహాభక్తుడు కన్నీళ్ళు గార్చుచు పురాణం జరుగుతీరుకట్లే యుండెను. పురాణమాఖరున స్వస్తియైనది. అందరూ లేచి వారి వారి తావులకు పోవుచుండిరి. ఈ వృద్ధబ్రాహ్మణుడు కూడా లేచినాడు. ముసలితనము పాటించని నడకతో

చరచర పోవుచుండెను. మన కథానాయకుడా దినమున సాహసంగా వెళ్ళిపోవు చున్న బ్రాహ్మణుని వెంటబడి పోవుచుండెను. ఆయన తలవంచుకుని పోవు చుండగా వెనుకబడి పోవుచు తన యాశ్రమం దాటెను. అట్లుదాటిన మహనీయు నితో తాను కూడా నడుగులో నడుగు కలుపుతూ పోవుచుండెను.

దారి చీకటిగా వున్నది. దట్టమైన పొదలు, మహావృక్షములు క్రూర మృగములు నిండిన ప్రదేశంగా వున్నది. సంశయం విడచి మారుమాటాడ లేకుండా పోవుచుండెను. కొంత దూరం పోయినతరువాత మహాభక్త శిఖామణి వెనుదిరిగి చూచెను. తన్ను వెంబడిస్తున్న తులసీదాసును చూచి యిట్లనెను.

ఎవరు నీవు? యీ చీకటిలో నాతో వచ్చుచున్నావు? ఇది మహారణ్యం తెలియదా? ఎందులకు ఈ సాహసంతో వచ్చినావు? పో! పో! తిరుగుతావా? లేదా? యన్నాడు. ఒక్క యురుమురిమినట్లుగా నాంజనేయస్వామి యన్నాడు. అది విని గడగడలాడుతూ తులసీదాసు మిమ్ముల వదలజాలను మీరు తప్ప నాకు వేరుదిక్కు లేదు. మీరు మహానుభావులు, దివ్యమగు శ్రీరామ తారక పారాయణులుగా నెరిగితిని. నేను మిమ్మాశ్రయించగా వచ్చుచున్నాను. నాయందనుగ్రహముంచి శ్రీరామచంద్రస్వామిని దర్శనం చేయించగల తారకమంత్రం నాకుపదేశం గావించుడు. నేను మిమ్మాశ్రయిస్తున్నాను. నావంటి దీనుని దయతో చూడగల మహామహులు మీరు. మిమ్ము వదులజాలను. నా హృదయ తాపం మిమ్ము దర్శింపగా తీరుచున్నది. మీరు దయాస్వరూపులు. మీవంటి వారి దర్శనం పూర్వ ర్జితః ఫలంగా భావిస్తూన్నాను. నన్ననుగ్రహింపుడని కాళ్ళు పట్టుకొని గట్టిగా నిలబెట్టెను.

ఆంజనేయస్వామి బ్రాహ్మణరూపంతో వున్నాడుగదా! దానికి తగినట్లే యిట్లు మాట్లాడసాగెను. ఓయీ! నీవు యెవరినిచూచి యెవరనుకొనుచున్నావో! పెద్దతనంలో శరీరం వణుకుచున్నది ఎవరూ లేనివాడను ఒంటరి జీవితమీ యడవులలో చేరి జరుపుకొనుచున్నాను. నీవు నావంటి ముసలివాని వలన యే ప్రయోజనం పొందెదవు? నాకు లేనిపోని బెడద తెచ్చిపెట్టెదవా? యీ బ్రతుకు సాగనీయవా? ఎందులకీ యాతన? చెప్పినమాట వినుము, వినకున్న నిన్ను ఏమి చేయుదునో చూడుమని గద్దించెను.

ఆయన మాటలు విన్నాడు తులసీదాసు. మనస్సు కొంత కుదురు పరచుకొన్నాడు. మనం శాంతంగా సమాధానం చెప్పవలెను. నేను కూడా యెరుగ నట్లు యెదుట నిలచి నాకు మంత్రోపదేశం చేయమందును. నా స్వామి విని నీకెవరు చెప్పినారనును. అప్పుడు కథనంతయు ముందు పెట్టెదను. నా వాంఛితము తీర్చు మందుననుకొని యిట్లనెను.

మీరు పెద్దవారు. వృద్ధ బ్రాహ్మణులు జపతపములం దారితేరినవారు. శ్రీరాముని సేవ బాల్యమునుండి చేసి పండిత మహానుభావులు బ్రాహ్మణమూర్తులు వేద ధర్మవిధులు, బహుశాస్త్రవేత్తలు, ఈశ్వరానుగ్రహ పాత్రులుగా వుంద కుందురా? ఎంత పెద్దవారైన యంత భక్తిమయులై యుందురు. నన్ను దయ యుంచి, శిష్యునిగా భావించి చేరదీసి మంత్రోపదేశం గావించుమని ప్రాధేయ పడెను. స్వామికి మనస్సులో దయ గలిగినది. కాని తన్నానవాలు పట్టినవాడా? భక్తియొకటే మనస్సులో వుంచుకొని మాట్లాడుచున్నాడా? వాని హృదయం గ్రహింతునని యిట్లారంభించెను. "ఏమయ్యా! నన్ను పట్టుకని యెందులకు వేధించెదవు? నీకెందులకీ బాధ? ప్రపంచంలో నెందరో యుండగా నన్ను పట్టుకొని యెందులకు పీడింతువు. నా దగ్గరకు రాకుము. ఫో!ఫో! యెందులకీ పీడ" యని యొక్క త్రోపు త్రోసెను.

అతడా త్రోపు త్రోయగా తులసీదాసు తూలిపడి మరలవచ్చి కాళ్లు పట్టుకొని "మీరు యెంత త్రోసినను వద్దన్నను మిమ్ములను వదలజాలను, దయతో నన్ను చూడుడు, మీరు తప్ప నా కోరిక యింకొకరు తీర్చలేరూ. మీ వలననే నా వాంఛితము తీరవలయునని నిశ్చయించుకొన్నాను నన్నెంత త్రోసినను మిమ్ము వదలజాలను. నా మాటను త్రోసివేయక దయతో చూడుము. నేను మిమ్ము సామాన్యులుగా భావించలేదు. మీ విషయం నేను తెలియవలయుననియే యున్నాను. మీ సేవతో నేను తరింతును నా దీక్ష భంగం చేయకుడు. మీరు నన్ను దాటిపోకుడు. మీ పుణ్యంతో నేను గట్టెక్కగలను" యని కన్నీరు గార్చుచు పాదములమీద వ్రాలెను.

ఆతని చూచి యనుగ్రహము నంది వాయునందను డిట్లనెను. నీకీ పట్టుదల యెందులకు? నాకేమి వచ్చును? నా నుండి నీవేమి గ్రహింతువు వెర్రి భ్రమలో పడినావు? ఎందులకింత బాధ సమర్థుడగు గురువును వెదకికొని నీలోని కోర్కె తీర్చుకొనుమనెను.

దానికి తులసీదాసు తాను గ్రహించిన విషయం బయట పెట్టదలచి యిట్లనెను స్వామీ! మీరు సామాన్యులుగారు. మిమ్ము నేనొక మహానుభావునిగా గ్రహించినాను. ఇప్పుడు లోకములో తిరుగుట కెవరికీ తెలియబడకుండా వుండుటకీ రూపంలో వున్నారు అఖండ రామసేవాపరులుగా మిమ్ము విన్నాను. నా పున్నెముకొలది యా మహాత్ముడు మీ విషయం నా కెరిగించినాడు. నా కోరిక మీ వలన తప్పక తీరునన్నాడు. మిమ్ము గుర్తించుకొని పట్టుకొమ్మని చెప్పినాడు, ఆ గుర్తుతో మిమ్ము గ్రహించి మీ పాదసేవ చేసి మంత్రోపదేశ మందదలచినాను. ఇది నా విషయమనగా విని, యాతడెరిగినదేదియో వినదలుతును చెప్పుకొని పోనిమ్మని నా విషయం నీ కాతడేమి చెప్పినాడన్నాడు. దాని కాతడిట్లు చెప్పెను. ఓ స్వామీ! మీ సంగతి వారు చెప్పినది వినండనెను.

కాశీ పట్టణములో గంగాతీరమున తూర్పు తట్టున యొక బ్రాహ్మణ గృహము గలదు. అక్కడ ప్రతిదినము రామాయణం పురాణ కాలక్షేపం జరుగు చుండును. ఆ కాలక్షేపమునకు పెక్కుమంది భక్తులువచ్చి విని సంతోషిస్తూ పోవు చుందురు. వారందరూ రామనామ సంకీర్తనం గావిస్తూందురు. స్త్రీ పురుషాదు లెల్లరూ మహాభక్తులు వారిభక్తి పారవశ్యము వర్ణించలేను ఆ వచ్చిన జనములో చెప్పుకోదగ్గ వ్యక్తి యొక్కడు ముఖ్యుడున్నాడు. పురాణం ప్రారంభమునకు ముందుగావచ్చి యీశాన్య మూలలో నొదిగి కూర్చుండును. ప్రారంభమునుండి కన్నీళ్ళు గార్చుచు పురాణం పూర్తియగుదాక యుండి విసవిస లేచి నడచిపోవు వృద్ధ బ్రాహ్మణుడు నీకు మంత్రోపదేశం చేయ సమర్థుడు. ఆయన వలన నుపదేశ మందమనెను.

నేనా మాటలువిని వెంటనే యానాడు కాశీ నగరమునకు వచ్చి యా బ్రాహ్మణుని యింటికి వచ్చితిని మిమ్మిందరనీ చూచితిని. ఆయన చెప్పిన గుర్తుల

ననుసరించ మిదారిని పోవుదురని మీ వెంటబడుటకు కొన్ని రోజులు యత్నము చేసినాను ఈ నాటికి నా యత్నము సఫలమైనదన్నాడు.

అది యాంజనేయస్వామి యిట్లన్నాడు. నన్నే యింతగా పట్టుకొని మంత్రము పొందమని యన్నవారెవరు? వాని సంగతి కనుగొందును. లేని పోనివి చెప్పి పెట్టి నిన్ను మోసగించునా? అంతటి మాటకారి, మోసకారి యెవరు? నాకు చెప్పుము. వానిని కలుసుకొని నిలదీసి యడుగుదునని హుంకరించెను. తులసీదాసు విని భయపడక "స్వామీ! నేను మీముందు యేమి దాచగలను? మిమ్ము నాకా మహానుభావుడు మహా రామభక్త శిఖామణి యాంజనేయస్వామిగా చెప్పినాడు. మీరు నిజముగా వాయుపుత్రులు నావంటి దీనులను కాపాడగల మహా ప్రేమ మూర్తులు. నేను విన్నాను నన్ను మోసగించ తలపకుడు. నాయందు దయ యుంచుడని యెంతో భక్తి, వినయములు ప్రకటిస్తూ ప్రార్థించెను. దానికా వానర ప్రభువు సంతోషమంది వాని కభయహస్తము శిరమునబెట్టి "సరియే! దానికేమి? నీవు నన్ను యెట్లు గ్రహింపగా నాతడు తెలియజేసెను. అంతవాడెవడు? ముందు నాకా సంగతి చెప్పుమనెను.

నాదీన చరిత్రము మీకు విన్పింతును వినుడు. మీరెరుగనిది లేదు. కాని మీ ముందు నా విషయం చెప్పుగొనుట నాకు శ్రేయస్కరము, వినుడు నేను తులసి యనునామము వాడను. కామబలముతో నర్ధరాత్రం మహాసర్పమును త్రాడుగా భావించి గోడదాటులోన యా పాము మూడు ముక్కలుగా తెగినది. రక్తపు చారలతో నా భార్యను పిలువగా వచ్చి నా రక్తమయమగు బట్టనుచూచి భయపడి వస్త్రములు వదలజేసి నాకు తత్త్వోపదేశము చేసినది. శ్రీరామచంద్ర దర్శనా నంతరముగాని నావద్దకు రావద్దని యంతవరకు నిల్లు దిద్దుదునని చెప్పి పంపినది. గంగా తీరములో పర్ణశాల వైచుకొని రామనామము జపించ సాగితిని.

జపానంతరము తీర్థమొక యశ్వత్థ వృక్షమూలమున పోవుచుంటిని. దానిపై చిరకాలముగానున్న బ్రహ్మరాక్షసి క్రిందకు దూకి నాకు నమస్కరించి మీ రామనామ జపతీర్థ మహిమచే యీ పాడు జన్మ పోవుచున్నది. నాకు దివ్య విమానము వచ్చును. నీ యుపకారము మరువజాలను. దీనికి బదులుగా నొక యుపకారము చేయుదును వినుము.

నీవు చేయుచున్న రామనామ జపమునకు తగిన గురూపదేశమందుము. శ్రీరామ తారకమంత్ర ప్రభావముతో ఘనుడవయ్యెదవు. గురూపదేశములేని మంత్రం పట్టుగా పనిచేయదు. కావున నీకు తగిన గురుని నేను చెప్పెదను. నీవాయన నాశ్రయింపుము తరింతువని యిట్లనెను. ఈ దారిని రేపు నారద మహా మునీంద్రుడు వచ్చును. ఆయన భుజమున వీణ ధరించి ముసలి బ్రాహ్మణ రూపమున యీ దారిన పోవును. నీవాయన పాదములు పట్టుకొని మంత్రోపదేశమందుమని యీ శరీరం విడచి దివ్య శరీరం దాల్చి యాజీవి వెడలిపోయెను. మరునాడు నారద మునీంద్రుని రాకకై యెదురు చూస్తూండ మీవలె విసవిస నడచిపోవు మహనీయుని పాదములంటి శ్రీరామతారక మహా మంత్రము నుపదేశం చేయుడని కాళ్ళ వ్రేళ్ళ బడితిని, ఆయన నన్ను చూచి జాలిపడి యిట్లనెను.

ఓ వెర్రివాడా, నన్ను పట్టుకొన్న యేమి లాభము? నేను తారక మంత్రో పదేశం గావించుటకు తగిన వాడనుగాను. అందులో ప్రముఖుని వలన నేవుపదేశ మందుము నీవు తరించగలవు. నారాక నీ శుభంనకు చిహ్నం. నాడు వాల్మీకి దగ్గరకుపోయి రామ మంత్రం చెప్పి రామాయణం వ్రాయునట్లు ప్రోత్సాహ మిచ్చితిని ఇప్పుడు నీకు నీ పుణ్యం కొలది నేనగుపించితిని, నీవు రెండవ వాల్మీకి వయ్యెదవు. రామకథా గ్రంథం గొప్పది. నీ వలన వ్రాయబడును. అందులకై నీకు తగిన శక్తి ప్రసాదించగల మహా మంత్రోప దేశకర్త యీ బ్రాహ్మణుడెంత గొప్ప వాడనన్నాను అది విని యీ బ్రాహ్మణుడు సామాన్యుడుగాడు మహా శక్తి వంతుడు.

రామచంద్రుని సేవలో నిరంతరం నిల్చి మహాతారక మంత్రం దివారాత్ర ములు జపిస్తూండు మహానుభావుడు మారు రూపంతో నున్న రామభక్తాగ్రేసరుడు హనుమంత ప్రభుడని యప్పుడు చెప్పినాడు గురుదేవా! నన్ను వదలక దయతో శ్రీరామప్రభు మంత్రముపదేశించి తరింపజేయుమని దీనంగా ప్రార్థించెను.

అది విని వాయునందనుడు పండ్లుకొరికి "నీకు నన్నప్పగించినాడా ఏడీ? యీ నారదుడు? నేను వాని శిరం పగులగొట్టెదనని గదాయుధముతో చతుర్బాహువులతో, సూర్యతేజముతో తులసీదాసు ముందు నిలబడెను. ఇందులో రహస్యం తన భక్తునకు నిజరూప దర్శనం నిచ్చుట, కపట కోపం ప్రద

ర్పించుటయు మారుతి చేసెను. దానికి తులసీదాసు భయపడి స్తుతులొనరించి నాతో మీ విషయం చెప్పి చితిపేర్చి యందులో దుమికె నన్నాడు. పవనాత్మజ స్వామి నవ్వి "చితిలో దూకినావా? నారదుడు నా వలన నీకు మంత్రోపదేశము చేయించ దలచినాడు, అతని కోరిక నేను తీర్చెదను. నీవాంఛితము నెరవేర్చి నా భక్తునిగా, శిష్యునిగా చేసుకొందును. ఇప్పుడు రాత్రి సమయము ఈ సమయములో మంత్రోపదేశము రాక్షస జాతికి చెల్లినది.

నీ యందు నాకు ప్రేమ గల్గినది. నేను నీకు శ్రీరామ తారక మంత్రోపదేశము గావింతును. ఇప్పుడు వెనుకకు మరల్ము తెల్లవారి రోజుదయము నా గురువుగారు సూర్యభగవానులు ఆయన యుదయించి బారెడు ప్రొద్దుయెక్కు సమయములో పర్కని సమత్వ కాంతులు చిమ్ముచుండును. వేడివెల్లు బాగుగా బంగారు కిరణములు ప్రసరించు వేళ నేను నీయాశ్రమమునకు వచ్చెదను వచ్చి, నీకు శ్రీరామ తారక మంత్రముపదేశింతును సిద్ధముగా నుండుము నీవు సంశయింప పనిలేదు. నేను మాట యిచ్చిన తిరుగను, నిన్ను నావానిగా చేసికొందును నా ప్రభువు శ్రీరామచంద్రునికి చెప్పి నీకు దర్శన మిప్పింతును. మీ భార్యాభర్తల నోతచోటునకు జేర్చెదను రామ సేవలో మున్గజేసి తరింపజేయుదునని చేతిలో చేయువేసి యభయ మిచ్చి యంతర్ధాన మందెను.

ఈ విధముగా తులసీదాసు శ్రీరామ భక్తుడుగా నాంజనేయ స్వామి శిష్యుడుగా మారెను గురువువద్ద శలవుగొని తన యాశ్రమమునకు ఉత్సాహముతో బయలుదేరెను. అతనిలో నూతనమగు యుత్సాహము, బలము గురుభక్తానాంతరము శరీరముమీద కన్పించసాగెను.

ఆ రాత్రి తులసీదాసునకు నిద్రలేదు. తన హృదయములో పట్టలేని సంతోషము బయలు దేరినది దేవతలక్షు ధొరకని, నా గురుద్దేవుడు పూర్వ పుణ్య ఫలముతో మంత్రోప దేశమున కంగీకరించి దయచూపినాడు. నన్ను ధన్యుచేయుచుండెడు. పరమ దేవతా స్వరూపుడు శంకర తేజోమూర్తి నాగురుదేవుడు డాంజనేయ ప్రభువు శ్రీరామ చంద్రుని దివాణములోనికి ప్రవేశించుటకు

నా గురుదేవు ననుజ్ఞ గావలయును. ఎవరూ మా స్వామిని వ్యతిరేకించ జాలరు. వ్యతిరేకించిన వాలుమును చుట్టి మహాసముద్రములో మూడు ముంపులు ముంచ గలడు. లోకములు దద్దరిల్ల సంచరించగలడు. నా ప్రభుని చరిత్రము మహా మహిమలతో గూడినది. అట్టివాడు నాగురుదేవుడు తేపు నా వినాశమునకు యెట్లు వచ్చునో! విశ్వరూపముతో వచ్చునో, బ్రాహ్మణ రూపముతో వచ్చునోయని యోచించ సాగెను.

అట్లా రాత్రి గురుధ్యానముతో నుండి లేచి దంతధావనాదులు తీర్చు కొన్నాడు. గంగానదిలో చక్కగా మంత్రపూరితముగా స్నానము చేసినాడు. సంధ్యా వందనాలు తపము సాగెంచినాడు. అంతకు పూర్వమే గంగానది జలము లతో తన యాశ్రమము శుద్ధిపరచినాడు. అక్కడ నున్న రెండు దుంగలు తెచ్చి యందుంచినాడు. అంతకన్న పీఠము లెక్కడ దొరుకును? ఇట్లు విశాలమగు దుంగముక్కలమీద తాను సంపాదించిన దర్భాసనము వేసి యుంచెను. గురుని రాకకై వేచి యుండెను. తన గురుదేవుడెట్లు వచ్చునో యని యోచనలోనున్నాడు. జాము ప్రొద్దెక్కుసరికి మెడలో రుద్రాక్ష తావళము విభూతిరేఖలతో నున్న మొగము పింజెలు తీర్చిన ధోవతి కట్టు. పెద్దంచులు గల వల్లెవాటుతో తలపంచి యాశ్రమములోని కడుగిడి యిట్లనెను.

తులసీ! యిటురా! తూర్పుమొగముగా కూర్చుండుము. ఆచమనం చేయుము నేను సంకల్పం చెప్పెదనని గోత్ర నామములతో గురుదేవుని నామముతో సంకల్పం నడిపి యంగన్యాస కరన్యాసములతో శ్రీరామ తారక మంత్రం కుడి చెవిలో నుపదేశించి పల్కించెను.

ఇట్లు తులసీదాసు మహానుభావుడగు హనుమంతస్వామి వలన శ్రీరామ తారక మంత్రోపదేశంమంది గురువుగారి పాదములు పట్టుకొని "గురువర్యా! తమ దయవలన మహామంత్రం పొందినాను. ఈ మంత్రాధిష్ఠాన దేవతా శ్రీరామచంద్ర ప్రభు దర్శనం నాకిప్పించ గోరెదను. ఈ శిష్యుని వాంఛితము తీర్చ ప్రార్థించెద నని దీనముగా వేడుకొనెను, ఆంజనేయ ప్రభువు "ని" తులసీ! నీవు సీతాసమేత శ్రీరామచంద్ర దర్శనము చేయింతును, నీవు యీ తారక మహా మంత్రములు చక్కగా కొన్ని కోట్లు పగలురాత్రులు శంకలేకుండా జపింపుము. నీవు సర్వ

శుద్ధ జీవివైనావు. నేను సమయము చూచి మన ప్రభువర్యుని నీ యాశ్రమమునకు గొనివచ్చి దర్శన మిప్పింతును. ఆ తరువాతనే నీ భార్య కోరిక తీర్చనవాడవై యుంపెను. నీ యాశ్రమమునకు పిలువబంపును. పిమ్మట మీరిద్దరు స్వామి సేవలో మునిగి సంతోష తరంగములతో తేలియాడ గలరు.

నీ భార్య వచ్చిన తరువాత "శ్రీరామ చరితమానస" మహా గ్రంథము రచింపుము. నారదుడు నీవు రామకథ వ్రాయుదవన్నాడు గదా! నీ వపర వాల్మీకివై పేరుపొందెదవు. భక్తిరసముబ్బి పోవునట్లు విచిత్ర కల్పనతో నీ మాతృభాషలో వాల్మీకి గ్రంథమాధారముగా కథలో విశేషమగు రీతుల చూపించ గలవు. నా శిష్యుడు ప్రభురేణ్యుడగు రామ కథారచయితగా పేరొందిన ఎంత సంతోషము. ప్రభువుతో నీ విషయము మనవి చేయుదునని చెప్పి యున్ని కోట్లు మంత్ర పునశ్చరణతో మంత్రసిద్ధియని యంతవరకు విడువక చేయుమని నిర్దేశించి పల్కెను. తులసీదాసు తన యోగమున కానంద పడసాగెను.

నీకు వీలయిన వేళల యందు నన్ను స్మరింపుము. నీ కనుమానము, భయము లేకుండా వాగ్బలము ప్రసాదించెను. ఈ మహామంత్రరాజము నిన్ను మహదానందములలో నుంచునని చెప్పెను. తరువాత శిష్యుని వెన్నుదట్టి శిరస్సుపై నభయ హస్తముంచి మారుతి యంతర్థాన మయ్యెను.

తులసీదాసునకు శ్రీరామ దర్శనము

గురువుగారు చెప్పినట్లు తారక మంత్ర మహోరాత్రములు జపము చేయసాగిన తులసీదాసు క్రమముగా యోగనిష్ఠలో నుండసాగెను. అందు మహా తేజమును దర్శించుచు పరమానందముగా కాలము జరుపుకొను చుండెను. తన పర్ణశాల గంగాస్నానము, యోగనిష్ఠ, బ్రహ్మతేజో దర్శనము యిందులోనే దినములు సూర్యోదయ మాదిరిగా శుభప్రదములుగా గడపసాగెను. తన గురువర్యుని యానతి ననుసరించి జపము కోట్లాదిగా చేయుచుండెను. అతడు చేయుచున్న జపమునకు గురువుగారు చెప్పిన పరిమితి సమీపించిన కొలది నుత్సాహము, తేజము గల్గి ప్రకాశించుచుండెను. తన శిష్యుడు యింత వాడగుచున్నా

దని పరమానందముతో హనుమంత స్వామి పరోక్షముగా తిలకిస్తూండెను. అతడు నియమిత సంఖ్యలో జపము పూర్తిచేయుట గమనించి ప్రభుని దర్శనము చేయించ నిశ్చయించుకొని తులసీదాసు ముందు నిలబడెను.

అతడు జపనిష్టబూని యోగిగా నుండి యెవరిని చూడని స్థితిగల్గుట కానందపడుంది యొక్కసారి శిరముపై తన చేతి నుంచి తాకెను. అంతవరకు యోగధ్యానంలో జపము గావిస్తూన్న శిష్యమూర్తికి శరీర విషయము తెలిసి కన్ను దెరచి చూచెను. ఎదుట ధగధగాయమానముగా వెల్గుతు చిరునవ్వులు చిమ్ము ముఖంతో రామనామ గానం గావించు కంఠధ్వనితో నిలువెత్తు శరీర ధారియగు గురుని నిజరూపము గన్పించెను. వెంటనే లేచి నిలబడి గురుని పాదాలకు సాష్టాంగపడెను. తన శిష్యునియందు పరిమితానురాగంతో సంతోషించి యిట్లనెను.

తులసీ! నిన్ను, నీ భార్యను యిద్దరనొక చోటునకు చేర్చెదను. ఆమెకూడ మహానిష్టతో జీవితము సాగిస్తూన్నది. ఇప్పుడు నీ జపపర్యవసాన ఫలితము పొందగలవు. నీ భార్య కోరినట్లు ప్రభుని దర్శనాంతరమామెను కలుసుకొని యిద్దరు సుఖముగా యోగ జీవితము గడుపుడు. రేపే ప్రభువును ప్రార్థించి గొనివచ్చి చూపింతుననెను. దానికాతడానందపడి "గురువర్యా! నీకు తలచిన సాధ్యముకాని పనియేమున్నది. నూరు యోజనములున్న సముద్రం దాటి శత్రువులకు ప్రవేశింప శక్యంగాని లంకలో సీతాదేవిని చూచి శుభ వృత్తాంతం, సముద్రము మరలదాటి రాముని కందించిన మేటివి. మమ్ములను కలుపుటన్న నీకెంత? నీ దయయే నాకు కావలసిన" దన్నాడు. గొప్ప హృదయముగల తన శిష్యుని పలుకులు వానరస్వామి మురిసి పోవుచుండెను. రేపు ప్రభువునకేమి చేయుదువో, మా తల్లి సీతా సమేతముగా నీకు దర్శనం కాగలదని చెప్పి వెళ్ళిపోయెను. శ్రీరామచంద్రమూర్తి సన్నిధిని మారుతిపోయి తన శిష్యునకు తల్లి సీతాదేవితో దర్శనమివ్వమని కోరెను. అదివిని రామచంద్ర ప్రభువంగీకరించెను. తులసీదాసు రామచంద్రస్వామి దర్శనభాగ్యం కల్గుచున్నదని తగు యత్నములో నుండెను.

చుట్టుప్రక్కల ఫలవృక్షముల వద్దకుపోయి యారమగ్గిన పండ్లు తెచ్చి ప్రోగుపెట్టెను. తన ప్రదేశమంతయు గంగాజలముతో పరిశుభ్రముగా శుద్ధిచేయ జల్లెను. పూవుల మాలలు తోరణములు గట్టెను. పూవులు తెచ్చి పరచుటకు యత్నం గావించెను. సుగంధ పుష్పములు, తులసిదళములు, బిల్వదళములు జాగ్రత్తపరచెను. ఇంతకన్న యెక్కువ యేమున్నది? చదరముగల నొక దుంగను తూర్పు ముఖముగా నుంచెను. దంపతుల నర్చించుటకు సర్వసిద్ధంగా తులసీ దాసుండెను. ఆ రాత్రియంతయు స్వామి ధ్యానమే! కోడికూత వేళకు లేచి గంగానదీ స్నానం గావించి నిష్ఠబూని తారకనామజపము చేయుచు శుభతోరణాలంకృతంగా పర్ణశాలను గావించెను.

వారుండు చోటుగల చదరపు దుంగను మీద దుర్భాసనమువైచి పూవులు దళములు చల్లి యుండెను. తన గురువుదేవునకొక చోటు నిర్ణయించి యుంచెను. దానిమీద కూడ దళములు, పూవులుపరచి యుంచినాడు. తరువాత వారి రాకకై యెదురు చూడసాగెను. ఇంతలో పర్ణశాలలో తీక్షణముతేని యొక వెలుగు తళుక్కున మెరసెను. దానిని చూచి తులసి యదిరిపడెను.

ఇంతలో తులసీదాసు యెదుట సీతారాములు హనుమంతుడు నిలబడిరి. ఆ మహాభక్తుడు వారిని చూచి పాదాభివందనములు చేసి తాను తెచ్చి పూవులు గల స్థానములో నిలబడి యుండిరి. వారి పాదములు గంగాజలముతో ప్రక్షాళనం గావించి యా పాదజలం తన శిరస్సున ధరించెను. రామచంద్ర స్వామిని సీతా సమేతుని చూచి పాదములు పట్టి విడువకుండెను. శ్రీరాముడు తులసీదాసునకు నభయహస్తమిచ్చి వీపు తట్టెను. అతనికి లోపల నుండి రామహస్తం తగులుటతో గొప్ప వాత్సలం వచ్చినది. శ్రీరామ ప్రభునిట్లు స్తోత్రము గావించెను. సీతారామ చంద్రా! ఎన్నెన్ని జన్మల పుణ్యఫలమో నేటికి స్వరూపమంది నీదర్శన భాగ్యం కల్గజేసినది మహా ప్రభూ! నిన్ను యెవరు దర్శింపగలరు. నా గురుదేవుని దయతప్ప మరొకటి కాదు. నీవు పంచభూతములతో నిండిన యా లోకముల కావల నిలబడి నీ తేజముచే సమస్తం చూస్తూన్నావు.

నీవు లేనిచోటు లేదు. నిన్ను మించిన దేవుడు లేడు. నిన్నాశ్రయించిన వాడే ఘనుడు. నీ దయగల్గిన జీవి యిహపరములం దానందముగా

నుండగలడు. నేను రక్తమాంస పూరిత దేహధారినగు మానవుడు. నిన్నెవడెరుగును. నీ దయ గల్గిన కొంచెము తెలివి వచ్చి నిన్ను దర్శింపగలడు. ఇతరులు సంసారములో మునిగి దారి తెలియక భార్యా పుత్రాదులు స్థిరమనుకొని జీవిత కాలం వ్యర్థం చేసికొని శరీరములు విడుతురు మరల కర్మ ఫలముచే యేవో నీచ జన్మలెత్తుచు బండిచక్రమువలె తిరుగుచు తుది మొదలు లేనట్లు జనన మరణములను ప్రవాహంలో బడిపోవుదురు. నా పుణ్యముకొలది యీ మార్గం తప్పించి యీ త్రోవలో నిలబెట్టినావు నిన్ను నా గురుమూర్తి దయతో దర్శించితిని. నా కోరిక తీరినదన్నాడు.

రామచంద్రమూర్తి సీతా సమేతుడయి యుండి యిట్లన్నాడు కోటమంది కొకడు నన్ను గుర్తించును. ఇటువంటి వాడవు నీవు నీకు శాశ్వత ముక్తి గల్పించెదను. అంతవరకు నీ భార్యను పిలిపించి నీతో నుంచుకొనుము మీరిద్దరు నన్ను యీ శరీరములు వదలిన తరువాత జేరగలరు. నా దివ్య చరిత్రను నీ భక్తికొలది రచింపుము. నీకు శాశ్వత కీర్తి లభించును నా భక్తుడగు.

తులసిదాసు దంపతులు - రామచరిత మానస

ఈ హనుమంతుని సాయం నీకెల్లప్పుడు నుండగలదని దీవించి శ్రీరామ ప్రభువు హనుమత్సీతా సమేతముగా మాయమయ్యెను. తులసీదాసు తన జన్మకు సాఫల్యం గలిగించిన యిల్లాలి మాట తలపునకు వచ్చినది. నన్ను యెంత చక్క దారిలో పెట్టినది. అది భార్యకాదు నాకు ముక్తిప్రదాయిని మహాలక్ష్మి సంఘటన లేకున్న నే నెట్లుండెడివాడనో, ఏ వ్యవసాయమో, వేద సంబంనమోగడుపుచు సంసారంలో బడి దారి తెన్నులు లేకుండా బ్రతకవలసివచ్చు ఇదేమి చిత్రము? భార్య ప్రోద్బలమా! గంగాతీరమున నివాసమా? రామ నా జపమా? బ్రహ్మ రాక్షస్సు దర్శనమా? నారద మునీంద్ర సందర్శనమా? పరవనంద యోగ దాయకమా? ఆ మహానుభావుని మంత్రోపదేశమునకు కోరుటా? ఇ యన్నియు మానవునకు కలగవలసినవేనా? ఇది యొక పవిత్ర విచిత్ర సంబంధ యోగమూ.

ఆయన నన్ను మంత్రోపదేశము చేయక మెలి తిప్పినట్లు మార్చినాడా? తారకమంత్ర మాయన యుపదేశింపలేడా? నాకు మహానుభావుని శిష్యరికం శ్రీరామ ప్రభు దర్శన మగునని త్రికాలవేది నారద మునీంద్రుడెరిగియే యింత చేసినాడు. రామాయణ కాలక్షేప ప్రదేశమా! గంగాతీరమా? బ్రాహ్మణ గృహమా! అంత పవిత్రమైయున్న గురుదేవుని గుర్తులన్నియు చెప్పి పంపినాడు జరుగదగిన దానిని నిర్ణయించినాడు నాకు నా గురుదేవుని ప్రచ్ఛన్న రూపుని వివరించి చూపి నాడు ఎవరికీ లొంగని నా గురుదేవుడు నన్ను హుంకరించి, యదలించి, బెదరించి, పరీక్షించి తనకు శిష్యునిగా నంగీకరించినాడు.

తన ప్రేమ యంతయు చూసి స్వయముగా వచ్చి తారక మహామంత్ర ముపదేశించినాడు. నా కోరికను మన్నించి శ్రీరామచంద్రుని మంత్రాధిష్ఠాన దేవ తను స్వయముగా మంత్రసిద్ధియైన వెంటనే దర్శన మిప్పించి నా భార్య వాంఛి తము తీర్చినాడు. ఆహా! నా జన్మకాల మహిమగాని యొండు కాదనుకొనెను.

మహాతీవ్ర ప్రతిజ్ఞ నా చేత చేయించి తాను తీవ్రతరమగు దీక్షలోనుండి యింతకాలం రామనామం జపించుచు నిలచిన యిల్లాలిని వెంటనే చూచెదను. ఆమెకు శుభవార్త చెవిలో వేయుదును. మే మిద్దరం యీ పవిత్ర ప్రదేశంలో యోగమార్గం నవలంభించి శ్రీరామసేవ చేసికొందుము. నిజముగా భార్య కాదు బ్రహ్మజ్ఞాన బోధి నీ దివ్యశక్తి. నేనా శక్తి బలంతో గదా శ్రీరామ ప్రభుదర్శనం గావించినది. అందుచేత నేను నా భార్య రూపమున నున్న మంగళదేవతను దర్శింతునని బయలుదేరెను. అతడు తన భార్యయున్న యత్తవారి గ్రామం ప్రవేశించెను.

తులసీదాసును చిరకాలం క్రితం యెప్పుడో చూచినాను. ఇప్పుడు గడ్డము, యోగవేషముతోనున్న నాతనిని చూచి యెవడో సాధువు భిక్షాటనంనకై వచ్చినాడనుకొన్నారు. తిన్నగా నత్తవారింటికి పోయినాడు. సాధువు లోనికి ప్రవేశించుచున్నాడని విరగబడి చూచుచున్నారు.

ఆతడు ముందుగదిలో శ్రీరామసేవ చేయుచు యోగినీ రూపములో నున్న యిల్లాలిని కనిపెట్టి గుమ్మము ముందు కూర్చుండెను. ఆమె తన పూజా

నంతరము తలయెత్తి చూచెను తన భర్తకున్న పుట్టుమచ్చ కంఠము మీద దానిని చూచి సంతోషముతో లేచి నిలబడి నమస్కరించినది. ఆతడామె చేతులు పట్టుకొని "నీవు పెట్టు నమస్కారమున కర్హుడనుగాను. నీవే యధిష్ఠాన దేవతవు. ఇంత భీషణమగు వ్రతముతో ఉండిన నీ హృదయశక్తికి నేను చేతులు జోడించెదను. నీ వలన శ్రీరామచంద్ర దేవుని దర్శనం గావించితిని. నన్ను నీవానాడు శాసించిన ప్రకారం శ్రీరామప్రభు దర్శనం పొందినాను.

ఆ సంతోషములో నిన్ను చూచి నా వెంటబెట్టుకుని నా యాశ్రమంలో ఉంచుకొని దివ్య దీక్షతో మనమిద్దరము రామసేవ చేయుచు జీవయాత్ర సాగించ వలచినాను. నాతోవరమ్ము నీ కోర్కె తీరినది. నా కోరిక తీర్చుము నా చరిత్రము చాలా చిత్రంగా మలపబడ్డది నాకు శ్రీరామ దర్శనం కాకుండా నిన్ను చూడ రాలేదనెను."

అది విని యా యమ్మ పరమానంద మందినది. తనలో నిట్లు భావించినది, ఇప్పుడింతగదా మా దాంపత్యంలోని నిర్మల సుఖం, నా భర్త మహా యోగమునందు దేవతలకందరాని శ్రీనివాసుని దర్శించిన పుణ్యాత్ముడుగా మారుట కాశ్చర్యము కాదా? సామాన్య మానవుడు యోగనిష్ఠ, ప్రభు దర్శనయోగం యెట్లు జరిగినది. ఇది నమ్మదగిన విషయమా? కాదా? నేనన్నానుగాని యది జరుగునా? ఏమో నాకాశ్చర్యంగా నున్నది. నాపతి యబద్ధమాడడు. ఇంత నిత్యానందమూర్తిగా నుండడు, ఎట్లు జరిగినదో విని యానందించెదను యని యాలోచించి యిట్లనెను. మీకు శ్రీరామ ప్రభు దర్శనం జరిగిన విధానం నేను వినదగునా? వారేమి శలవిచ్చినారు? నాకు మెచ్చుగా, హృదయమానందమందునట్లు వివరింపుడని సాదరంగా బల్కెను. దానికి తులసీదాసు మొగమున గొప్ప సంతోషకాంతులు వెలికి జిమ్మ నిట్లనెను.

నీ కోరిక ననుసరించి నేను గంగాతీరం జేరి యొక యాకుటిల్లు చిన్నది కట్టుకొని యందే యుండి గంగానదీ స్నానం రామనామ జపము చేయుచు కొంత

కాలం జరిపితిని. చాలాకాలం జరుగగా నొకనాడా యాయాశ్రమ ప్రాంతమందున్న రావిచెట్టునుండి యొక వికృతాకారముగల జీవి వచ్చి నమస్కరించి యిట్లనెను. మహాత్మా! నీ జప తీర్థముతో నా దోషం పోయినది. తాపము తగ్గినది. నేను కొంత సేపటికి దివ్య విమానములో యీ శరీరం విడిచి దివ్య రూపంతో పోదును. నీ జపమునకు గురూపదేశ మంత్రం తారకము గావలయును నారద మునీంద్రుడు రేపు వచ్చును నీవాశ్రయింపుమని ప్రోత్సహించి వెడలిపోయెను. నేనా నారద మునీంద్రు నాశ్రయించి మంత్రోపదేశం చేయుమని ప్రార్థించితిని.

ఆయన నన్ను చూచి నీకు తగిన గురుని చూపెదను. ఒక ముసలి బ్రాహ్మణుడు రామాయణ శ్రోత యీ దారిని పోవును. పట్టుకొని యాశ్రయించి యెంత మొరాయించిన వదలకుము. తారక మంత్రముపదేశించునని చెప్పి నారద ముని వెళ్ళిపోయినాడు, ఆయన మాట ప్రకారమా వృద్ధ బ్రాహ్మణుని విడువ పట్టు కొంటిని...దయతో తారక మంత్రముపదేశించెను.

ఆయన యెవరనుకొన్నావు నూరు యోజనాల సముద్రందాటి సీతాదేవిని దర్శించి లంకాదహనం గావించి శ్రీరామునకు సీతా చూడామణి నందించిన వాయు మహాదేవుని పుత్రుడు. నా గురుదేవుడాంజనేయ స్వామిగా నెరుగుమన్నాడు, ఆమె గ్రుడ్లు వెళ్ళబెట్టినది. ఎంతపని జరిగినది? ఆహా! నా భర్త దేవతాకోటి కందరాని మహా వేల్పులను దర్శించుటా? తారకమంత్ర ముపదేశమందుటా? యెంత మహాఫల మనుకొని హద్దులులేని సంతోషంతో నుండి యిది యిట్లయిన శ్రీరామచంద్రస్వామి దర్శన మెట్లబ్బినదని యడిగినది. నాకు మంత్రోపదేశం చేసిన తరువాత నాకు యీ మంత్రాధిష్ఠాన దేవత రామప్రభుని దర్శనం చేయించుము. ఇది నా భార్య శాసన మన్నాను దానికి నా గురుదేవుడానందించి "యీ నా యుపదేశించిన తారక మంత్రం యిన్ని కోట్లు జపింపుము. మంత్రసిద్ధియైన వెంటనే నా ప్రభుని నీయందను రాగం సీతాసమేతంగా గొనివచ్చి దర్శనమిప్పింద"నని వెళ్ళిపోయెను.

నేను దీక్షతో పగలు రాత్రులు విడువకుండా యన్నికోట్లు మహామంత్రం యోగనిష్ట ద్వారా జపించితిని. నా గురుదేవుడు ముందువచ్చి "నీకు మంత్రసిద్ధి యైనది. రేపు రామచంద్ర స్వామిని సీతా సమేతునిగా గొనివచ్చి చూపించెదనని చెప్పి వెళ్ళిపోయెను. మరునాడు నాపాలివేల్పులు సీతారాములు గురుదేవును నా యాశ్రమమునకు మెఱుపు మెఱసినట్లు తళుక్కు మనెను. వారువచ్చి నా యాశ్రమములో నిల్చి దర్శనమిచ్చి వరదానము చేసెను. నన్ను గొనివచ్చి యీ యాశ్రమములో నుండజేయమన్నాడు. నిన్ను రామ కథాగానము గ్రంథరూపముగా రెండవ వాల్మీకివై రచింపుము. నీకు శాశ్వత లోకవాస మిత్తునని మాయమయ్యెను.

ఇట్లు తన వృత్తాంతము పూస గుచ్చినట్లు భార్యతో చెప్పి తన వెంట నాశ్రమమునకు రమ్మని చెప్పెను. ఆమె పరమానందముతో యీ గాథవిని భర్త పాదములకు నమస్కరించి దీవించమని ప్రార్థించినది. అతడు తన కుడిచేతి నామె శిరమునబెట్టి "శ్రీరామచంద్ర ప్రసాద సిద్ధిరస్తు" యన్నాడు. భార్యాభర్త లిద్దరు గంగాతీరమున నున్న యాశ్రమమునకు ప్రయాణమైరి. ఈ విషయం గ్రామంలో ప్రాకినది. వారిపుణ్యమునకు మెచ్చుకున్నారు. వారివెంట కొంత మంది విరాగులు బయలుదేరినారు. తాము కూడా తరించ నెంచినారు. వారందరా శ్రమమును పెద్దదిగా చేసి యెండలు వానలు మీద పడకుండా చక్కగా తయారు చేసిరి. ఆ యాశ్రమములో నొక పూజా మందిరము. శయన స్థలము, భజనపరులకు, నుపన్యాసకులకు విశాల మండపము యివి యన్నియు నందే యేర్పరచిరి. వారు శ్రీరామ పూజాదీక్షలో కొనసాగుచు వానప్రస్థ జీవితములు సాగించసాగిరి. క్రమముగా తులసీదాసు మహిమ కాశీ నగరమంతయు వ్యాపించినది. అప్పటినుండి జనం తండోప తండములుగా రాసాగిరి. శ్రీరామనామ సంకీర్తనముతో మారు మ్రోగునట్లు సంచరించ సాగిరి.

తులసీదాసునకు గురుదేవుని దర్శన పవిత్ర స్థలమున యీ విగ్రహ ముంచి మొదట పూజింప తలపు గల్గెను. వెంటనే శ్రీరామ భక్తాగ్రేసరుడగు వాయునందనుని విగ్రహముంచి యర్చించసాగెను. ఆయన యట్లు విశేషఖ్యాతి పొందసాగెను. ప్రజలలో మెలకువ వచ్చినది. ఇది యిట్లు సాగుచుండగా సరస్వతీ ప్రసాదం

లభించినది. ఇదివరలో నారద మునీంద్రుడు, గురుదేవుడు శ్రీరామ ప్రభువు ముగ్గురు దీవించి యనుగ్రహించి వరమిచ్చిన కవితా ప్రవాహము వెలికి రాసాగెను. అక్కడనుండి శ్రీరామ రామాయణం తన భక్తికి తగినట్లు పోతడలతో వ్రాయుటకు ప్రారంభించెను విద్యార్థికులు, భక్తులు, విద్యాసక్తులు తులసీదాసు వ్రాయుచున్న రామకథా ఘట్టములు వినసాగిరి.

ప్రతిదినము రచించిన భాగములు పురాణముగా గానం చేయుటతో విద్యార్థికు లాయన కవితా ప్రవాహం మానస సరోవరంవలె రామచరిత్ర ద్వారా వెలికి వచ్చుచున్న దనుకొనసాగిరి. దానితో మహా భక్తుడు తులసీదాసు "శ్రీరామ చరిత మానస" యని తన గ్రంథమునకు నామకరణం గావించెను.

తులసీదాసు - గురుభక్తి

గోస్వామి తులసీదాసు మహా మహాతుగా భక్తిపరుడుగా జన్మం తరించి సత్తు జీవయాత్ర నడుపుటకు మూల కారణం తన గురుదేవుడగు శ్రీ ఆంజనేయ స్వామి గదా! తన గురుభక్తి ప్రకటించుటకు నిత్య సంకీర్తనం గావించుటకు భక్తి ప్రధానంగా సర్వదోషములు హరించునదియు, భూత ప్రేత పిశాచాదుల బాధలు పోవుటకు శ్రీరామచంద్ర కటాక్షముండుటకు సర్వలాభములు సర్వ కార్య జయం సంపాదించుటకు మహా మంత్ర యుక్తమగు స్తవమును నలుబది గీతములు (ఛందో బద్ధమగునవి) హనుమాన్ చాలీసా యను నామముంచి రచించెను. నాటినుండి నేటివరకు సమస్త ప్రజానీకం దానిని ప్రతిదినము గాని పర్వములందు గాని, బాధలలో నున్నప్పుడుగాని, కార్యఘనాథులు వలయునప్పుడుగాని భక్తితో హనుమంతు నారాధించుచు పారాయణము చేయుచుందురు. అట్లు చేసినవారలు తమ తమ కార్యసిద్ధు లందురు.

తన గురుదేవుని ప్రభావముతో గత మహాగ్రంథము "శ్రీరామ చరిత మానస" యను నామకరణముచేసి రచించినాడు. గురుదేవుడనుగ్రహించి యుప దేశము గావించిన తారక మంత్ర ప్రభావముతో తన జన్మ తరించినది. నన్ను యింత వానిగా చేసిన గురుదేవుని విగ్రహము యిప్పటికి కాశీక్షేత్రమున తనతి దూరంలో నుండజేసి జీవితాంత మర్చించుచుండువాడు. ఇప్పటికీ కాశీక్షేత్ర

దర్శనం గావించువారు తులసీదాసు విషయము యెరిగినవారు తులసీదాసును దర్శన మిచ్చిన మహా బలశాలిని దర్శింపక మానరు తులసీదాసు గురువరేణ్యుని దర్శనం పాప హరము.

పెక్కుమంది దర్శించి పూజించి తమ భక్తి ప్రపత్తులు చూపించెదరు. అట్టి మహా గ్రంథకర్త తన గురుదేవుని స్తోత్రముగావించిన విధానమందరు చదువుచు భక్తితో తన్మయు లగుచుందురు. కార్యసిద్ధికి నలుబది దినములు దినమునకు నలుబది సార్లు పఠించుదురు.

గురు గుణ స్తవము

రామ పూజారి। పర వుపకారి
మహావీర। బజరంగబలి।
సద్ధర్మచారి। సద్బ్రహ్మచారి
జ్ఞాన గుణసాగర। మాహవు జాగర్త।
శంకర సువన। సంకట మోచన।
కేసరీ నందన। కలిమల భంజన।
రాఘవమాతా। జయ హనుమంత।
ఆంజని నందన। అసురని కందనt
మంగళమూరితి। మారుతి నందన
జయ రణధీరా। జయరణరోర
జయ బలభీమా। జయ బలరామా॥

భావము: ఓ గురుదేవా! ఆంజనేయస్వామి! నీవు రామపూజా కార్యములో నిరంతరము నిల్చిన ఘనుడవు, పరోపకారము నీ సొమ్ము. నిన్నాశ్రయించిన వాడు మహా లాభమునందు నట్లు చేయు స్వభావముగలవాడవు మహా వీరుడవు. రంగమందు మహాబలమును ప్రదర్శించు శూరుడవు. ధర్మమును తప్పకుండా నడచుచు మహా విద్యలు వేదశాస్త్రములు సంపాదించినవాడవు. బ్రహ్మము నాశ్రయించుటకు మనస్సును నిల్పి దీక్షతో పర బ్రహ్మమును దర్శిస్తూండు చిరంజీవివి. జ్ఞానముపొందిన వాడవై సద్గుణముల జలమునకు సముద్రము స్థానమైన వాడవు. జాగ్రత్తతో నున్న రూపముగలవాడవు.

శివ ప్రదమగువాడా! సమస్త దుఃఖములు నశింపుచేయువాడా కేసరి కుమారా! నిన్ను స్మరించగా కలిదోషములు హరించువాడా! నామదూతా! గురుదేవా! హనుమంతతా! నీకు జయము! అంజనీపుత్రా! రాక్షస సంహారా! యుద్ధ రంగములో చలించని ధైర్యముగల స్వామి! యుద్ధమునందు గొప్ప నాదముచేయు వాడా! శత్రుభయంకరుడా! భీమ బలము గలవాడా! రామ బలమందిన దేవా! జయము జయము.

శ్రీ తులసీదాసకృత హనుమాన్మహిమాను వర్ణనము

మంజు మంగళ మోదమయ
మూరితి। మారుతి। పూత।
సకలసిద్ధికర కమలతల।
సుమిదిత రఘువర దూత।

భావము : గురుస్వామి! నీవు మృదువుగా నుండు మంగళ స్వరూపుడవు సంతోష మయమగు నాత్మతో నిండిన వాడవు, అట్టి దివ్య మూర్తివి కదా! మారుతీ! పవిత్ర చరిత్రగల ధీరా! నీ చేతిలో సకలసిద్ధులు గల్గియున్న సర్వలాభ మూర్తివి. వినయ వివేకములు గల్గి రఘువంశ స్వామికి నిత్యము దూత కృత్యము నడుపువాడవు నమస్కారము.

ధీర వీర రఘువీర ప్రియ
తిమిర సమీరకుమార్।
ఆగమ సుగమ సబకాబుకరు
కరతల సిద్ధివిచార్।

భావము : మహాధీరుడు ప్రతాపవంతుడు నగు రఘువంశ నాధునకు ప్రియాతి ప్రియమైన వాడవు హే వాయునందనా! చీకట్లను అజ్ఞానము వాయువు విసిరినట్లు దూరముగా తరుమగు శక్తివంతుడవు వేద వేదాంగములు సులభముగా నేర్చినవాడవు సమస్తములు దుర్లభమువు నున్న సమయ

ములో వాటిని సులభముగా జరిపించ శక్తివంతుడవు కరము నందున్న యుసరిక కాయవలే తృప్తిపరచువాడవు

సుఖమున మంగళమున సుగుణ
సరోరుహ భాను।
కరహుకాజనబ సిద్ధి
అవిహియే హనుమాన్।

భావము : సుఖమునకు సంతోషమునకు సంపదలకు కలువలకు చంద్రుని వలెను, కమలములకు సూర్యునివలెనో వికసింపజేయువాడవు నీవు. హృదయములో ప్రవేశించినంత మాత్రముననే సర్వకార్య సిద్ధులు సమకూర్చు మహా మహా! నీకు నమస్కారము.

సకలరాజ శుభ సమవు ఫల
సగుణ సుమంగళజామ।
కీరితి విజయ విభూతి ఫలి
హియ హనుమానహి ఆను॥

భావము :

నా గురుదేవుని మహిమ లచంనములు. ఒక్కసారి మెరుపువలే నా గురు దేవుడు హృదయంలో ప్రవేశించినవారికి సమస్తకార్యములు శుభములు జరుగుటలో సందేహములేదు. నమస్త జనుల కార్యములు ఫలము నొసంగునవియగును శుభ శకునములు నిత్యము కల్పించును. హనుమంతుని దలచినవారికి కీర్తి వృద్ధియగును. సర్వకార్యములందు జయము గలుగును ఐశ్వర్యము సమృద్ధిగా వారికి చేరగలదు.

శూర శిరోమణి సాహసమతి
సమీర కుమార్
మరలమితసభ సుఖ సంపదా
ముదమంగళావతార్॥

భావము :

నా గురుస్వామి శూరులలో ప్రముఖుడు అనగా అంతటివాడు లేడు, సాహస మాయన సౌమ్ము. ఎట్టి సంకట పరిస్థితులయిన నెదుర్కొని విజయం సాధించగల చొరవగల మహామనిషి. సమస్త దేవతాసభలయందు నా గురుదేవుని స్మరించువారై యుందురు. మంగళ ప్రదుడగువాడు. సంపదల నిచ్చువాడు. ఆ యవతారమూర్తిని ధ్యానించినవారికి సమస్త మంగళములు తప్పక సిద్ధించును. ఆయన సంపన్న ప్రదాయతయగు నీశ్వర స్వరూపుడుగాని సామాన్యుడు గాడు. అట్టి గురుదేవుని పాదపద్మములనే నాశ్రయించెదను. నా కాశీర్వాదములిచ్చి యోగ సంపదలు ప్రసాదించి నన్నుద్ధరించగల మహాప్రభుని సేవ జన్మ జన్మలకు నాకు లభించుగాక! నన్ను చేరవలసిన గమ్యస్థానం నా గురుదేవుడు జేర్చుగాక! నా నమస్కారములు.

శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ ఫలము

హనుమాన్ చాలీసా పారాయణం వలన వచ్చు ఫలితము పెద్దలు మహనీయులు యిట్లు వివరించినారు. శ్రీమద్రామాయణంలో నారు కాండములున్నవి. అందులో ముఖ్యము నెన్నదగినది సుందరకాండం. సుందర శబ్దమునకు అందమనియు, వానరుడనియు విచిత్రమగురీతిగా దలంచి వాల్మీకి సుందరకాండం మంత్ర శాస్త్ర యుక్తముగా బీజాక్షరములు కల్పించి కథను వ్రాసినాడు. అందలి కథా విధానమంతయు నీశ్వరాంశ సంభూతడగు హనుమంతుని ప్రతాప, పరాక్రమములు చాటుచున్నవి బైటకు మాత్రం హనుమంతుని విషయమైనను సుందరకాండ పారాయణం కొన్ని కొన్ని విధముల విధానములతో చేయువారి కాపదలు ప్రయోగములు భూత ప్రేత పిశాచ బాధ శత్రుపీడలు, దారిద్రబాధలు తొలగిపోవుట సత్య సమ్మతము.

అనాదినుండి సుందరకాండ పారాయణం నిత్య సంధ్యాది కృత్యముల వలే నిష్కామ్యముగా పెద్దలు చేయుచు నిరామయులై దీర్ఘాయంతో తేజస్సు గలిగి జీవించుట లోకవిధి, తమగు విషయం కఠిన దీక్షతో కార్యసాధనం గావించు కొనుటకు సప్త వర్గ పారాయణ మొక ముఖ్య విషయం. అట్టి మహామహిమగల

హనుమత్పరాక్రమ వర్ణనలతో నున్న సుందరకాండ పారాయణం చేసిన ఫలిత ముతో సమానమగు ఫలిత మియగలది "హనుమాన్ చలీసా" పఠనం.

ఈ గ్రంథం పఠించువారు బాధలనుండి విముక్తిపొంద దలచువారు వాంఛితములు తీరునట్లు కోరువారు దీనిని రోజునకు 108 పర్యాయములుతో నలుబది రోజులు చేసిన దీక్షాపరులకు జరుగని కార్యముండదు. తానున్న తావు వదలకుండా 108 సార్లు పఠించుట ప్రశస్తము త్రికాలం రోజులలో పఠించిన వారికి యోగక్షేమములు సదా నా గురుదేవుడు చూచి బ్రోచునని తులసీదాసు వర్ణించి రచించెను.

ప్రార్థనా శ్లోకములు

శ్లో॥ మనోజవమ్ మారుత తుల్య వేగమ్
జితేంద్రియమ్ బుద్ధిమతాం వరిష్ఠమ్
వాతాత్మజం వానరయూథముఖ్యమ్
శ్రీరామ దూతమ్ శిరసానమామి॥

శ్లో॥ ఆంజనేయమతి పాటలాననమ్
కాంచనాద్రి కమనీయ విగ్రహమ్
పారిజాత తరుమూలవాసినమ్
భావయామి పవమాన నందనమ్॥

శ్లో॥ యత్ర యత్ర రఘునాథ కీర్తనమ్॥
తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్
బాష్ప వారి పరిపూర్ణ లోచనమ్
మారుతిమ్ నమత రాక్షసాంతకమ్

శ్లో॥ అతులితబలధామం
స్వర్ణశైలాభ దేహం
దనుజవన కృశానం
జ్ఞాని నామగ్రగణ్యమ్

సకలగుణ విధానం
వానరాణా మధీశమ్
రఘుపతి ప్రియ భక్తమ్
వాతజాతమ్ నమామి॥

శ్లో॥ గోష్పదీకృత వారాశిం
మశకీకృత రాక్షసం
రామాయణ మహామాలా
రత్నం వందే! నిలాత్మజం॥

హనుమాన్ చాలీసా ప్రారంభము

శ్రీ గురుచరణ సరోజరజ
నిజమనముకూర సుధారీ।
వరణౌరఘువర విమలయశ
జోదాయకు ఫలచారీ
బుద్ధిహీనతనుజానికై
సుమిరౌంప వనకుమార్॥
బలబుద్ధివిద్యాదేహుమొహి
హర హులక వేశవికార్॥

భావము :-

నా త్రిలోక పూజ్యుడగు గురుదేవుని పాదపద్మములాశ్రయించి యా మహానుభావుని పాద సంబంధమగు దుళించే నా మనస్సుయను యుద్ధమును నిర్మలముగా నుండునట్లు చేయుటకునై యారజమును పుచ్చుకొని రుద్ది నాలోని కల్మషమును పోవుటకు నిత్యము ప్రయత్నించెదను. దానితో నా దోషములు నశించిపోవును గదా!

ఆ పిమ్మట నా జీవితమునకు వలసిన పురుషార్థములు పుట్టినది మొదలు

చివర వరకు పొందదగిన ఫలితములు అనగా ధర్మముతో నడచుట మనస్సునందు కోరుకొని న్యాయ సమ్మతమగు కోరికలు లేవనెత్తుట వాటిని పొందియనుండు లాభముల ననుభవించుట, చివరకు జీవికి వలసిన ముక్తిని పొందుట యివియన్నియు ప్రసాదించు శ్రీరామచంద్రుని గుణనామ కీర్తనములు వర్ణన చేయదలచితిని.

నాలోని మలినములున్నప్పుడు శ్రీరామప్రభుని దర్శించగలనా? నా మలినములు గురుదేవుని పాదరజముచే పోగొట్టుకొని ధన్యుడనగును. స్వచ్ఛమగు కీర్తితో ప్రకాశించు నా ప్రభుని దర్శించుటకు ముఖ్యకారణుడగు హనుమంత గురుదేవు నాశ్రయించెదను.

నేను గతములో యెన్నెన్నో దోషము లాచరించితినని యా దోషములకు ఫలితముగా ఈ శరీరము ధరించితిని. యిప్పుడు తెలిసికొని గురుస్వామి దయ వలన చీకటిపోవగా సన్నని వెలుగుతో బాటను చూచుచున్నాను. అందులకే పవన కుమారుడై యాంజనేయస్వామిని సదాభజించి తరించెదను. ఆయనయే నాకు బలము ఆయనయే నాకు బంధువు. ఆయనయే నా కోర్కెలు తీర్చు మహాదాత, నేనాయనను నమ్మియుంటిని, నా యజ్ఞానము నశింపుజేసి జ్ఞానదీపమును వెలిగించిన కారణమున నాలోని వికార గుణములు సమస్తము నశించినవి. వాటి వలన వచ్చు బాధలు, దుఃఖములు పటాపంచలైనవి. ఆ గురుదేవు నాశ్రయముతో సమస్త దుర్వికారముల నశించిపోవుగాక! యని వర్ణించెను.

చౌపాయి

(1) జయ హనుమాన!
జ్ఞానగుణసాగర!

జయకపీశ! తిహాలోక
ఉజాగర॥

ఆంజనేయస్వామీ! నీకు జయము! జయము! నీవు హనుమంత నామముతో ప్రసిద్ధి పొందిన బలశాలివి, నీవు నీ బాల్యము నందే యనగా జననకాలము నందే యాకలిగొననివాడవై యుదయిస్తున్న సూర్యుని ఫలముగా భావించి గగనమునకు యెగిరిపోవుచుండగా నడ్డువచ్చిన వారిని నిర్లక్ష్యముగా గెంటిపోవుచుండ యింద్రుడు వజ్రాయుధముతో పవడమీద కొట్టగా హనుతు నొక్కుడు పడగా నాటినుండి యీ బిరుదుతో హనుమంతుడవైన స్వామీ! నీకు జయము.

నీవు మహాజ్ఞానము గలిగిన వాడవు, నీ హృదయములో నిత్య ప్రకాశుడగు శ్రీరామప్రభుని నిల్పుకొన్న సుగుణమూర్తివి హే వానరవీరా! ముల్లోకములలోన ప్రకాశవంతమగు కాంతులు నిండి వెల్గుచున్నవి నీ ప్రతాపము శాశ్వతమై శోభించి మమ్ము తరింపజేయుగాక!

(1) రామదూత! అతులిత బలధామా!
అంజనిపుత్ర పవనసుతనామా॥

భావము :-

హేరామదూతా! గురుదేవా! నీవు రామచంద్రుని సందేశమును తలదాల్చి సంచరించు మహానుభావుడవు, నాడు శ్రీరామచంద్రుడు సీతాన్వేషణము చేయుచు పంపా సరోవరప్రాంతము నందుండగా నీ సహజకుండలములు గుర్తించిన రామ ప్రభువునకు సుగ్రీవునితో సఖ్యముగూర్చి దూతకృత్యమును చక్కగా నెరవేర్చిన వాడవు. ఆ పిమ్మట సీతాదేవిని వెదకు వారులలో ముఖ్యుడవని గ్రహించి గదా నీకు శ్రీరామముద్రికను యీయుతేదా? నీవు యెంత కష్టము సహించి మహా సముద్రమును నూరు యోజనముల దూరము యోగ మార్గమున దాటి సీతను

దర్శించి లంకా దహనము గావించి మహావేగముతో తిరిగి సముద్రం దాటి వానర వీరులను కలియలేదా! వారితో సీతాదేవి చూడామణిని రామునకిచ్చి వారిద్దరకూ దూత కృత్యము నెరవేర్చిన మహాఘనుడు.

నీ బలమును యెవరు వర్ణించగలరు? నీ బలమును గుర్తించినవారు యింద్రుడు, దిక్పాలురు, శ్రీరామచంద్రుడు, మైనాకుడు, ఛాయాగ్రహము, లంకిణి, రావణ బలగము, అక్షయ కుమారుడు, ఇంద్రజిత్తు మొదలగువారలే ఎరుగుదురు. వాయుదేవుని తనయుడవన్న విఖ్యాతి నిలబెట్టినవాడవు. నీ ఆంజనేయుడను విఖ్యాతిగన్న పుణ్య పురుషుడవు నీ తల్లి యంజనాదేవి బ్రహ్మచర్య దీక్షలోనుండగా వాయుదేవుడు శివతేజము వాపి గర్భమున ఫలరూపముగా నందించ జన్మించిన కారణజన్ముడవు. నీవు నిజముగా శివాంశచే పుట్టినవాడవు.

నీవు వాయునందనుడవు. వాయువు నిన్ను నీ తల్లి యంజన గర్భమున నుంచి నిన్ను కుమారునిగా నభిమానించినవాడు. నీకు వజ్రాయుధం దెబ్బ తగులగా నిన్ను సమస్త ప్రపంచము దద్ధరిల్లు వాయు దిగ్బంధనము చేయడా? కుమారునిపై ననురాగముంచలేదా? యట్టి పవనునకు కుమారుడవు పావనీ! నీకు నమస్కారము.

(3) మహావీర విక్రమబజరంగే
కుమతినివార సంతుతికే సంగే॥

ఓ గురుదేవా! నీవు మహాపరాక్రమ వంతుడవు. నీ పరాక్రమము ఎవరు వర్ణింపజాలరు నిన్ను బ్రహ్మాదిదేవతలు స్తుతింతురు. సీతాదేవికి విశ్వరూపము చూపిన బలపరాక్రమములు ప్రకటించి యెట్లున్నావు తల్లీ! నిన్ను యీ సముద్రమును దాటించి నూరు యోజనములు గాదు లక్షయోజనములైనను గొనిపోవగలనని ధైర్యము చూపించిన మహా ప్రతాపమూర్తివి. నీ వీరత్వము యెవరు పొగడ

గలరు? నిన్ను దేవతలు పరీక్షలు పెట్టి సురసను పంపలేదా? ఆమె నోరుతెరిచి నిన్ను మ్రింగబోవగా నామె శరీరమును మించిన శరీరము పెంచగా నామెయు పెంచినది. ఆమెను మించి నీవు పెంచలేదా? ఇవరకు దేవమాయను ఎని నమ్మి సూక్ష్మరూప ముతో నామె శరీరములో దూరి ఇవలకు వచ్చిన నీ వీరత్వము యెవరికి గలదు? నీ వీరవిభవము వర్ణించగల సుద్ధండులు లేరు.

యుద్ధములో నీ వీరక్రమము వర్ణించగలరా? నీవానాడు లక్ష్మణుడు మూర్ఛలో మునిగినప్పుడు విభీషణ, జాంబవంతాదుల ప్రోత్సాహముతో సంజీవి గొనిరా బయలుదేరలేదా? మారీచ కుమారుడు కాలనేమి నిన్ను మోసగింప చూడ లేదా! అది యట్లుండ నిన్ను చంపుటకు జలాశయము వద్దకు పంపలేదా? అందున్న భయంకర రూపముండియున్న మొసళ్ళను మ్రింగనీయకుండా నీ శక్తితో వాటి నీవల బడవేయలేదా? దుర్మార్గులను దండించుటలో జంకు లేకుండా నిల్చినవాడవు. దురాగతులను నివారించు శక్తివంతుడవు.

నిన్నారాధించుచు శ్రీరామ నామము గానము గావించువారలకు వెంట నిలబడి, వెన్నుదట్టి రక్షించు ఫలదాతవు. జగదీశుడవు. సమస్త శక్తులు నిన్నాశ్ర యించు వారల కొసగు పుణ్యమూర్తివి. పుణ్యాత్ములగు వారివెంట నిలబడి వారి కూడగా శ్రీరామచంద్ర దర్శనము గావించు మహానుభావుడవు.

(4) కంచనవరణవిరాజ సువేశా.
కానవకుండల కుంచితకేశా

భావము :

నీవు జగన్నాథమూర్తిగా నెరుగుదును. నీ శరీరకాంతులు సహస్ర సూర్యులు వెల్గునంత దూరము వ్యాపించు తేజోమయ రూపము వాడవు. అనగా నీవు బ్రహ్మతేజముతో నిండియున్న పూర్ణరూపుడవు. పరబ్రహ్మము నీయందే

యున్నట్లు నీవు హృదయం చీల్చి చూపించిన తేజస్స్వరూపుడవు. నిన్ను సామాన్యులు గాంచగలరా. విశేష తపోవిభవములతో నున్నవారలు కూడ చూడలేరు. నా పుణ్యముకొలది నిన్నాశ్రయించు బలప్రయోగం నాకు గలిగినది. నీ దివ్య రూప దర్శనం నుపదేశించదలంచు దయాకిరణం నామీద ప్రసరించిన మహానుభావా! నమస్కారము. నిన్ను భక్తాత్మ విధులుగాని తర్కింపజాలరు.

నీవు స్వయంగా ప్రకాశించు మూర్తివి. నానావిధములగు వేషములు ధరించి లోకమందలి భక్తుల నుద్ధరించు మహనీయుడవని యెరిగితిని. నీవు జన్మతో దివ్యకుండలముల ధరించిన ప్రభుడవు. నీ కుండలములు నీ దివ్య రూపం యెవరు చూడగలరు? నాడు సుగ్రీవుడు నిన్ను దూతగా పంపినప్పుడు మారు వేషముతో రామలక్ష్మణులను దర్శించలేదా? వారితో రాజనీతి ధర్మసూత్రములను తెలిపి వారితో సంతోషించిన నీ పాండిత్యమునకు రామచంద్రస్వామి నిన్ను గ్రహించలేదా.

నీ ప్రభువునకు మాత్రమే కనిపించిన కుండలములు చూచి యేమన్నాడు శ్రీరాముడు. నీవు మారుతివేషముతో నన్ను దేవతామూర్తివిగాని సామాన్య వానరుడవుగావు. నీ వెవరవని ప్రశ్నించలేదా? నీ మకరకుండలములు యితరుల కనుపించినవా? దేవదేవుడు నిన్ను గ్రహించి చేబట్టినవాడు. విచిత్ర కాంతులు జిమ్ము కేశ పాశముగల స్వామివి నీవనెను.

(5) హాథవజ్ర అరుధ్వజావిరాజై।
కాంధేమూంజ జనేవూసాజై॥

భావము :

ఓ వానరస్వామీ! నీవు బాహ్యమునకు వానరరూపముగాను నున్నావు గాని జీవులలోని చంచల మర్కట స్వభావముల వారిని శిక్షించియో రక్షించియో దగ్గరకు చేర్చగల దయామయుడవు. నీ బాహువులు వజ్రముతో సమానము.

నీ హస్తకాడనం తగిలిన మాత్రమున యెందరు బలవంతులగు రాక్షసవీరులు యుద్ధములో మృతిచెందలేదా? నీ చేతిలో రామధ్వజమున్నది. నీవు రథముగా రామరావణ యుద్ధములో నుండలేదా? నీ చేతిలో రామధ్వజమును రథమున కున్నట్లు ధరించి సంచరించలేదా? నీ చేతిలోని ధ్వజం చూచే శత్రుసైన్యములు వానర వీరుడు హనుమానుడని గ్రహించి ప్రాణములు వదలిపెట్టలేదా? శ్రీరామ ధ్వజం సామాన్యమా?

నీ చేతిలోని ధ్వజం భూమాకాశములునుండి నిలబడినదిగదా! ఆ ధ్వజ మోంకార నాదం చేయుచు మహా శబ్దమునకు శత్రువులు గుండెలవరిపోవగా మహా శక్తులు హొంగిపోవగా శ్రీరామ పరబ్రహ్మ మధ్య నింపచేసిన మహా శక్తిశిఖామణివి నీవు బ్రహ్మచర్యదీక్ష పూనినవాడవు. పర కాంతలను మాతృదేవతలగా దలంచి పూజించు బ్రహ్మచారివి నీవు ధరించిన బంగారు జందెములు యెవరు దర్శింపగలరు? వాటిని దర్శించిన బంధనములు తొలగిపోవా? నీవు కాపాడవా? గాఢమగు బ్రహ్మ చర్యమునకు నీవాదర్శమూర్తివి జగదీశుని సన్నిధిలో హృదయమర్పించిన ధన్యుడవు.

యజ్ఞోపవీత సీక్షబూని హృదయమగు మహోద్రవరిమును, పరబ్రహ్మ మను యగ్నిదేవునియందు హోమము చేయగా దీక్షగా జందెములు ధరించిన పావనమూర్తివి. నీకు పదే వదే నమస్కారములర్పించెదను కటాక్షింపుము.

(6) శంకరసువన కేసరీ నందన
తేజ ప్రతాప మహాజగవందన॥

భావము :

నీవు శంకరుడవు శం యనగా శుభమగు కల్గజేయు స్వామి. శంకరుడ వందురు నిన్ను దలచినవారికి సమిస్త శుభములుగల్గును. ఏ యశుభములుండవు. నీవు శివస్వరూపుడగుటచేతనే యింద్రాదులు నిన్ను జయించలేక పోయినారు.

చిరంజీవివై యున్నావు. నాడు శంకర తేజమును వాయుదేవుడు వస్త్రపుటములో నుంచి యంజనాదేవికిచ్చిన కారణమున నీవు శంకరుడవు. అంజనాదేవి వానర ప్రభుడగు కేసరికి పత్నియగుటచే నీవు కేసరీ నందనుడవైనావు. నిన్ను గర్భములో ధరించిన యంజనయున్న పర్వతరాజు నీ స్వరూప భారం మోయలేక క్రిందకు కూలబడలేదా? నేను ఈ భారం మోయలేననలేదా? నీ భారం యెంతో యెవరు గణించగలరు?

నీవు తేజోమూర్తివి నిన్ను కన్నెత్తి ఎవరు చూడగలరు? నీ ప్రేమ యెవరు గ్రహించగలరు? నీ ప్రతాపం యెంత గొప్పది. నాడు సుగంధ పుష్పములకు నీ తమ్ముడు భీమసేనుడు పోవుచుండగా, ఎంత వించేదిసి నువ్వు నీ తమ్ముని యందెంత ప్రేమ చూపినావు. వృద్ధ వానర భయంకర రూపము దాల్చి దారికడ్డుగా పరుండలేదా? బలగర్వంతో పోవుచున్న నీ తమ్ముని గ్రహించి కదలలేనట్లు పరుండ తప్పుకొమ్మన్నాడు గదా! నీవు యిచ్చిన సమాధానము యెంత గొప్పది. ముసలి వానరుడను నీవు తోకవు తప్పించుకొని పొమ్మనలేదా?

దానితో నాతడు చేతితో నెత్తబోవ తోక క్రింద చేతిని నొక్కి రానీయక పోగా గ్రహించి నిన్ను దేవతామూర్తిగా పొగిడినాడు! అప్పుడు నిజరూపముతో తమ్మునెదుట నిల్చి దీవించి పంపిన ఘనుడవు. ప్రపంచమునందలి ప్రజలందరి వలన నుతులు పొందుచుండు సకలజనులకు పూజనీయమైన మూర్తివి గురువరా! నా సాష్టాంగ వందనము.

(7) విద్యానానగుణీ అతిచాతుర।
రామకాజకరి వేకో అతుర॥

భావము :

నీవు నేర్వని విద్యలేదు. నీ విద్యాభ్యాసము విచిత్రమైనది. సకల వేద శాస్త్రములు బోధించగలిగెన మహా తేజోమూర్తి సూర్యభగవానుడు. ఆయన

నిత్యము సంచారము చేయువాడు. ఉదయ పర్వతమునుండి యస్తగిరి వరకు సంచారముచేయు గురువువద్ద యెట్లు విద్య నేర్చుకొన్నావు స్వామీ! ఉదయగిరి నొకకాడ యస్తగిరి మీద నింకొక కాలుపెట్టి నీ చెవిని గురుదేవుడగు సూర్యుని సమీపమున నుంచి వశుర్వేదములు ఆయుశాస్త్రములు యితర దివ్యకళలు కష్టపడి సంపాదించిన దిట్టవు నీవు వ్యాకరణములు నేర్చిన ఘనుడవు. సద్గుణములన్నియు నీ సొమ్ము నేర్పరితనము నీ యందే యున్నది. నీకు చతురోపాయములు చేతిలో నిమ్మపండు వలెనున్నవి. ఎవడు నిన్ను ధ్యానించినవానికి సమస్త విద్యలు చాతుర్యము, సాహసము, ధైర్యము, బలము సమస్తరోగ నివారణము భూత ప్రేతాదుల భయ రాహిత్యము గల్గించు భక్త చింతామణివి.

నీవు శ్రీరామ భక్తాగ్రేసరుడవు. నీ యంత విశ్వాసముగల స్వామి భక్తి పరుడు జగములందెవరున్నారు. నీ విశ్వాసము, స్వామి భక్తిని ప్రభువు నెంతగా నానందపరచినదో నిన్ను కౌగలించుగొని తనలో కలుపుకొన్నాడు. అందుచేతనే రఘువరదాన బిరుదమందింప ఘనుడు ఎవరికీ బిరుదు వచ్చును. రావణుని కొలువులో నీవు చెప్పిన సందేశ వాక్యములలో నెంత చాతుర్యమున్నదో రసజ్ఞులగు వారికే తెలియగలదు.

అంతటి పరాక్రమశాలిని నవలీలగా తృణీకరించిన నీ రామభక్తి మహిమ శేషుడుగాని చతుర్ముఖుడుగాని వివరించజాలడు. శ్రీరామనామ సంకీర్తనమే లోకము లందు గానించినను నీ చెవినిబడును. నీ వచ్చటనే యుందువని మహామునులు వచించెదరు.

(8) ప్రభుచరిత్ర సువివేకోరసియా।
రామలఖన సీతామనబసియా॥

భావము :-

నాడు నాకు దర్శనమీయబోవు సమయములో నెక్కడున్నావు? కాశీ నగరములో షద్రాహ్మణుని యింట జరుగుచున్న శ్రీరామ చరిత్రము పురాణ

ముగా సాగుచుండగా ముసలి బ్రాహ్మణ రూపం ధరించలేదా? విచిత్ర వేషములు లోకములందలి వారు వెరుగకుండా సంచరించు సత్యమూర్తివి. ప్రారంభమునుండి యీశాన్యదిశలో గూర్చుండి పరమానందంతో ప్రభువరుని చరిత్ర మాలకించలేదా? నేత్రాల నుండి కన్నీరు బొటబొట కార్చలేదా? నీ విషయము నేను చూడలేదా? నాకు తెలిసినది. రామకథలోని సంతోషం హృదయోత్సాహం నీకు తెలిసినట్లు యెవరు తెలిసికోగలరు? అందుచేతనే నిన్ను రామ కథామృతరసము నిరంతరం పావనం చేయు వాడవని స్తుతింతురు.

నీవు రసం త్రాగితాగి మహానందంతో సగము మూసిన నేత్రంలలో మత్తుగా చిందులు త్రొక్కుదువు. రామ కథానంలోని మాధుర్యము తన్మయత్వ కారణము నీకు పూర్ణం తెలియుట చేతనే నీ వంటి రామభక్తి పరుడు యెవ్వడూ లేడని ప్రపంచఖ్యాతి సంపాదించుకొన్నావు. నీ హృదయములో సీతారామ లక్ష్మణులకు నివాసము గల్పించి యుంచుకొన్న స్వామి భక్తపరుడవు, శ్రీరామునితో సంగ్రామము నారదుని మునీ కల్పింపబడినది గదా! ఆ రాజును వదలమన్న వలదనిలేదా? నా ప్రాణము లిత్తునుగాని వదలనని స్వామితో ఢీకొన్న వాడవు.

నీకు యెవరు బలమన్న రాముడన్నావు నేనేకదా నీ బలమైన నన్ను తిరస్కరించెదవా? నీ మాట సాగదనగా రామా! నా హృదయములో సీతారామ లక్ష్మణులున్నారని హృదయం చీల్చి చూపిన ఘనుడవు రామదాస స్వామివి, నీ కనేక వందనములు.

(9) సూక్ష్మరూపధం సియహిం దిఖావా
వికటరూప ధరిలంకజరావా॥

భావము:-

శ్రీరామచంద్రుడు వనవాసము చేయుచుండ రావణుడు సీత నపహరించగా సుగ్రీవునితో సఖ్యము చేయించిన ఘనుడవు. సీతను వెదకుటకు నలు దిశలు పంపిన వానరవీరులలో నీవు ప్రముఖుడవు కదా? దక్షిణదిశలో రావణుని

నివాసమని నిన్ను విశ్వసించి కార్యసాధనము గావించువారిలో ఘనుడవని రామ ప్రభుడనుకొనెగదా! నీ కంగుళీయక మిచ్చినాడు. నీవు సామాన్యుడవా? యనేక రూపములు దాల్చగలవు, అనేక శక్తులు ప్రదర్శించగలవు అనేక గమనములుగా నడువగలవు. నీవు ధరించిన యన్ని రూపములలో సూక్ష్మరూప మెంత గొప్పది. లంకానగరము ప్రవేశించినప్పుడు యే రూపముతో నున్నావు? లంకిణి మహా శక్తివంతురాలు గాన నిన్ను కనిపెట్టినది. వెంటనే యా సూక్ష్మ రూపము వదలి భీమరూపం ధరించి దానిని జయించలేదా?

అక్కడనుండి సీతను వెదకుచు దోమువంటి సూక్ష్మరూపమున గదా! లంకలో సీతను వెదుకనారంభించితివి. ఆకు ఆకు మధ్యను సీతాదేవియున్న యశోక వృక్షముక నుండి పడులకు గానరాకుండా మసలలేదా? సీతాదేవి నిన్నను మానించునని సూక్ష్మరూపముతో గద రామకథాగానమారంభించినావు. ఆ సూక్ష్మ రూపముతోనే సీతామాతృ దర్శనము గావించుకొన్న ఘనుడవు నీవు బహురూప ములు ధరించగలనన్న దానికి నీ దర్శనము వినుడు రాక్షసులు చుట్టుముట్టినారు.

నీ వాలమునకు నిప్పంటించినారు. నీవప్పుడే రూపముతో నున్నావు? వికటరూపము ధరించలేదా? నీ భయంకర రూపమునకు లంకానగరమంతయు గడ గడలాడలేదా? గురుదేవా! నీ మహిమ లెవడెరుగును? లంకాదహన కార్యమెవడు చేయగలడు? నీవద్భుత పరాక్రమమూర్తివి! ప్రభో! నీకు నమస్కారము.

(10) భీమరూపధరి అసుర సంవారే!
రామచంద్రకే కాజసంవారె॥

భావము :-

నీవు భయంకర రూపము ధరించగల సామర్థ్య మున్నవాడవని నీ చరిత్రయే చెప్పును. కాలనేమి యను వాడు నిన్ను మోసగించి మాయాముని వేషముతో నాశ్రయము కల్పించినాడు గదా! వానిని నమ్మి నీవు ముందు వానికి పాదాక్రాంతుడైనావు. నిన్ను సంహరించి రామకార్యము భగ్నము గావించ

రావణుడు పన్నిన పన్నాగముగాన యందు చిక్కుపడితివి. దాహమనగా నీకు యీ పెద్ద మొసళ్ళున్న చెరువులో నీరు త్రాగమని పంపించలేదా? నిన్ను మొసలి రూపముతోనున్న యప్సరస పట్టుకొన చేతితో పట్టు విడిపించుకొని బయటకు పడవేయ నిజరూపమందినది గదా! తన చెలిక త్తెలకుగూడ శాపం విడిపించి నీకు కాలనేమి వృత్తాంతము చెప్పినది గదా! అప్పుడు నీ చాతుర్యము గమనించదగినది.

వాలి వద్దకుపోయి ''గురువర్యా! దాహము తీరినది, మీ ఋణము తీర్చుకోలేను, బహుమతిని గ్రహింపుడని యెంత గ్రుద్దు గ్రుద్దినావు. వాని మాయా వేషముల కాటగట్టించినావు, వికృతరూపుని కాలనేమిని భీమ రూపముతో సంహరించలేదా? ఎంతమంది రాక్షసవీరులను భయంకర రూపంతో సంహరించినావు. నీవు నా పుణ్యముకొలది గురుదేవుడవైనావు నీ మహాశక్తులు, నీ యోగబలము, బ్రహ్మచర్య వ్రతము నెవరు బూనగలరు? వాటి నెవరు నిగ్రహించగలరు, స్వామీ! నీవు రామచంద్ర ప్రభునకు రథముగా నున్నవాడవు.

అనగా నీ శరీర రథములో మహావీరాగ్రణి ధనుర్ధారియగుట, రామ ప్రభుని ధరించి స్థానముంచి, నిరంతర మారాధించు పరమోత్తమ పుణ్య ప్రభుని ధరించి స్థానముంచి, నిరంతర మారాధించు పరమోత్తమ పుణ్యమూర్తివి. నిన్ను నిల్పుకొన్న దయామయమూర్తివగు నీకు వేనవేలు నమస్కారములు.

(11) లాయసజీవన లఖనజియా యే!
శ్రీ రఘువరహరాషి ఉరలాయే॥

భావము :-

ఓ ఆంజనేయ ప్రభూ! నీవు లక్ష్మణ జీవనము యిచ్చిన నెరదాతవు, నీవంటి స్వామిభక్తి పరులున్నారా? ఇంద్రజిత్తు ఘోరమగు బాణము ప్రయోగించి లక్ష్మణుని మూర్ఛ గావించినాడు గద! రాముడు తన తమ్మునికి వచ్చిన కష్టమునకు మహా విచారముతో నున్నాడు. తన తమ్ముని బ్రతికించుటకు నుపాయము తెలియక బాధపడుచున్నాడు. ఆ సమయములో బలవంతుడు వృద్ధుడగు జాంబవంతుడు

రాముని చూచి, ద్రోణగిరిమీద సంజీవి తెచ్చిన బ్రతుకునన్నాడు. ఆ మాటలు విని తెల్లవారులోపున ద్రోణగిరిమీద సంజీవితెచ్చు సమర్థుడెవరని వారిలో వారు తర్కించుచుండిరి. రామ సేవా ధురంధరుడు! హనుమంతుడు దానికి సమర్థు డన్నాడు గద! వానిని పంపమన్నాడు. రామాజ్ఞతో పరుగుమీద బయలుదేరినాడు.

దారిలో యెన్నో చిక్కులు దాటి ద్రోణగిరి జేరినావు గద! నీ సాహసం వర్ణింపతరమా! అందులో సంజీవి యేదియో తెలియక వెంటనే ద్రోణపర్వతమునే చేతిలో పెట్టుకొని బయలుదేరి వచ్చిన మహావీరుడవు గురుదేవా! మహాప్రభలతో వెళ్లొందుచున్న పర్వతమునుచూచి సూర్యోదయమైనదని బాణమెక్కు పెట్టబోవగా యది ద్రోణాద్రియనీ చెప్పలోన నీవు వచ్చి గిరీంద్రము నుంచినావు. సంజీవిని జాంబవంతుడు గ్రహించి లక్ష్మణుని బ్రతికించిన వాడవు. నీవంటి వాడున్నాడా? శ్రీరామచంద్రమూర్తికి హృదయానందము కల్పించినవాడవు.

నిన్ను చూచి రామప్రభువు "నా సోదరుని బ్రతికించి దుఃఖము పోగొట్టిన నీవు నా సోదరులలో నొకడనెను యని తన యనురాగము వెల్లడించు నట్లుండి హనుమాన్ దేవా! నిన్ను యెట్లు పొగడగలను? నా హృదయము నీ కర్పించి నిన్ను సేవించినవారికి మరణ భయములు లేకుండా సంజీవిగా నుందుపని నా నమ్మకము.

(12) రఘుపతికి కిన్హీ బహుతబడాయీ!
కహా భరత సమతుమ ప్రియ భాయీ॥

భావము :-

నీవు రామచంద్రప్రభుని ప్రశంసలనెట్లు పొందినావో దేవతలు కూడ పొందజాలని విధముగా పొందినావని నేననుచున్నాను. రామచంద్రప్రభుని సేవించుటకు నీకన్నగాని నీ వెనుకగాని యెవరైనా నిలబడినారా? నీవు ప్రభుని వలన పొందిన ప్రశంసలు యెన్ని యున్నవో నేను వర్ణించుచున్నాను. సుగ్రీ

వునిలో సఖ్యం చూపించినావు సీతాన్వేషణంతో ముందడుగు వేసి అంగదమైంద ద్వివిద జాంబవంతాదులతో దక్షిణపు దిశకు ప్రయాణముగాలేదా? నిన్ను విశ్వాస పాత్రునిగా దలంచి చేతియుంగరం నానవాలుగా నీకే యీయలేదా? నీ యంతవాడు లేడని ప్రశంస పొందలేదా? నూరు యోజనములు సముద్రందాటి సీతాదేవి క్షేమం గుర్తించుటలో ప్రముఖత్వం పొందలేదా? లంకాదహన కార్య మెవరు చేయగలరు? సీతాదేవి చూడామణిని మరల రాముని కందీయలేదా?

ఇట్లు సీతారాముల సేవయందే నిమిడియున్న నీ దీక్షను ప్రశంసింపక రాముడుండునా? లోతు గుండెగల రామచంద్రస్వామి యితరుల హృదయం లెరుగునుగాన నిన్నే నియమించి నీ వలన తన కార్య సాధనం గావించుకొని తృప్తి చెంది నిన్ను ప్రశంసించినాడు అట్టి జగదీశుని ప్రశంసల నందుట సామాన్యులకు కాదుగదా. దేవ గణమునకు కూడ తరంగాదని చెప్పవచ్చును. నీవు మంగళ దేవతవు. నిన్ను స్మరించును. ధ్యానించినను శరణువేడినను సమస్త శుభము లొసంగు వరదాతవు.

నిన్ను రాముడు పరమనిష్ఠతో సోదర భక్తిని స్వార్థం వదలి ప్రకటించి యున్నాడన్న పోలికతో. భరత సమాన గౌరవం నీకిచ్చియున్నాడు. రాజ్యంవదలి యన్నగారు ధరించిన రీతిగా వస్త్రాదులు ధరించి, అన్నను చూచువరకు నేలపై పరుండి భోగములు వర్జించిన కఠిన దీక్షాశాలితో సమముగా నిన్ను ప్రశంసించి నాడు.

(13) సహసవదని తుమ్హరోయశగావై:
అసకహి శ్రీపతి కంఠలగావై॥

భావము ;-

ఓ ఆంజనేయస్వామీ! నీవు వేయి ముఖములతో సంసుతుల పడసినావు. అనగా శేషుడు వేయి ముఖములవాడు తన ముఖములతో నిన్ను పొగడుచుండును. అక్కడకు తృప్తి పొందుటలేదని భావము. నీ మహిమను కోట్లాది దేవగణములానాడు సూర్యబింబమును కబళించబోయినప్పుడు గ్రహించలేదా? వజ్రాయు

ధంతో నిన్ను యింద్రుడు కొట్టగా, నీవు పర్వత పార్శ్వంలోపడి పోవగానే తండ్రి యది విని నిన్ను మీ గుహకడకు గొనిపోయి యందు నిల్పి తన చలనం మాని యున్నడలేదా? సమస్త లోకములు వాయువు బంధనంతో గడ గడ లాడిపోయి బ్రహ్మదేవు నాశ్రయించలేదా? బ్రహ్మ యింద్రాదులను వెంట బెట్టుకొని నీతండ్రి నిన్ను యొడిలో పెట్టుకొని కూర్చున్న స్థలంనకు వచ్చినారుగదా! వారందరు నీ తండ్రిని స్తవములను గావించినారు. నిన్ను మించి నా కెవరక్కరలేదని వారిని నిర్లక్ష్యం చేసినాడు.

వారందరు నీ తండ్రిని బ్రతిమాలి నీ తండ్రితో నిట్లన్నారు. నీవు యింత మందికి ప్రాణధార మవ్వగద! నీవు లేకున్న సృష్టిసాగదు. సడువదని యనగా మీరందరూ నా కుమారునికన్న యెక్కువగాదు నేను నా చలనం సాగనీయను పొండనగా, వారందరు వారి వారి యాయుధములతో మరణం లేకుండా వరమీయ లేదా? నిన్ను నీ తండ్రి రక్షించినప్పుడు సహస్రవదనములతో స్తవములు గావించి నారు.

నీవు శ్రీరామచంద్రుని యాలింగన భాగ్యమెందిన మహానుభావుడవు. నీ కన్న ధన్యుడు లేడు. నిన్ను నేను సదా ధ్యానించి తరించెదను. పరమున నీవు శ్రీరామప్రభు మందిరమునకు చేర్చగల నా యధిదేవతవు.

(14) సనక సనాదిక బ్రహ్మాదిమునీశా।
నారద శారద సహిత అహీశా॥

భావము :-

మహానుభావా! కపీంద్రా! జగదేకవందితనామా! నీవు సనక సనందన సనత్కుమార సనత్సుజాతాదులు యెవని దివ్యమహద్వారమునకు ప్రవేశం ముందు నీ యనుజ్ఞపొందవలసి నయంత మహానుభావుడవు. బ్రహ్మాది దేవతలు నిన్ను ఘనముగా నిరంతరం స్తవములు చేయుచుండుటాశ్చర్యం నిన్ను నీ నామగానం నారద మునీంద్రుడు సతతం చేయుచు నేను తరించి నాననియుప్పొంగు చుండునుగదా! వాణీదేవి నీయనంత ప్రతాపమును యెన్ని

గతుల పొగడుచుండునో దేవగణములకే యెరుక ఎవరు పొందలేని రామనామ గానము నిరంతరం భజించు పార్వతీ శంకరులు కూడ నిన్ను పొగడుట యెంత వింత? రామతారక మంత్రమును జపించి యందులో నున్న మహిమ గ్రహించిన వారిలో నాదిదంపతులు పార్వతీ శంకరుల మించినవారు లేరని యందురు. అట్టి వారలు సహితమాంజనేయుని మించిన రామభక్తితరుడు లేడని వేనోళ్ళ చాటుచున్నారు.

శేషుడు సర్పజాతిలో జన్మించినాడు. వారి ముఖములో విషముండును. కాని శేషుడు తన సహజ విషము నుపసంహరించి సుభామతితో శ్రీపతి సేనయందు బుద్ధి కల్గి వెంటనే వైకుంఠమున నున్న క్షీరసముద్రములో ప్రవేశించి యా హరికి పాన్పుగా మారిపోయినాడు. అట్టి శేషుని వర్ణించుటకు యెట్టివాడు వత్తుడు.

ఆ మహానుభావుడే తన వేయితలలతో నిన్ను శ్రీరామభక్త శిఖామణి వని నిరంతరము గానం చేయుట విని బ్రహ్మేంద్రాదులు విడువక నిన్ను పూజించుట ధ్యానించుట నీ నామ జపం గానం చేయుటచే సహస్ర విధముల సహస్ర ముఖముల నిన్నభినందించుచున్నారు గురుదేవా! సకల దేవపూజ్యుడవగు నీకు నా నమస్కారం.

(15) యమకుబేర దిగపాలజహాఁతే।
కవికోవిదకహి సకైకహాఁతే॥

భావము :-

నిన్ను అష్టదిక్పాలురు పొగడుచుందురు. వారు సామాన్యులా! సమస్త ప్రాణులను తన పాశదండములతో కట్టి గొనిపోయి తన రాజధానిలో నిల్పి విచారణ చేయువాడు వారివారి కర్మల ననుసరించి శిక్షలు విధించి సంచరించు ధర్మమూర్తి ఆయన పేరు చెప్పిన లోకములన్నియు భయము చెందుట లేదా? ధర్మశాస్త్రం ననుసరించి జీవుల కర్మఫలం ప్రకారం దయా దాక్షిణ్యములు

లేకుండా చూచిన నీ చర్యలు గమనించిననాడు తాను నీ తండ్రి కిచ్చిన వరం ప్రకారం మరణమను మాటలేకుండా చిరంజీవిత్వము నిల్పి యున్నాడు. నీవు చిరంజీవివి. ప్రపంచములో ధనవంతులలో నగ్రగణ్యుడు కుబేరుడు. ఉత్తర దిక్కున కధిపతి తనవద్ద నవ నిధులున్న సంపన్నుడు. అన్ని నిధులలో యెన్ని తీసినను తరుగులు లేకుండా యున్నాయున్నవాడు పైన శంకరునకు స్నేహితుడు. అంత బలవంతుడు. ధనవంతుడు. గొప్ప ప్రాపుగలవాడు నిన్ను చూచి నీ నామం దలచి నీ ప్రభుని సేవలో నింత గొప్పవాడు లేడని తన సభలలో ప్రకటించుచున్నాడు.

అగ్నిహోత్రుడు నీ మహిమ యెరిగినవాడు గద! ఆ నాడు లంకా నగరములో నీ వాలమంటించి నిన్ను బాధించవలచిన రాక్షసులకెంతటి భయ సందేహములు పుట్టినవో నీవు యే మాత్రమైన కమలినావా? నిప్పు సెగ తగిలినదా?

అదియంతయు నగ్నిదేవుని మహిమయో! నీవు నిరంతరం జపించు తారక మంత్రబలమో! నిన్ను పండితులు, మహాకవులు, విజ్ఞానులు, యెడతెగని భక్తితో నీ నామం స్మరించుదురు. అందరివలన పూజలందు గురుస్వామీ! నీ కీర్తి శాశ్వతం నీకు నమస్కారము.

(16) తుమ ఉపకార సుగ్రీవహిఁ కీన్హా
రామ మిలాయ రాజపద దీన్హా

భావము :-

నీవు సుగ్రీవునకు చేసిన యుపకారము నెవరు వర్ణించగలరు? ఆనాడు వాలి తన సోదరునితో బయలుదేరి, రాక్షసునితో యుద్ధం చేయుచు గుహాలో నుండగ రక్త ప్రవాహములు, రోదనలు విని భయపడి పెద్దబండ నడ్డు పెట్టినాడు. తాను యిక దారిలేక కిష్కింధకురాగా రాజ్యములేని రాజ్యము పనికిరాదని పట్టాభిషేకం మంత్రులు గావించినారు. వాలి యుద్ధము చేసి గృహద్వారమునకడ్డముగా రాతినుంచిన తమ్ముని ద్రోహునిగా నిర్ణయించెను. పరుగుమీద వచ్చి

సుగ్రీవుని రాజ్యభ్రష్టుని గావించి వాని భార్యను చెరబట్టి తరిమివేసెను. సుగ్రీవునకు శరణ్యములేదు.

ఆంజనేయస్వామీ! నీవు చేసిన యుపకారములలో ముఖ్యమైనది. మతంగ మహాముని శాపమున వాలి ప్రవేశింపరాని గిరిమీద నీవు సుగ్రీవుని నిల్పలేదా? వానికి మంత్రాంగము నెరపలేదా? అదికాక జటావల్కల ధారులు, ధనస్సులు అమ్ములపొదలు ధరించిన రాజపుత్రులను పంపాతీరమున చూచి సుగ్రీవుడు వాలిచే పంపబడ్డవారనుకొని భయమందలేదా? నీవా భయము పోగొట్టి నేను పోయి విచారించెదనని మారువేషముతో రామలక్ష్మణులను దర్శించి వృత్తాంతము తెలిసికొనలేదా? వారి విషయమెరిగినా వానరరాజు సుగ్రీవునితో స్నేహము గావించిన సీత విషయము తెలియ గలదని చెప్పి వారిద్దరకు గాఢమైత్రికుదిర్చి యుపకారము చేయలేదా? నీవు చేసిన యుపకారమెవరు చేసినారు.

శ్రీరామునితో నేస్తముకుదిర్చి వాలివధను గావింపజేసి రాజ్యము సుగ్రీవున కిప్పించిన మహామంత్రి నుత్తముడవు. రాజనీతి నెరిగినవాడవు శ్రీరామ సహాయము సుగ్రీవున కందించి శాశ్వతోపకారము గావించిన గురుదేవా! నమో నమః

(17) తుమ్హరోమంత్రవిభీషమానా।
లంకేశ్వరభయే సబజదజానా॥

భావము :-

ఆంజనేయా! నీ మహిమలనంతములు. నీవు గదా విభీషణునకు మాన రక్షణము గావించిన ప్రాణమిత్రుడవు. నాడు రావణుడు సీతను గొనువచ్చి లంకలో నిల్పిన సమయములో సీతాన్వేషణకు నీవు బయలుదేరి వెళ్ళినావు. అర్థ రాత్రమున లంకానగరము శోధించు సమయములో లంకాపురిలో రామనామ గానము జరుగు గృహమును గుర్తుగా నీవుంచుకొన్నావు. అందులో రాజగృహముల పంక్తిలో విభీషణ గృహమని యజమాని నామముచూచి యెంత పొంగి

పోయానో! అది నీవు మరచినావా? ఇది యంతయు నీ రామభక్తి విశేషముగా నేను తలంచెదను నాటినుండి విభీషణుని పేరున హృదయములో శిలాఫలకముపై వ్రాసి నంటుచున్నావు. అప్పుడు జరిగిన విషయము యెంతగా విభీషణునకు పయోగించినదో! నేను చెప్పుచున్నాను.

రావణునిపై మీరు వానర వీరులతో మహా సైన్యముతో దండెత్తి సముద్ర మూవలిగట్టున విడివియున్నారు గద! రావణ సభలో రాముడు వానర బలముతో వచ్చి సముద్ర మూవలిగట్టున నున్నవారు, వారిని జయించుపాయము చెప్పుడని రావణుడన్నాడు. అందరు తలకొక రీతిగా చెప్పగా విని విభీషణుడు వారిని వారించి యేమన్నాడు. అన్నా రావణా! రాముడు మానవపుడుగాదు, శ్రీహరిగా నెరుగుము, నీవు చేసినపని మంచిదిగాదు. సీతను రామున కర్పించి క్షమార్పణ వేడుమన రాజసభలో కాలితో యగౌరవము చేసినాడు.

వెంటనే మంత్రులతో బయలుదేరి రాముని శరణువేడరాగా మిగిలిన వారందరు రావణుని తమ్ముడు శత్రువు, శరణీయరాదన్నారు. అతనిపై వారలుగ వారిని వారించి తాను లంకలో శ్రీరామునితో భక్తుని విభీషణుని చూచినానని శరణమిప్పించిన మహా ఘనడవు. రావణభయము విభీషణునకు తప్పించిన పుణ్యశాలివి. జయము! జయము!

(18) యుగసహస్రయోజని పరభానూ।
ఏలోృతాహి మధుర ఫలజానూ॥

భావము :-

దేవా! నీవు మహాపరాక్రమవంతుడవు చండభుజ విక్రముడవు నీ జన్మ రహస్యం దేవతలే యెరుగజాలరు. నీవు సాక్షాత్తుశివుడవే. సృష్టి స్థితికారణములు నీవలనే జరుగుచున్న విలయ కాలములో నీవు విజృంభించి సమస్తము లీనము గావించుకొను బ్రహ్మ స్వరూపుడవు. నీవు జన్మించగా నాకలి భరించలేకపోయి నావు నీ సోదరుడు భీముడే బోటన వేలంత జఠరాగ్ని గలవాడైనాడు గద! నీకెంత జఠరదీప్తి యున్నదో! సూర్యుని ఫలముగా భావించి పుట్టుకతోనే కొన్ని

వేల యోజనముల దూరంలోనున్న సూర్యమండలము మీదకు యెగిరి భానుని పట్టుకొన బోవలేదా? ఆ వింతచర్యకు దేవలోకములు ఘీతిల్లిపోవలేదా? నీ మహిమ యెంతటిదో యీ పనిని తలచి యోచించిన తెలియదా?

నీవు మధురఫలముగా భావించలేదా? నీ గమనము చూచి గ్రహమండలములు జ్యోతిరణములు గగనచరులగు దేవతాసముదాయములు దద్దరిల్లిపోలేదా? ఎవడు నీకు సాటి నీవు యంతటి తేజోమూర్తిని రెండు చేతులతో బట్టుకొని మ్రింగబోవుట యెంతటి విచిత్ర విషయము. భానుమండలమును మ్రింగబోవ భావించి బ్రహ్మనాశ్రయించినారు గద! నీ విషయము బ్రహ్మయొకడే గ్రహించినాడు. తొందరపాటున యింద్రుడు వజ్రాయుధము ప్రయోగించినాడు.

నీకు గతా గతములు, త్రికాల విషయములు తేటతెల్లముగా తెలియును. నీ వంటివాడు మరొకడులేడు. నీ బలమంతయు రామతారక మంత్రబలముతో వచ్చినది. నీ జపము లోకముల నుర్రూతలూగించినది. ఇంతవారిగా చేసినది. నీలోని బలము రామమంత్ర బలంగా నెరిగితిని.

(19) ప్రభుముద్రికా మేలిముఖమాహీం।
జలధి లఘిగయే అచరజనాహీం॥

భావము :-

హనుమంత గురుస్వామి! నీవు సముద్రమున నూరు యోజనములు దాటినావన్న యదియంతమున బలమా? నీవు ధరించిన శ్రీరామ నామాంకిత ముద్రికా బలముగా నేను చెప్పగలను, నీకు రామనామ మహిమ బాగుగా తెలియునుగాన నేను తగినవాడనని సీతాదేవిని వెదకుటకు బయలుదేరినవాడవు. వానరులతో దక్షిణ దిశగా పోవుచు స్వయంప్రభ గుహలో ప్రవేశించి సీతగా నామెను భావించగా తన చరిత్రం విని లంకను జేరుటకు నూరుయోజనముల దూరంనున్న సముద్రం దాటుట యెట్లని సందియం బయలుదేరలేదా! ప్రతి వానర వీరుడు వారు సముద్రందాటు ప్రయాణం చెప్పగా వినలేదా?

అందరు సముద్రందాటి లంకలో ప్రవేశింప శక్తులుగారని జాంబవంతుడన్న మాటలు యెరుగవా? వానరవరులారా! మీ రెందుకు జంకెదరు మనలో మహా పరాక్రమశాలి యున్నాడు. అతడు రామకార్యము చక్కబెట్టగలడు, మీరు విచారము వదులుడని నిన్నేమన్నాడు.

ఏమయ్యా! శ్రీరాముడు తన బలమంతయు నీ యందిమిచ్చి రామ ముద్రిక నెందుకిచ్చినాడు. నీవు శ్రీరామబలం సంపూర్ణంగా నున్నదని నే నెరుగుదును. నీవు మారుమూల కూర్చుందువా? లేలెమ్ము! యని పొగడగా యెంతవాడవైనావు. పర్వతములు కదలినవి. వృక్షములు నిన్ను వెంబడించినవి, దేవతలు పూలవాన కురిపించిరి. అంతటి మహామహుడు నిన్ను సంసార సముద్రం దాటింపుము.

(20) దుర్గమకాజ జగతకే ఓతీ ।
సుగసు అనుగ్రహతుమ్హారే తేతే ॥

భావము :-

గురుప్రభో! నీవు దలచిన పర్వములు కదలును, సముద్రంబింకును, భూమి, ఆకాశం కలసిపోవును. నక్షత్రములు, గ్రహములు సమస్తము దొర్లుకొని నేలమీద బడును. నీ బలప్రతాపములు యెవరికి గలవు? మానవులకుగాని దేవతలకు కాని యెవరికి స్వాధీనముగాని దుర్లభకార్యములు నిన్ను దలంచినంతనే నెరవేర గలవు. జగములన్నియు నిన్ను దలచిన సంతోషంతో నుప్పొంగి పోవును. నిన్ను వ్యతిరేకించినవా రెంతవారైనా నీరుగావలసినే! భూత ప్రేత పిశాచములన్నియు జైయాంజనేయా!

మహావీర! యని స్మరించిన మాత్రమున పటాపంచలై చెదరిపోవుట తథ్యము. నీవు చేసిన చర్యలు తలనవారు మహామహులగుదురు. నిన్ను స్మరించినవారు యెంతటి వారగుదురో యెంతటి మహా కార్యములు దిద్దగలవారగు దురో చెప్పజాలను. ఎంతటి దుర్ఘటనలనైన నెదిరించి నిలబడగల సాహసము నీ నామమందున్నది.

నీవు సమస్తకార్యములు నీ భక్తుల సంబంధించినవి సమకూర్చు సిద్ధ మూర్తివి. జగపత్రత్పతాపమూర్తివని నిన్ను దేవతాగణములు మాటిమాటికి పొగడు చుండుటలేదా! నిన్ను గురించి నీ ప్రతాపం సంపూర్ణముగా వర్ణించిన వాల్మీకి యెంత ధన్యుడో! రామాయణంలోని సుందరకాండమంతయు నీ మహాబల వర్ణనమే గదా! దానిని పదేపదే పారాయణం గావించినచో కాని కార్యము లేదు. అటువంటి పారాయణం గావించినచో కాని కార్యము లేదు. అటువంటి చరిత్రాత్మకమూర్తివి నిన్ను నేను యీ నలుబది గీతములతో స్తుతిస్తున్నాను.

నేను రచించిన ఈ నలుబది గీతములలో నీ మహిమ సుందరకాండంలో నున్నది నా చాలీసాలో నుంచి వర్ణించినాను. నీ యనుగ్రహమునకై నేను నిరంతరమాశించుచున్నాను. దానిని నాకు ప్రసాదింపుము.

(21) రామదుఆరె తుమరఖవారే।
హోతాన అజ్ఞాబినుపైసారే॥

భావము :-

హనుమద్దేవా! నేను శ్రీరామమందిర ద్వారంలో నున్న ద్వారపాలకు డవు నీ యాజ్ఞలేనిదే శ్రీరామ కటాక్షం పడదు. మున్నుని రామభక్తిని కృష్ణావ తారములో ప్రదర్శించినవాడవు ఆనాడు ద్వారకములో బలరాముడు శ్రీకృష్ణుని యన్నగారున్నాడు గద! ఆంజనేయుడు శ్రీరాము నెరుగును కాని యీ బలరాము నెరుగడని కృష్ణుడెరుగును వెంటనే నీవు చేసినపని నే నెరుగనా? ద్వారకలో బలరాముడన్న వాడున్నాడట. నా ప్రభువు రాముడుగానుండ నీ బలరాముడెవడు ? వాని విషయం తేల్చుకొందును. ఎల్లుండి ద్వారకా నగరమునకు వచ్చుచున్నానని కబురుచేసినావు గద! ఇది యంతయు నెరిగిన వాసుదేవుడు నీ భక్తికి మెచ్చి యిట్లు సమాధానం పంపలేదా! శ్రీరాముడు సీతాసమేతుడై ద్వారకా నగరంలో నున్నాడు. నిన్ను రమ్మని యాజ్ఞాపించుట విన్నావు గదా! సరే వచ్చేదనన్నావు.

వెంటనే వాసుదేవుడు శ్రీరాముని రూపమంది సిద్ధపడ్డాడు. సత్యభామను సీతారూపం ధరించమన్నాడు. తాను సౌందర్యవతినని యెన్నో యలంకారములు పట్టుచీరలతో నలంకరించుకొని ముందు నిలబడినది. శ్రీకృష్ణుడు నవ్వుచూ! నీవు సీతవలె గన్పించకపోయిన హనుమంతుడు మనతోసహితం ద్వారకా నగరమును తన వాలముతోనెత్తి సముద్రంలో ముంచును జాగ్రత్తయన్నాడు. ప్రాణభయమందిన సత్యభామ నాకు యేదివద్దని తప్పుకొన్నది.

మహావేగముతో వచ్చు నీ రాక గ్రహించి వాసుదేవుడు రుక్మిణీదేవిని సీతగా తయారవమన్నాడు పైటకొంగుమార్చి పెనిమిటి ప్రక్క సీతగా కూర్చుండ నీవు వచ్చి సీతారాముల కభివాదం చేయలేదా? నీలోని రామభక్తికి జగములు కంపించిపోయినవి. నీయాజ్ఞ శిరస్సున ధరించి సమస్తము గ్రహించితిని దేవా దీవింపుము.

(22) సబసుఖలహై తుమ్హారీ శరనా।
తుమరక్షక కాహూకోడరనా॥

భావము :-

నాకు సర్వశుభములు కావలయునన్న నీ చరణములే శరణమని నమ్మెదను. నీ చరణములు నమ్మినవారు సంసారబాధలందుదురు. నీవు సర్వభక్త రక్షకుడవు. ఆనాడు సముద్రంలో నీ తండ్రి సాయంతో రెక్కలు తెగకుండా మైనాకుడు దాగియున్నాడు గద! నీ తండ్రి సాయంతో తన ప్రాణమాన రక్షణ జరిగినదన్న విశ్వాసముంచుకుని నిన్ను గౌరవించదలచి నీ ఎదుటకు వచ్చి నిలబడినాడు గద! నీవు వానిని రాక్షసునిగా దలచి మోచేతిపోటు పొడువగా నీకు వృత్తాంతమంతయు చెప్పినాడు. ఆ మాటలకు నీ వెంత పొంగిపోతివో నిన్ను శరణను వేడుచున్నాను నీవు రామభక్తి శిఖామణివన్నాడు గద! నిన్ను శరణమనగానే నీ హృదయమెంత పొంగిపోయినదో, అతనికి సుఖమునీయ నెంతగా నాలోచించితివో? ఆ వేగముతో లంకను ప్రవేశించి సీతను వెదకి నిన్ను బంధించిన వారిని సంహరించి ప్రతాపము చూపలేదా?

లంకాదహనను గావించి శోక చల్లార్చుకొని యిదివరలో నభయదానం చేసిన ప్రకారం నీ యెదుట నిలవడి శరణయన్న మైనాకు డొసగిన సత్కారములు గ్రహించి వాని ననుగ్రహించలేదా? నీవు వరదానం చేయు సమర్థుడవు. నిన్నా రాధించువారు యెంతటి ఘనులో నీ దయయే దానిని నిరూపించును. అభయ దానం చేయుటలో నీ యంతటివాడున్నాడా? ఆనాడు శ్రీరాముని సహిత మెదిరించలేదా! నిన్ను శరణు వేడిన రాజు రామునకు శత్రువైనను వదలినావా?

రామునితో సహితం యుద్ధమునకు సిద్ధపడి ప్రాణములు వదలవలసిన వచిలుదుగాని నన్నభయము వేడిన ప్రాణిని వదలనని ధీకరముగా నిలబడిన ప్రతాప మూర్తివి. నేను నిన్నభయ దానమడుగుచున్నాను. నీ చరణములే శరణము ఇవే నా జోహారులు.

(23) ఆపద తేజ సమ్హారో ఆపై।
తీనోంలో కహాక తేంకంపై॥

భావము :-

నీవు స్వయముగా ప్రకాశించు తేజం గలవాడవు. అగ్నిదేవుడు జ్వాలలను తనలో నిముడ్చుకొని వాయువు తగిలిన తరువాత మంట లెగ ప్రాకించునట్లు సమయం గుర్తించి నీవు విశ్వరూపం బ్రహ్మతేజోరూపం, పూని సంచరించగలవు. నీ వద్ద యోగ శక్తులన్నియు గలవు అణువునుమించి చిన్నగా మలచగలవు. మహా స్వరూప ముతో సంచరించగలవు. తేలికగా శరీరమును మలచగలవు మహామహిమలు నీవు చూపించగలవు. ఇతరుల కదృశ్యముగా తిరుగగలవు. నీ చిత్తం వచ్చిన రూపములు ధరించి నడుపగలవు! మూడులోకములందు కామరూపివై తిరుగాడగలవు. నీవు యీ రకములగు రూపములగు ధరించకున్న పంపాతీరమున రామునే రూపంతో చూచితివి.

వారందరి సంగతి యట్లుంచి నాకు నారద మహామునీంద్రుడు దయతో నిన్ను గుర్తించు మార్గం చెప్పుటచే నిన్ను చూడగల్గినాను. నీవు ముసలి బ్రాహ్మణ

రూపంతో రామాయణం వినలేదా? నేను వెంటబడ సనుక కసరి నా కందకుండా చరించలేదా? నీ దయ్యనామీద పడినది గాన నన్ననుగ్రహించితివి ముల్లోకములలో సంచరించు సమస్త జీవ స్వరూపా వాయునందనా! నీవు హుంకరించితివా పధునాల్గు భువనములు దద్దరిల్లిపోవా? నీ పేరు విన్న. నీ రూపం స్మరించినా శత్రువుల గుండె లవరిపోయి ప్రాణవాయువులు లేచిపోవుననుటలో సందేహం లేదు.

పవనానందనా! ఆంజనేయస్వామీ! భక్తరక్షాకంకణధారీ! యివే నా నమో వాక్యములు, నా ప్రణామములు, గురుదేవా! నీవు మహా గర్జా నాదమువదలి భక్తులకు శ్రవణ సుఖంగా మంచి చెడ్డలు విచారించి చెప్పుము. నిన్ను వదిలినవాడని వేకుము మూఢుడు జయీభవ! గురుమూర్తీ నమోనమః

(24) భూతపిశాచనికటనహిఁ ఆవై।
మహావీరజబనామ సునావై॥

భావము :-

నీవున్నచోట భూత ప్రేత పిశాచములుండ నేరవు. నీ పేరు చెప్పినచో గడగడలాడిపోవును, అవియున్నియు యెందులకు? నీవు సూక్ష్మరూపముతో సంచరించబోయిన సమయంలో లంకిణి యెట్లు గ్రహించినది? బ్రహ్మదేవుడు లంకిణిని సృజించినప్పుడు యది బ్రహ్మనుచూచి నన్ను యెందులకు సృజించితివని ప్రశ్నించెను. నా వంశీయుడు రావణుని పట్టణం లంకా నగరమునకు కోట కావలివై యుండుము. నిన్ను యెవరు జయించలేరు. దేవతలుగాని యక్షరాక్షసులుగాని భూతాదులుగాని నిన్ను జయించజాలవు. నీకు యెవ్వరడ్డు చెప్పజాలరు. మహా భూతనువై యుండుమనెను. ఆమె విని నా కడ్డుచెప్పువారు లేరా? యిటువంటి బలము నా కిచ్చినావా నేనెంతకాలం ఈ బలంతో నుందును? ఎవరి వలన నేను జయింపబడుదును చెప్పుమనలేదా? అదివిని యాతడు వినుము నిన్ను జయించు వాడెవడు చెప్పెదనని యిట్లనెను.

శ్రీరామకార్యార్థము మహా వీరుడగు వానరమూర్తి నిన్ను చూపకుండా

లంకానగర ప్రాకారం దాటుచుండ నీవద్దుపడెదవు ఆతడు నీ బలమును పట్టించు కొనడు. నిన్ను మించిన బలవంతుడు. నీ వానర చేతితో పరాభవమందెదవు. నాటినుండి లంకానగరమునకు విచ్చిత్తి వచ్చునని చెప్పి పంపెను. ఆమెయట్లు కోటకావలి శక్తియై యెంతో కాలముండగా సీతా విషయమున నీవు సూక్ష్మరూపంతో ప్రాపకారం దాటుచుండ నిన్నెదిరించిన లంకిణి మహాశక్తిని ప్రహరించి యోడించి నావు.

అంతటి మహాశక్తి నెదిరించి జయించిన వీరమూర్తి! భూత ప్రేతాదులు తొలగుటన్న యిచ్చెరువు లేదు. నీ నామమును పరమశుభమై కీర్తిపొందినది. దానిని జపించిన వారు పొందరాని మహా వైభవములు యుత్తమలోకములుండవు. సర్వ దుష్టభూత భయంకర మూర్తి! గురుమూర్తి! వందనం.

(25) నా సైరోగహరై నబపీర ।
జన్యనిరంతరం హనుమంతవీరా॥

భావము :-

నీ నామం గొప్ప రసాయనం. దానిని జపించువారికేరోగములు రానేరావు ఏ బాధలు చెందనీయని శక్తియందున్నది. నీ సర్వరోగహరమగు మహౌషధం. నేను నిరంతరం పానం చేయుచుందును. నాలోని హృదయ తాపములు, రోగములు, సునశ్చాంచల్యం, భూతప్రేతాది బాధలు సర్వపీడలు సమసిపోగొట్టిన మహాను భావుడవు. నిరంతర జపతపములతో నిండిన మహావీరా! వాయుకుమారా! సమస్త పాపములు విడిల్చుకొన్న పుణ్యమూర్తి! నీవు యిలవేలుపువు. నీ ధ్యానముద్ర నెవరు వర్ణింతురు వృద్ధవానర మూర్తివై యుండు గుహాంతరంలో నిల్చి జపం చేయుచు బ్రహ్మతేజం కోటి సూర్య ప్రకాశమానంగా నింపుచుండు మహాయోగివి. జయ వానర వీరా! దివ్యశరీరా! మంగళాకారా! సర్వాధారా! ప్రతాపసంచారా! యని యనేక విధముల దేవగణములు వినుతిచుచుండ నిశ్చలసమాధిలో శ్రీరామ పరబ్రహ్మం దర్శించుచుందువు.

ఓ హనుమద్వీరా! నిన్ను వానర వీరులు సీతాన్వేషణలో కార్యములో సముద్రం దాటుట కశక్తులయి దిగులు పడిన సమయంలో నీవు వారి విషయమే పట్టించుకొనలేదు? వారికి మౌనంగా నుండి శ్రీరామ పరబ్రహ్మం ధ్యానించుచు నిలబడిపోలేదా? నీకు లోక వ్యవహారములు యేదియు నంటవు నిర్గుణమూర్తివి, నిత్య సంతోష స్వరూపుడవు. నీ విషయం సొంతంగా నెరిగిన జాంబవంతుడు మాత్రమే నిన్ను ధ్యానంనుండి లేపినాడు. అప్పుడు కన్ను దెరచినావు, హూంక రించినావు. మహా గర్జ్యారమ గావించినావు!

నాయంత వాడెవడు? యీ సముద్రం గాదు సప్తసముద్రములు దాటుదు నని నిన్ను నీ బలమును పొగడగా విజృంభించి బయలుదేరలేదా? అట్టి జపతప నిష్ఠామూర్తివి. జగద్బంధుడవు లోక ప్రాణమూర్తివి! నిత్యమంగళమూర్తి నన్ను చేపట్టుము.

(26) సంకటతే హనుమానచుడావై ।
మనక్రమ వచనధ్యాన జోలావై ॥

భావము :-

హనుమాన్‌దేవా! నీవు సమస్త సంకటములు పోగొట్టగల శక్తివంతుడవు. నీవున్న చోట బాధలుండవు. నిన్ను స్మరించిన మానసిక శాంతి వచ్చును. క్రమంగా మనస్సు సంచరించును. ఇతరములగు నాలోచనములు పుట్టనీయవు. జగమునకు ముఖ్యప్రాణమగు నిన్ను స్మరించెదను. క్రమంగా జపం ధ్యానం సర్వం నీవలన గల్గి జీవులు తరింతురు. నీవు రామప్రభు సేవాపరుడవు. శ్రీరాముడు సామాన్యుడా! ఆయన రాజవంశం వారికెల్ల కిరీటమువంటివాడు. ఎందరు రాజ పడులు సీతా స్వయంవరమునకు వచ్చినారు? శివుని విల్లునెవరు కదపగల్గినారు? వారందరు తెల్లమొగ వేసినారుగద! ఏనుగు గున్నవలె రాజకుమార వేషం ధరించిన నీ రామప్రభువు విశ్వామిత్రుడు ననుజ్ఞగొని వేచినాడు. ఏనుగు తన తొండంతో చెరకు కర్రనుపట్టి విరచినట్లు ఏనుగు తొండమువంటి హస్తంను సాచి యా విల్లం దుకొని దానిని ఖండించలేదా? నీ ప్రభువు యానాడే రాజకిరీటంగా నున్నాడు.

నీ రామప్రభువు పాదరసం యెంతటి మహిమగదియో గదా! గౌత మాశ్రమములో చట్రాయిగా నున్న యహల్యాదేవిని నిజస్వరూపిణిగా చేయలేదా? ఆనా డరణ్యావాసం చేయబోవు వేళలో గంగను దాటించగుహుడు భక్తితో నే మన్నాడు, రామా నీ పాదరసములో మాయయున్నది. రాతిని నాతిగా చేయు గారడీవాడవు. నీ పాదములు కడుగకుండా నావ నెక్కనీయన్నాడు. అటువంటి రామునికి దూతవు.

మీరు తలచుకొన్న సమకూరనిది లేదు. మనస్సు వచనం క్రియ యనగా త్రికరణ శుద్ధిగా మమ్ములనుద్ధరించగల శక్తివంతుడవు. నీవు సర్వకామములు తీర్చెడి కల్పవృక్షం వంటి వాడవు. నీ ప్రతాపం నేను వేయి విధంల స్తుతించెదను.

(27) సబపరరామ తపస్వీరాజా।
తినకే కాజసకలతుమ సాజా॥

భావము :-

రామ రాజ్యంవంటిది యున్నదా? శ్రీరాముని పట్టాభిషేకంలో నెందరకు యెన్ని బహుమానం లిచ్చినాడు. నీకు యే బహుమతియు నీయలేదు. నీ గుణమా యన యెరుగును. రాజులకెల్ల కిరీటముగా నున్న రామచంద్రుడు నిన్ను యెందు లకు వదలినాడు. నీవు విరాగివి నిస్సంగివి. లోకవిషయములు పట్టించుకొననివాడ వని యెరుగును- ఆయన మునులకు ప్రభువు. వారి హృదయాలలో సదా నివాసం చేయుచుండును. అట్టి రామచంద్రుడు మునీంద్రుల హృదయంల కాహ్లాదంగల్గించు చంద్రునివంటి శీతలమూర్తియై వెల్గొందును. మునీంద్రులన నెవరు? వారు తనువు. ధన, మాన ప్రాణములు సమస్తం వదలి శరీరంనకు నే భోగములాశించని మనో గ్రహంతో యోగముద్రలో నుండు వారుగదా! వారికి శరణ్యము రామ ప్రభువు.

వారి జీవనము రామనామ జపము వారి మనుగడ శ్రీరామ పాదపద్మముల సన్నిధిలోనని యందు రెరుగుదురు.

అట్టి రామ కటాక్షమందిన వారి నీ కన్న మిన్నయొకడు లేడు. లేదని సమస్త ప్రపంచము మారు మోగుచున్నది. నీ దయలేకున్న శ్రీరాముని దయరాదని యెరిగి నిన్ను ధ్యానము చేసిన కృపతో స్వామిని దర్శించెదరు నన్ను నీ వట్లుగా వించిన ధర్మదాతవు. నీవే నా గురుడవు. నా తల్లివి తండ్రివి. దాతవు సమస్తము నీవని నమ్మియున్నాను. సమస్త దుఃఖములు పోగొట్టు మహనీయ మంత్రమూర్తివి వాయునందనా నీవు నా ప్రాణమవు.

నీవు రామజపతపములో మునిగితేలుచుండవు ప్రభు పరిచర్య నీకు పరమావధి. అందులకే నిన్ను రామదాసుడనియు, శ్రీరామదూతవనియు శ్రీరామ కార్యధురంధరుడవనియు, బహువిధములుగా కీర్తింతురు. స్వామి! నిన్ను పొగడజాలని నాయశక్తిని తొలగించుము

(28) ఔర మనోరథజోకోయిలపై।
సోయి అమిత జీవన ఫలపావై॥

భావము :—

ఓ కేసరి నందనా! నీవు మనోరథములు తీర్చుటయందు సామర్థ్యముగల వాడవు ఎందరిని యెన్ని విధముల కాపాడినది నీ భక్తులకే తెలియును జీవులందరు వాంఛలతో నుందురు కొందరు రోగవిముక్తి, కొందరు భక్తి, కొందరు ప్రభుత్వము కొందరు వైరాగము, కొందరు రామసేవ కొందరు భూతప్రేత పిశాచ బాధా నివారణము మొదలుగా నెన్నియో యెందరో తమ మనోరథములు నీకు విన్పించుచు తీర్చగా వేడు కొందురు. నీవు వారి భక్తి కానందించి వారి మనోరథములు తీర్చు మహానుభావుడవు. నిన్ను మించిన ఫలదాత మరొకరులేరు నీవభయమిచ్చుటలో జంక, కొంకలేనట్టి మహాధైర్యశాలివి నిన్ను స్మరించినవారికి బుద్ధి

బలము పెరుగును. మహా మనీషులగుదురు శరీరములతో రోగములంటకుండా బలం నొసగి కాపాడు బలశాలివి నిన్నారాధించిన వారికి యశస్సు పెరుగును. అనగా జగంలో వారంతటివారు లేరు వారిలదురాద రాదని యనిపింతువు.

నీవు నీ భక్తులనావేశించి వారిని సర్వశక్తివంతులుగా చేయుదువు నిన్ను పాసించినవారు నిర్భయులై యుండురు. వారికి శరీర భయముగాని, యమ భయం గానీ, దరిద్ర భయముగాని యే భయములుదాటికి రానీయవు. శరీరరోగములు వాతపిత్తదోషాదుల వలస వచ్చినవి. మానసికంగా కామక్రోధాదుల వలస వచ్చినవి. యనగా పై రోగములు. లోపలి రోగములు సమస్తం నివారించగల దివ్య నామము ధరించిన ప్రభుడవు.

మందబుద్ధిని తగ్గించి చురుకుతనము నేర్పు, ధర్మంగల వాగ్బలమిచ్చు వాడవు నిన్ను పాసించినవాడు యే యక్షర జ్ఞానం లేకున్నను మహామహులతో సమానంగా నిల్వగలవాడగును. నీ చేతిలో ముక్తియున్నది. నీ నామంలో భక్తి వెల్గుచుండును. ఫలదాతా! నీకు మ్రొక్కెదను.

(29) చారో యుగ పరతాపతుమ్హారా।
హైపర సిద్ధంగత ఉజియారా॥

భావము :–

మూడులోకములకు నిత్యం యోగం క్షేమం గల్గించు ఫల వృక్షమవు అందరకు సుఖ ఫలములనిచ్చు కల్పవృక్షము, చింతామణి, పారిజాతముగా విల సిల్లుచున్నావు. నీ హస్తములలో సిరి తాండవించును. నీ దృష్టితో బ్రహ్మతేజం భక్తులకు గల్గును. నీ శరీరకాంతితో నిర్మలయోగ ధ్యానం వచ్చును. నీ పాద ఘట్టనలతో మ్యాకాశయులదరి పోవును నీ విశ్వరూపంలో సృష్టియంతయు నిండి యుండును. నీ యుదరం బ్రహ్మాండంనకు నిలయం. నీ వాలాగ్రమున ప్రకృతి నిలబడియుండును. యుగ యుగములందు నీవు బహురూపాలతో వర్తించుచు

ప్రజలభీష్టము తీర్చెదవు. నాల్గు యుగములందు ధర్మము నాల్గు పాదములతో నడుచుటకు నీవు తోడుపడుచుందువు. శ్రీరామచంద్ర ప్రభువు నీయందు తారక మంత్రజప ఫలంద్వారా ప్రవేశించి నిన్నంతవానినగా చేసినాడు.

నీ బలమంతయు తారకమంత్ర బలము నీ శరీరమంతయు రోమ రోమ కూపముల ద్వారా ప్రణవనాదముతో తారకం ప్రతిధ్వనించుచుండును. నీవు తారకమంత్రనాదంతో శరీరధారివిగాని నిజం పరబ్రహ్మ తేజోమయుడవు. లోక ములను సన్మార్గములో నడుపుటకు వారికాదర్శ జీవితము గడుపుటకు యీ వేషం ధరించినావు.

నీలో స్వసిద్ధులు గలవు నీయంతట నీవు రోమరోమ కూపము నుండి కోటాను కోట్లు వానరవీరులను బయటపెట్టగలవు అవసరసమయములందు సౌమ్య రూపం, భీకరరూపం రెండును చూపగల సమర్థుడవు. నీకు కామచారిత్వం. సర్వ లోకసంచార సమర్థత్వం నీ తండ్రి వాయుదేవునకున్నట్లు నీకున్నవి. పరసిద్ధికై నిన్ను జగములర్చించుచుండును.

(30) సాధుసంతకేతుమ్ రఖవాలే।
అసురని కందన రామదులారే॥

భావము :-

సాధుసమాజమును రక్షించి కంకణం దాల్చిన ధీబలశాలివి. సాధుజను లకు సంజీవి వంటివాడవు. నీ చరిత్ర పఠించినవారలు నీ యద్భుత శక్తులు తరచి చూడగలరు శ్రీరామ భక్తాగ్రేసురడగు విభీషణుని శరణాగతి గమనించి సాధువులకు నీ స్నేహ సహకారములు వెల్లడి కాగలవు వారందరు రావణుని తమ్ముడు రాక్ష సుడు మనకు శత్రుడని చెప్పి శ్రీరాముని చేత ధనుస్సు నెక్కిడ జేయుగా నీవు

వారించలేదా? విభీషణుని విషయం లంకా నగరంలో నీవు చూచినది విన్నది నిశా సమయంలో మహా శత్రుపట్టణ మధ్యములో ప్రబల రాజ విరోధియగు రామనామ సంకీర్తన గావించు పుణ్యాత్ముడు విభీషణుడని చాటిచెప్పి వాని కభయ మిప్పించ లేదా?

నీవు సాధువులకు పక్షపాతం చూపింతువు రామనామరక్తులకు తోడుగా నుందువు. నీ భక్తి బృందమును నిరంతరమావేశించి యుందువు. వారి కార్యములు ఫలప్రదములుగా చేయుదువు. రామరసాయ నీపానసిద్ధుడవు. మారుతీ! నీకడ్డు గలదా? జగదేక బంధుసముద్రుడవు దయాశాలివి ధర్మ రక్షకుడు సర్వబాధా నివారకుడవు నిన్నాశ్రయించిన వారెంతటియల్పులైనను పాపులైనను క్షమింపరాని నేరములు చేసిన వారైనను దయతో బ్రోచెదవు ధర్మము మూర్తీ వానన రూప బ్రహ్మతేజా, జోహారు.

ఇంతటి భక్తుల నెట్లాదరించెదవూ దుష్టగుణములు గలవారై, లోక భయంకరుడవై గర్వంతో తిరుగాడు దుష్టులు రాక్షస గణమును చీల్చి చెండాడుటలో వెనుకాడవు. శ్రీరామపాదాశ్రయము లేని దుర్గుణుడను శిక్షించుట సమవర్తియై నయములు నీకు సాటిరాడు గురుదేవా! నా పుణ్యంచే నిన్నాశ్రయించగలిగితిని.

(31) అష్టసిద్ధి నౌనిధికేదాతా।
ఆసవ రదీస జానకీమాతా॥

భావము :-

మహాప్రభూ! గురుదేవోత్తమా! నీవు అష్టసిద్ధులు ననుగ్రహింపగల నెఱదాతవు. అనగా నీవు యోగాధిష్టా నీ దేవత యోగమనగా నీవు పూర్తిగా నెరుగుదువు. ప్రాణాయామం ముందు గావించుచు నిన్ను స్మరింపవలయును. ఆ వాయువును ఇడా పింగళానాడుల ద్వారా గ్రహించుట విడచుట వాయువును

కుంభించుట మొదలగు వాయువుని గ్రహ చర్యలతో క్రమంగా మూలాధార చక్ర మందు ముందున్న కుండలి నీ శక్తిని లేపవలయును. అనగా యది పాముచుట్టవలె చుట్టుకొని యుండును. వాయువును కుంభించెడి యభ్యాసంలోనా నాడి కదలును! దాని ముఖం మూలాధార చక్రమువైపున నుండును. అది వాయువు కుంభించగా యోగిమూలముగా సుషుమ్నానాడియను నాళక గుదస్థానంనుండి శిరస్సులోనున్న సహస్రారం వరకు వ్యాపించి యుండును. దానిని కదుపగా నది యా నాళములోనికి పోవుచు వెలుపలికి వచ్చును సాగుచుండును. అట్లా నాడియందు యీ కుండలిశక్తి స్థిరముగా పోవలయును.

అది మధ్యనున్న చక్రముల యందాగుచు పోవుట లభ్యాసముతో నల వడును. ఆ విధంగా యోగగమనం తోడపుట్టిన నష్టసిద్ధులు. అనగా అణిమ, గరిమ, లఘిమ, యిటువంటివన్నియు పుట్టగలవు. అట్లు యెనిమిది రకముల సిద్ధులు గల్గుటకు నీ సేవాభాగ్యమే కారణం. నీవు వాటిని భక్తునికీయగల సమర్థుడవు. నవ నిధులు కుబేరునివద్ద నున్నవి. ఆ నవ నిధులు నీ దయవలన గల్గును.

నీవు దయతలచినచో కుబేరునంతవానినిగా చేయు మహాదాతవు. మహా లక్ష్మీదేవత యగు సీతామృతమను ఫలమును గ్రహించిన శక్తివంతుడవు. నీకు వేనవేలు జోహారులు.

(32) రామరసాయ నతుమరేపాసా।
సదారహో రఘుపతి రేదాసా॥

భావము :-

ఓ రామదాస మహాశయా! దీనబంధూ! నిన్ను మొదట నే నెరుగను. నే నజ్ఞానముతో నున్న సమయములో నన్నుద్ధరించుటకు నీవు యెటువంటి సన్ని

వేశం గల్పించినావు, అది యంతయు నీదయ, నా భార్య యేమంత సమర్థురాలు, నాకు రామచంద్ర సేవాఫలం దక్కించుటకు శ్రీరామ దర్శనం చేయకుండా రావలదు. ఈ శరీరం యెప్పుడో యొకప్పుడు పోవలసినదే! దీనిని గురించి యింత వెర్రిప్రేమ పెట్టుకొని ప్రాణములకు తెగించి నే నర్ధరాత్రమున పోవనన్ను యెంతగా మందలించినదో! ఆనాటి యామె యావేశమంతయు నీవావహించిచేసిన దని యీ నాటికి గ్రహించినాను. నీవు సర్వవ్యాపకుడవు అందరి హృదయములలో నీవు నిండియున్నావుగాన యింత ప్రభావం నామీద ప్రసరింపజేసినావు. నేనెక్కడ? రామనామ జపమెక్కడ? ఆ జపతీర్థ మహిమ యెక్కడ? మహాభూతం నన్ను దయదలచి నారదాగమనం చెప్పుటెక్కడ?

ఆ మహానుభావుడు నాకు తారకమంత్రోపదేశం చేయక జగద్గురుడవగు నీ విషయం నాకు సంజగా చెప్పుటెక్కడ? ఎన్ని చిత్రములు! నా జీవిత మన్ని విధముల నుంచి నీ పాదసేవ చేయగల శక్తిని ప్రసాదించిన దేవతా మూర్తివి. నిజముగా నేను యెంత ధన్యుడనో తెలియకుండా యున్నాను. నీవు యెవరని భావించుచున్నానో తెలియునా? ఆంజనేయస్వామినని గాదు. నీవు శ్రీరామ నామ మధురసం తొణికిసలాడు భాండమవు.

నీవు కదలిన మెదలిన దర్శనమిచ్చిన దయదలచి రామరసాయనము కెరటములు కొట్టును. నీవు బహుశ్రద్ధ కల్గిన రామసేవాపరుడవు. వర్ణింప నా తరముగాదు. జగదాధారుడవు గురుదేవా! యివే నా నమస్కారములు.

(33) తుమ్హరే భజన రామకో పావై

జన్మజన్మకే దుఃఖవి నరావై

భావము :-

ఓమారుతీ! మహాభక్త శిఖామణీ! గురుదేవగామణీ! నాయనేక వందనములు స్వీకరించుము. నిన్నె వరుభజింతురో వారు రామ ప్రసాదమునకు తగిన వారని వేదశాస్త్రములు ఘోషిల్లుచున్నవి. నిన్ను సంతసముతో భజించువారలే రామకటాక్షం పొందనర్హులగుదురు. రామపద్మసముందిర ద్వారము ప్రవేశించుటకు నీ యనుజ్ఞ తప్ప యింకొక దారియున్నదా? నిన్ను శ్రద్ధాభక్తులతో భజనసేయు వారలు యే సుగతులు పొందుదురో, నీవు పొంద జేయుదువో నీకే తెలియును. నేను చెప్పుట కెంతవాడను జగదభిరాముడైన రాముడు తన్ను భజించమనుట నా భక్తుడైన హనుమంతు నారాధించిన వారు నా లోకమునకు వత్తురు. నా హనుమ ద్భక్తుడు యింటికి సింహద్వారం వంటి వాడనినాడు. అందుకే సమస్త లోకములు జై వాయు నందనా! జై మారుతీ జై పవనమానభగవంతా! హనుమంతా! యని కీర్తింతురు.

ఆ కీర్తనలో భూలోకమందలి భూతకాలము యెగిరి గంతులు వేయును. ఏ జీవులైనను యనగా యల్ప శరీర ధారులైనను, ఘన శరీరధారులైన చీమ మొదలు సిద్ధ పురుషులవరకు నీ నామము స్మరించినను వినినను మోక్షము సిద్ధించును. అనేక జన్మల నుండి చేసిన పాపములీ విధమగు భజనలతో నీ సేవతో నశించును. ఉత్తమ గతి ప్రాప్తించును.

జన్మజన్మలకు దుఃఖమను మాట వినిపించదు. అనగానీవు నీ నామము, నీ భక్తి సర్వశక్తుల ప్రసాదించి నిత్యానందము గల్పించును. సదా శుభములు ఘటించును. ఎన్ని జన్మలకైన నీ పాదసేవ నాకు గల్పించి దయతో నీలో జేర్చుకొనుము.

(34) అంతకాల రఘుపతి పురజాయీ।
జహాఁజన్మహరి భక్తహాయీ॥

భావము:—

శ్రీహరిభక్తులు యెందును బాధపడరు. రోగములుండవు. విచారములు మారములగును. సంసార బంధనములు విడిపోవును. ఎందరెందరో మహాభక్తులు విమానముల మీద శ్రీహరి నివాసము జేరినారని యెన్నో కథలున్నవి. శ్రీరామ ప్రభువునకు ధన, బల సంపదలాటి విషయము పట్టింపునకురావు. వారు పెట్టుని వేదనల విషయము చవిగొనడు. ఒక్క బడుగు అంగ వికలుడు మతి స్థిమితం లేనివాడు. బధిరుడు, గ్రుడ్డి, కుంటియను భేదం లెన్నడు జాతిమతములు పాటించడు. ఆయన పాటించునది హృదయం మాత్రమే. అందులోనున్న భక్తి విషయమే. నీవు రామప్రభుని ప్రధానదాసుడవు. నీవుకూడ దానినే గమనించెదవు. ఈ జన్మమంతయు హరిభక్తితో గడిపిన వారుగాని, హరి భక్తులు పరిచర్యలు చేయు వారుగాని హరి నామ గావించు వారుగాని వారెవ్వరైనగాని, యంత్య కాలంలో హరినామము స్మరించుచు శరీరములు వదలిన వారుగాని శ్రీహరి నివాసమునకు నీవు పంపుదుమందురు. నీకు సమస్తము తెలియును.

శబరియే జాతిది? ఏ భక్తి ననుసరించినది? ఎట్లు కాలం జరిపినది? మునీంద్రులకు పరిచర్య చేయుచు రామభక్తి సంపాదించుకొనలేదా? వారి పరిచర్యతో భక్తిదీపము వెలిగించుకొనలేదా? మునుల హృదయముల కామె సంతోష కారణముగాలేదా? వారు శరీరములు యోగ మార్గమున వదలి పోవుచుండనన్ను మీతోగాని పొందని ప్రార్థించలేదా? వారు చెప్పిన సమాధానమేమి? శబరీ! శ్రీరామునిగా శ్రీహరి యవతారమెత్తెను.

ఆయన నీ వద్దకు వచ్చును. ఆయన కాతిథ్యమిచ్చి పూజించిన తరింతు వనియూవు చేసిరి. రామునకు రుచిగల ఫలములు తాను రుచి చూచి దాచి యుంచి సత్కారము గావించి విందుచేసినది ముక్తి పొందినది శ్రీహరి భక్తులకు వైకుంఠ ప్రవేశము సులభమగును. అది నీ భక్తి మహిమగా నెరిగితిని.

(35) ఘోరదేవతా చింతన ధరయీ।
హనుమతసేయి సర్వ సుఖకరయీ॥

భావము:—

లోకములందు యెందరెందరో దేవతలు గలరు. కొందరు క్షుద్రదేవతలను, కొందరు స్వర్గవాసదేవతలను, కొందరు యక్షగంధర్వ దేవతలను, కొంతమంది భూత, ప్రేత, పిశాచ గ్రహాదులను, కొంతమంది కామినీ శక్తులను, కొంతమంది మారక శక్తులను వివిధములుగా నర్చింతురు. కొందరు గణపతిని కొంతమంది కుమారస్వామిని, కొందరు శివుని. కొంతమంది దుర్గను, కొందరు కాళిక, వారాహి మొదలగు శక్తుల నర్చించుచుందురు. వారు యెంత యత్నము చేసినను యెట్లు పూజించినను సంపూర్ణమోక్షము నీయజాలరు, అవియన్నియు తాత్కాలిక ప్రయోజనముల కుపయోగించును. వారు చూపిన భక్తికి మెచ్చి దివ్య శరీరము లెవరీయగలరు? వారి కాలమంతయు వృథాగా పోవుటగాని ఫలితము నీయజాలవు గదా!

నీవే సమస్త దేవతా స్వరూపమువాడు ఏ రూపము కావలయునని నిన్ను పూజించిన యారూపముతో వారికి దర్శనమిచ్చి కోర్కెలు తీర్చెదవు నిన్ను పవమాన సుతునిగా భావించి వారికట్లే ప్రసన్నమగుదువు. గురుదేవుడవని కొల్చిన వారి కుపదేశము చేయుదువు నీవు విశ్వరూపుడవని భావించిన నీ విశ్వరూపము చూసి సీతాదేవి కానందము గల్గించలేదా? అణురూపమునంది లంకాపురము తిరుగలేదా? నిన్ను భక్తితో సేవించినవారు యెంత బలవంతులగుదురో గద! నీ వలన సమస్త సుఖములు వచ్చును.

సకల సుఖదాయువని నిన్నందందురుగదా! మహా ప్రేమమూర్తివని నిన్ను భరతాదులునుతించలేదా! తనకు ప్రాణము వంటి వాడువనియు పుత్ర సమానుడవని సీతాదేవి శ్రీరామునితో పలుకలేదా! అందుచే హనుమంతుని సేవ సకల సుఖములిచ్చునని దేవతాకోటులు భావించి సేవించుచుందురుగదా! నన్ను దయతో చూడుము.

(26) సంకట హటై మిటై సబపీరా!
జోసుమిరై హనుమత బలవీరా॥

భావము :-

ఎల్లకాలం వాయునందనుని సేవించినవారికి [illegible]
దరికిరావు. ఓ బలవంతా! హనుమంతా! మహావీరా [illegible]
నిత్యం నిన్ను గానం చేయుదురో వారి బాధలు [illegible]
బలవంతులగుదురు. ధనవంతులగుదురు. విద్యావంతులగుదురు [illegible]
గుణ సంపదలు గలవారగుదురు నీ మహా శక్తులన్నియు [illegible]
మను. వీరాధి వీరులు కీర్తివంతులై, తత్వజ్ఞానముతో [illegible]
చెదరు.

నీ చరిత్రము జనసమాధిగా వివరపరకు [illegible]
చదువుదురో, నీ రామభక్తి ప్రభావము గగురు పొడిచిన శరీరముతో [illegible]
ముగా నూహింతురో, నిన్ను తలచిన మహిమలు పొగడి, [illegible]
రూపునిగా భావించి నీ యనుగ్రహము సంపాదింప యత్నింతురో [illegible]
బంధువులే. నిన్ను బట్టి నాకు కల్గిన చుట్టరికముగా వారి [illegible]
సేవించెదను.

ఎవడు జై హనుమంతా! బలవీరా! యని యావేశముతో [illegible]
లేయునో వాని నావేశించి వానిచే త్రికాల విషయములు [illegible]
వాగ్బలము, బుద్ధిబలము, మంత్రబలము సమస్తము నీవైయుండెదవు [illegible]
మునులచే స్తుతింపబడు వాడవని నేనెరుగుదును నిన్నువారు శ్రీరాముని [illegible]
సము జేర్చుటకు మిక్కిలిగా నాశ్రయింతురు. వారిని దయతో [illegible]
చుండు ప్రత్యక్ష దైవమవు నాకు సుఖదాయిత్రీ యుండి [illegible]

(37) జై, జై, జై హనుమాన్ గోసాయీ।
కృపాకరో గురుదేవ కీనాయీ॥

భావము :-

జయ! జయ! జయ! హనుమాన్ గురుదేవా!
జయ! జయ! జయ! జయ! హేబలవీరా!
జయ! జయ! జయ! జయ! కృపాకరో
జయ! జయ! జయ! జయ! నమో! నమో॥

మహాప్రభూ! నిన్ను నేను యిట్లు సతతము గానము చేయుదును. ఎవరు నిన్ను స్తవము చేయుదురో వారు నీ దయకు పాత్రులగుదు నిన్నె రుగని వారు లేరు. శ్రీరామ నిలయములందు ముందు నిన్ను నిలుపనియూరు లేదు. నీ నామము తమ సంతానములకు పెట్టి యానందించు దంపతులు ధన్యులు పరమశివా! నీ మంగళరూప ధ్యానము, నీ మంగళ నామ గానము, నీ మంగళ బల, సాహస కార్యాచరణము తలచి మురిసిపోవని హృదయమే పాషాణ మన దగును.

(38) జోశతవార పాఠకర్ కోయీ।
చూటహీ బంది మహా సుఖహోయీ॥

భావము :-

ఎవరు ఈ "హనుమాన్ చాలీసా" ప్రబంధమును ప్రతిదినము నూరు మారులు పఠనము గావింతురో వారు ప్రతిభావంతు లగుదురు. మాన్యులగుదురు. పూజనీయ స్థానంలందెదరు. ధనబలం, ధాన్యబలం, సంతాన బలం, గృహారామ బలం మొదలుగా సమస్తం గల్గి సుఖ సంతోషము పొందగలరు. వారికి బంధి మోచనమగును. అనగా దుఃఖహేతువగు అహంకారములు మమకారములుంటనేరవు. నిగ్రహముగా నుండి నీ దివ్య తేజమును నిత్యము దర్శించుచు శాశ్వతానందము లందగలరు. ఇందులో నలత శక్తి నిన్ను పొగడిన విధానముగా వ్యక్త మగును.

సమస్త దుఃఖహేతువగు సంసారములో నున్నవాడుకూడ దాని యందుండు దుఃఖములు పొందక నీ బ్రహ్మతేజమును దర్శించుచు నిర్మల మనస్సులతో నిగ్రహముగా వర్తించగలరు. ఇంతటి మహిమ చరిత్రమందున్నది. ఇది నమ్మదగినవిషయము. దేవగణములే నిన్ను పూజించి తరించుచుండ మర్త్య లోక వాసులు నీ భక్తివలన వచ్చు సుఖములు పొందుదురనుటలో సందేహాము రవంతయు లేదు.

(39) జోయహనుమాన్ చాలీసా
హోయసిద్ధి సాఖీ గౌరీసా॥

భావము :-

ఏ ఎవడు మహాభక్తితో, విశ్వాసముతో, సంతోష ప్రధానముగా యీ హనుమాన్ చాలీసా పఠించునో, నూరుమార్లు ప్రతిదినము పారాయణ చేయునో, రోజునకు నూరుమార్లు చొప్పున మండలము రోజులు అనగా నలుబది రోజులు దీక్షగా పఠించు సేవించునో వారివారి భక్తి విధానముగా బహుముఖములగు ఫలితము పొందుదురు.

దీని యందింత మహిమ యున్నదా? యన్న సంశయ మక్కరలేదు. రామనామ మంత్రమును జపించుచు సర్వసిద్ధిదాయకమై, అష్టయిశ్వర్యములు గల్గి భక్తులకిచ్చుచు పార్వతీదేవికి శ్రీరామ తారకమంత్ర మహిమ నిత్యము వర్ణించుచుండు యీ కైలాస నిలయుడు, గౌరీ సమేతుడు సమస్త ప్రమథగణ యుతుడగు శంకరుడు సాక్షిగా సిద్ధించును సుమా!

(40) తులసీదాస సదాహరిచేరా।
కీజై నాథ హృదయ మహఁడేరా॥

మహా హరిభక్తుడు, సదా రామసేవా ధురంధరుడు వాయు నందనునకు ప్రియ శిష్యుడు. వాని వలన శ్రీరామ దర్శన భాగ్య మందినవాడు సమస్త సుఖములు హనుమంతు గురుదేవుని యందు నిత్యము చూచువాడు గురుభక్తి పూర్ణుడ నగు యీ తులసీదాసు దయామయమగు హృదయము గల నీ పద భక్తితో రచించినాడు. నీవు నా భక్తిని గ్రహించి నా హృదయములో నిత్య నివాసము చేయ గోరెదను. నా మనవి నాకర్ణించి నన్ను దయదలచి పీడకుండా నా ఉత్సాహము కల్పించమని యీ తులసీదాసు ప్రార్థించుచున్నాడు.

జై ! వీరహనుమాన్ !
జై ! భగరంగబలీ !
జై ! రామప్రతాపతేజా !
జై ! భక్తకల్పభూజా !
జయీభవ ! దిగ్విజయీభవ ! !

మ ం గ ళ హా ర తి

0
294.592
RAM
Acc No. 26802

దోహా :

పవన తనయ సంకటహరస
మంగళ మూరితి రూప్
రామ లఖన సీతా సహిత
హృదయ బసహుసురభూమ్॥

భావము :-

పరమ పవిత్ర ! వాయునందనా!
సమస్త బాధలు హరించు! మారుతీ!
రామలక్ష్మణ సీతా సమేతా!
హృదయి మందిర సంస్థాపక! ధీరా!
ప్రేమ చూపుమా! వదలకుమా? హనుమా?
మంగళ గొనుమా! ప్రభువా!
దుష్ట సంహారా రామతుహన
కృపతో జూడుము జపము చేయుదును
సంకటహరణ శ్రీరామ శరణా!
హాయి నొసగు మంగళ హారతి గొనుమ ! !

—★—